ఆంధ్రజ్యోతి
16
కర్నూలు
బుధవారం 9 ఆగస్టు 2017


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
బుధవారం 9 ఆగస్టు 2017 | 16



పూర్వారాధన పులకింత

● రాఘవుడి సన్నిధిలో భక్తుల కోలాహలం
● ప్రముఖులకు ప్రశస్తి అవార్డులు

16





మళ్లీ.. వస్తున్నారు..!

● నేటి నుంచి జగన్ రోడ్ షో
● 19 నుంచి సీఎం ప్రచారం
● అగ్రనేతల పర్యటనలపై ఉత్కంఠ

9

ఉప సమరం కీలకదశకు చేరుకుంది. అడుగడుగూ ఉత్కంఠ రేపుతున్న పోరులో సిసలైన ప్రచారహోరు మొదలైంది. టీడీపీ, వైసీపీ అగ్రనేతలిద్దరూ నంద్యాలలో రోడ్ షో నిర్వహించేందుకు వస్తున్నారు. నియోజకవర్గంలో బుధవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే జగన్ రోడ్ షో రూట్ మ్యాప్‌ను వైసీపీ ప్రకటించింది. 19 నుంచి రెండు రోజులపాటు సీఎం రోడ్ షో నిర్వహిస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు. బహిరంగ సభలో సీఎంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో జగన్ పర్యటన ఆసక్తిగా మారింది. ఆయన క్షమాపణలు చెప్పి నంద్యాలలో అడుగు పెట్టాలని టీడీపీ ముఖ్యనేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆవేశంలో ఆ వ్యాఖ్యలు చేశానని, ఎలాంటి దురుద్దేశం లేదని ఎన్నికల సంఘానికి వివరణ ఇచ్చిన జగన్.. తన దూకుడును తగ్గించుకుంటారా..? మునుపటిలాగే మాట్లాడతారా అన్న చర్చ సర్వత్రా జరుగుతోంది.



మూలరాములకు
రూ.కోటి దీపాలు
మెయిన్‌లో..



నీటి గండం

● ఒట్టిపోయిన జలాశయాలు ● వానాకాలంలో ఊహించని విపత్తు
● రేపటి టీబీ బోర్డు సమావేశంపై ఆశలు

7



అమృత నగరంగా ఎంపికైన కర్నూలు చుక్కనీటికోసం తల్లడిల్లే దుస్థితి ఏర్పడింది. సుంకేశుల రిజర్వాయర్, మునగాలపాడు ఎస్ఎస్ ట్యాంక్, గాజులదిన్నె జలాశయం ఒట్టిపోయాయి. వర్షాకాలం మొదలైన రెండు నెలలకు ఏర్పడిన ఈ విపత్తు మునుపెన్నడూ చూడనిది. ఈ కష్టం నుంచి గట్టెక్కడం ఎలా అని కార్పొరేషన్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గురువారం జరిగే టీబీ బోర్డు సమావేశంలో తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

అన్నదాత.. అడ్డా కూలీ

● పొలం వీడి.. నగర బాట
● సంక్షోభంలో రైతు కుటుంబాలు

తెల్లవారక మునుపే నిద్రలేచి.. కట్టెల పొయ్యి వెలిగించి.. వంటచేసి.. సద్దిమూట తలపై పెట్టుకుని పొలంవైపు వడివడిగా వెళుతోందనకుంటున్నారా..? చేలో చెమట చిందించే భర్తకు ఇలా బువ్వ తీసుకెళ్లేవారిని ఎన్నోసార్లు చూసుంటాం. ఈమె పొలానికి వెళ్లడం లేదు. కూలిపని వెదుక్కునేందుకు కర్నూలుకి వచ్చింది. అన్నదాత భార్య.. అడ్డాకూలీగా మారింది. ఈమె ఒక్కరే కాదు.. రైతు కుటుంబాలు గంపగుత్తగా నగరంబాట పట్టాయి. పాచిపని దొరికినా చాలు.. పూట గడుస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నాయి. జిల్లాలోని అన్నదాతల దుస్థితిపై కథనం.

8 లో..



ఓర్వకల్లులో మందుగుండు సామగ్రి పట్టివేత



డిటోనేటర్లను చూపుతున్న ఎస్ఐ చంద్రబాబు

ఓర్వకల్లు: ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారంతో నన్నూరు గ్రామ సమీపాన టోల్‌గేటు వద్ద కల్లూరు మండలం ఉల్లిందకొండకు చెందిన బోయ నాగమద్దిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి అనుమతి లేకుండా తీసుకెళ్లున్న 300 డిటోనేటర్లు, 200 జిలటిన్‌స్టిక్స్, 10 కేజీల అమోనియాను స్వాధీనం చేసుకున్నారు. నాగమద్దితో పాటు మరో వ్యక్తి పాణ్యం సుధాకర్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ చంద్రబాబు చెప్పారు. నాగమద్దిని బుధవారం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

పాము కాటుకు మహిళ మృతి



లక్ష్మీదేవి (ఫైల్)

పత్తికొండటౌన్: పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో పాము కాటుకు మంగళవారం ఓ మహిళ మృతి చెందారు. గ్రామానికి చెందిన ఈడిగ చంద్ర భార్య లక్ష్మీదేవి సోమవారం రాత్రి నిద్రిస్తుండగా పరుపు మీదకు వచ్చిన పాము ఆమెను కాటు వేసింది. వెంటనే కుటుంబసభ్యులు పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారు. లక్ష్మీదేవికి ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె సంతానం.

పండుగలను సోదరభావంతో జరుపుకోవాలి

● రాయలసీమ జోన్ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ఆదోని: పండుగలను సోదరభావంతో జరుపుకోవాలని, మత ఘర్షణలకు తావివ్వరాదని రాయలసీమ జోన్ ఐజీ మహమ్మ ద్ ఇక్బాల్ పేర్కొన్నారు. వినాయక చవితి, బక్రీద్ పండుగల నేపథ్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశం భవనంలో ఏర్పాటుచేసిన పీస్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి వినాయక మండపం దగ్గర దైవదర్శనానికి మహిళా భక్తులకు విడిగా క్యూలైన్ ఏర్పాటుచేయాలని మండప నిర్వాహకులను ఆదేశించారు. మండపాలకు విద్యుత్ దీపాలు అమర్చే సమయంలో, నిమజ్జనం చేసే సమయం లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ గోపినాథ్ జెట్టి మాట్లాడుతూ పండుగలు వచ్చినప్పుడు మాత్రమే పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రతి మూడు నెలలకోసారి ఏర్పాటుచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావును ఆదేశించారు. ఆర్డీవో ఓబులేష్ మాట్లాడుతూ గత ఏడాది నిమజ్జనం రోజున ఎల్లెల్సీలో నీటి ప్రవాహం తక్కువగా ఉండడంతో విగ్రహాలు మునగక ఇబ్బంది పడ్డామని, ఆసమస్య పునరావృతం కాకుం డా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, పీస్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, విట్టా రమేష్, ఎగ్గాటి ప్రతాప్, భద్రినారాయణప్ప, ముద్దుబసవన్నగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, బసవన్నగౌడ్, మాలేకర్ శ్రీనివాసులు, గుడిసె శ్రీరాములు, గోపాల్‌రెడ్డి, మారుతిరావు, బసవరాజస్వామి, కునిగిరి నాగరాజు, న్యాయవాదులు లోకేష్, జీవన్, సీపీఐ వీరేష్, భారత్ గ్యాస్ మల్లికార్జున రెడ్డి, ఖాజీ అల్తాఫ్‌హుసేన్, హాలీఆజ్మీ, కల్నల్‌రహంతుల్లా, గుజరి రవూఫ్, బీఎంఎస్ బాషా, నాథడ్ ఇస్మాయిల్, కౌన్సిలర్ ఎక్బాల్, తిమ్మప్ప, వైజీ బాలాజీ, శేషిరెడ్డి పాల్గొన్నారు.

రూ.2.80 లక్షలు పట్టివేత



పట్టుకున్న నగదుతో ఎస్ఐ, పోలీసులు

చాగలమర్రి: మండల కేంద్రంలోని టోల్‌గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద మంగళవారం సాయంత్రం రూ.2.80 లక్షలు నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. మద్దూరు గ్రామానికి చెందిన జమాల్‌వలి రూ.1.80 లక్షలను కారులో ఆళ్లగడ్డ వైపు వెళ్తుండగా తనిఖీ చేశామని చెప్పారు. నంద్యాలకు చెందిన వెంకటేశ్వర్లు నుంచి రూ.లక్షను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడ్డ నగదును చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారి సుదర్శన్‌కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి



మృతి చెందిన విజయ్‌భాస్కర్

చిప్పగిరి: మండల పరిధిలోని నేమకల్లు బస్టాండు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణ చెందాడు. అనంతపురం జిల్లా కొనకొండ్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు కుమారుడు విజయభాస్కర్ (24) వృత్తి రీత్యా ట్రాక్టర్ డ్రైవర్. సోమవారం అర్ధరాత్రి ఆలూరు వైపునకు వెళ్తండగా నేమకల్లు బస్టాండు సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మస్తాన్‌వలి తెలిపారు.

ఐదుగురు నిందితుల అరెస్టు

సారా, రెండు బైకులు స్వాధీనం



సారా క్యాన్‌లు, నిందితులతో పోలీసులు

రుద్రవరం: నల్లమల తాపల కొండ ప్రాంతంలో రుద్రవరం ఎస్ఐ హనుమంతయ్య సిబ్బందితో మంగళవారం సారా బట్టీలపై దాడులు చేశారు. 3 బట్టీలు ధ్వంసం చేసి 600 లీటర్ల సారా ఊట పారబోశారు. 175 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని చిత్రేణిపల్లెకు చెందిన ఎగ్గోని బాల నరసింహుడు, జావజి చిన్నమాదన్న, జావాజి మధు, హరినగరానికి చెందిన పెనుగొండ సుబ్బరాయుడు, బాలస్వామిబావి, తండాకు చెందిన ముండే నరసింహులునాయక్‌లను అరెస్టు చేశారు.

వాంతులు , కడుపునొప్పితో తండ్రీకొడుకుల మృతి



మృతి చెందిన మాబు,రహీం (ఫైల్)

బేతంచెర్ల: బేతంచెర్లలో వాంతులు, కడుపునొప్పితో తండ్రీకొడుకులు మృతిచెందారు. బనగానపల్లెకు చెందిన మాబు(26) రెండేళ్ల క్రితం బేతంచెర్లకు వచ్చాడు. సుబ్బారెడ్డినగర్‌లో నివాసం ఉంటూ ట్రాక్టరు లోడింగ్ కార్మికుడుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మాబుకు ఇద్దరు సంతానం. కుమార్తె హప్సాన, కుమారుడు రహీం(4). మంగళవారం ఉదయం మాబుకు వాంతులు, కడుపు నొప్పి రావడంతో బేతంచెర్ల ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. అదే సమయంలో కొడుకు రహీంకు కూడా వాంతులు, కడుపునొప్పి రావడంతో అదే ఆస్పత్రిలో వైద్యం చేశారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తండ్రీకొడుకులను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రహీం చని పోయాడు. మాబు కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మూడు నెలల జైలు శిక్ష

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని బోడెమ్మనూరు గ్రామానికి చెందిన పిచ్చల నందమ్మ గారి పెద్ద ఈశ్వర్‌రెడ్డి, పిచ్చల నందమ్మగారి శివమోహన్‌రెడ్డికి మూడు నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. 2013లో అదే గ్రామానికి చెందిన బచ్చు నాగిరెడ్డిని బెదిరించిన కేసులో వీరు నిందితులు. బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో సాక్షాధారాలను పరిశీలించిన కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి పి.బాబు నిందితులకు జైలు శిక్ష జరిమానా విధించారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రినేత్ర లాడ్జిలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో వన్‌టౌన్ పోలీసులు దాడులు చేశారు. సీఐ అస్రార్ బాషా, ఎస్ఐలు ప్రీతమ్‌రెడ్డి, నవీన్‌బాబు, సిబ్బంది దాడులు చేశారు. ఈ దాడుల్లో ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.38,780 నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో గోస్పాడు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన పసుపుల రామేశ్వరరెడ్డి, కోవెలకుంట్ల మండలం లింగాల గ్రామానికి చెందిన వెంకట శేషిరెడ్డి, తలారి వెంకటేశ్వర్లు, ఈడుగ జనార్దన్, తలారి బాలయ్య, నంద్యాల హనీఫ్‌నగర్‌కు చెందిన యాట రాజన్నలను అరెస్టు చేసినట్లు సీఐ అస్రార్‌బాషా తెలిపారు.

క్షేత్ర స్థాయి కమిటీలదే కీలకపాత్ర

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి ● కమిటీల శిక్షణా శిబిరంలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కమిటీల సభ్యులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏవీ ఫైట్స్‌లో నంద్యాల రూరల్ గ్రామాల కమిటీల శిక్షణ శిబిరం జరిగింది. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు తోట త్రిమూర్తులు, ఎన్ రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. మండల కమిటీ టీడీపీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం చేయాల్సిన కార్యక్రమాలపై మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి వివరించారు. పార్టీ అభ్యర్థి గెలుపులో బూత్ కమిటీలదే కీలకపాత్ర అని అన్నారు. కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొనక పోయినా 50 వేలకుపైగా మెజార్టీతో గెలుస్తున్నారంటే కారణం పటిష్టమైన బూత్ కమిటీలు ఉండటమేనని అన్నారు. ప్రతి గ్రామంలో కమిటీలు చేసి తద్వారా పార్టీని ప్రణాళికా బద్ధమైన వ్యూహంతో నడిపించి అభ్యర్థి గెలుపులో కీలకంగా వ్యవహరించాలని సూచించారు.


మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

'ఎన్నికల నియమావళిని పాటించండి'

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల ఉప ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ సూచించిన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల పరిశీలకుడు ఇమామ్ షా జ్యోతి చౌదరి సూచించారు. మంగళవారం మండలంలోని అయ్యలూరులో ఉన్న ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ షా జ్యోతి చౌదరి మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించ కూడదన్నారు. మండల కేంద్రంలో కానీ, గ్రామాల్లో కానీ శాంతిభద్రతల సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదన్నారు. ఎన్నికల నియమావళిని బట్టి నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు రమేష్‌బాబు, తిమ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇమామ్ షా జ్యోతి చౌదరి

అభివృద్ధిని ఆశీర్వదించండి: శ్రీధర్‌రెడ్డి

నంద్యాల టౌన్: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని నంది గ్రూప్ సంస్థల ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా మంగళవారం 30వ వార్డులోని గాంధీనగర్‌లో పర్యటించారు. గాంధీనగర్‌లో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత టీడీపీపై ఉందన్నారు. అభివృద్ధి నిరోధకులకు ఓటు వేయవద్దన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నంద్యాలలో నిలిచిపోయిన అభివృద్ధిని టీడీపీ ప్రభుత్వం వేగంగా అభివృద్ధి చేస్తున్నదన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.


ప్రచారం నిర్వహిస్తున్న శ్రీధర్‌రెడ్డి

పాండురంగాపురంలో మంత్రి ప్రచారం


ప్రచారంలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల మండలం పాండురంగాపురం, రైతునగర్ గ్రామాల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, పిఠాపురం ఎస్‌వీఎస్ వర్మతో కలిసి గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాండురంగాపురం ఎంపీటీసీ ఆదిరెడ్డి తన వర్గానికి చెందిన ముఖ్య నాయకులు మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు.

టీడీపీతోనే పేదలకు న్యాయం

● ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

గోస్పాడు: రాష్ట్రంలో టీడీపీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెనాలి ఎమ్మె ల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఒంటి వెలగల గ్రామంలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత గత నందమూరి తారక రామారావు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించిన మొదటి ముఖ్యమంత్రిగా నిలిచారని, ఆయన బాటలో ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు పయనిస్తున్నారన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం చంద్రబాబును వైసీపీ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాలకు దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం నెరవేరుస్తున్నారని, అభివృద్ధి చేసే పార్టీలకు అండగా నిలబడాలన్నారు. ఉప ఎన్నికల్లో అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం టీడీపీ అని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, పార్థసారథిరెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆలపాటి

టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

ప్రభుత్వ విప్ మేడం మల్లికార్జునరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ప్రభుత్వ విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడం మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మేడం మల్లికార్జున రెడ్డి, శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అనుభవజ్ఞులైన సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే వైసీపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అదే విధంగా నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నాయకులు కళ్లులేని కబోదుల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నిరోధక వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి ఓటమి ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రామకోటిరెడ్డి, టీడీపీ నాయకులు జేవీసీ ప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

సబ్సిడీపై లింగాకర్షక బుట్టలు

● ఏవో ప్రభావతమ్మ

గడివేముల: పత్తి పంటలో గులాబిరంగు పురుగులను ఆకర్షించే లింగాకర్షక బుట్టలను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి ప్రభావతమ్మ తెలిపారు. లింగాకర్షక బుట్టలు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ బుట్టలను పత్తి పంటలో ఉంచితే గులాబిరంగు పురుగులు బుట్టలో పడతాయన్నారు. రైతులు పత్తి పంటలో నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చునన్నారు.

జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం

గోస్పాడు: మండలంలో తెలుగుదేశం పార్టీ ఉప ఎన్నికల అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి, దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి కొడుకు జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యాళ్లూరులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన భూమా బ్రహ్మానంద రెడ్డి అభివృద్ధి చేస్తున్న పార్టీలకు ప్రజలు అండగా నిలబడాలని, నంద్యాలను నందనవనంగా మారుస్తున్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నంద్యాల సమగ్రాభివృద్ధికి రూ.1500 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయిస్తుంటే ప్రతిపక్ష వైసీపీ నాయకులు అడ్డుకోవాలని చూస్తున్నారని, వారికి బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగుల వెంకటరెడ్డి, ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, కైప శ్రీనివాసరెడ్డి, బషీర్, వన్నూర్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

అణగారిన వర్గాల సమస్యలపై సమాఖ్య పోరాటం

నంద్యాల టౌన్: అణగారిన వర్గాలకై ఏపీ దళిత సమాఖ్య నిరంతరం పోరాటం చేస్తున్న దని కొమ్ముపాలెం శ్రీనివాస్ అన్నారు. దళిత సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని రోగులు 400 మందికి బ్రెడ్లు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ముపాలెం శ్రీనివాస్ మాట్లా డుతూ ఏపీ దళిత సమాఖ్య 2000 సంవత్స రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దళితులకు దక్కాల్సిన ప్రభుత్వ భూమిని కాపాడుకోవడానికి పోరాటాలు చేశామన్నారు. దళితుల్లో అక్షరాస్యత శాతం పెంపొందించి నట్లు తెలిపారు. భవిష్యత్తులో దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. అనం తరం సెయింట్ లూక్స్ అంధుల పాఠశాలలోని అంధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు, మధు, ప్రేమ్‌కుమార్, సోమన్న, రాముడు, కిశోర్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

టీడీపీ విజయం తథ్యం

● జూపూడి ప్రభాకర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 32వ వార్డులో జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 32వ వార్డులో దాదాపు 3,500 ఎస్సీ ఓట్లు ఉండటంతో పూర్తి స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీతో రాయలసీమకు అన్యాయం: బైరెడ్డి

నంద్యాల టౌన్: టీడీపీ, వైసీపీలు రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశాయని రాయలసీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీ తరఫున పట్టణంలోని మూలసాగరంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ఆత్మగౌరవం కోసం ఆర్‌పీఎస్ అభ్యర్థి పుల్లయ్యకు ఓటు వేసి గెలిపించాలన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

ప్రజల్లో చైతన్యం తీసుకురండి: ఎంపీడీవో

గడివేముల: వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించుకునేందుకు ప్రజలలో చైతన్యం తీసుకు రావాలని ఎంపీడీవో శ్రీనివాసులు తమ సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యాక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. ఇందుకు పంచాయతీకి ఒక కార్యదర్శిని నియ మించి ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తామన్నారు. పంచాయతీల్లో చెత్త, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవోఆర్డీ జాస్లీన్, ఏపీఎం అంబమ్మ, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు



ప్రజలకు అంబలిని పోస్తున్న దృశ్యం

గడివేముల: మండల కేంద్రంలోని సుంకులా పరమేశ్వరి ఆలయంలో గడివేముల ప్రజలు వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తెలన్నీ వెళ్లిపోతున్నా వర్షం కురవడం లేదని వాపోయారు. తమపై దయచూపి వర్షాలు కురిపించాలని అమ్మవారిని వేడు కున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు అంబలిని పోశారు. ఈ కార్యక్రమంలో దేశం నరేంద్రరెడ్డి, దుబ్బ శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతుగా హిజ్రాల ప్రచారం



దీబగుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న హిజ్రాలు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేయాలని మంగళవారం దీబగుంట్లలో హిజ్రాలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిజ్రాల గౌరవాధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు హిజ్రాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అహర్నిశలు కష్టపడు తున్న సీఎంకు అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే టీడీపీకి మద్దుతు తెలిపామన్నారు.

'కార్మికుల సమస్యలపై ఉద్యమం'



మాట్లాడుతున్న ప్రసాద్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల అనంతరం విజయపాల డెయిరీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విజయ పాలడెయిరీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సీనియార్టీని బట్టి రెగ్యులర్‌గా గుర్తించాలని గత నెలలోనే డెయిరీ ఎండీకి సమ్మె నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. ఉప ఎన్నికల అనంతరం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చౌడప్ప, నాగేశ్వరరావు, హుసేన్‌బాషా, పీవీ సుబ్బారెడ్డి, బాలసుబ్బయ్య, రవికుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

ఆశతో ముందుకు సాగుతున్న రైతులు





బండిఆత్మకూరు వద్ద వరినాట్లు వేస్తున్న కూలీలు, ట్రాక్టర్‌తో బురద సేద్యం

బండిఆత్మకూరు: కుందూనది, బోరు బావుల కింద వరి నాట్లు రైతులు ముమ్మరంగా వేస్తున్నారు. అడపా దడపా కురుస్తున్న వర్షాలకు కుందూనదికి గ్రామాల నుంచి పొలాల నుంచి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. అలాగే బోరు బావుల్లో నీరున్న ప్రాంతాలో వరినాట్లు సాగుతున్నాయి. కుందూనది కింద భోజనం, సంత జూటూరు, బండిఆత్మకూరు, కాకనూరు గ్రామాల్లో బోరు బావుల కింద వెంగళరెడ్డిపేట, బి.కోడూరు. కడమల కాల్వ, ఈర్నపాడు, సోమయాజులపల్లె గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరినాట్లు వేశారు. 40 రోజుల కిందట వరినార్లు పోసి పెంచారు. నారు నాటు దశ దాటిపోనుండటంతో రైతన్నలు వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటి వరకు వెలుగోడు రిజర్వాయర్‌కు చుక్క నీరు చేరలేదు. అలాగే చెరువులు నిండలేదు. కేసీ కెనాల్ కింద నీరు వచ్చే అవకాశాలు సైతం ఇప్పటి వరకు కనిపించడం లేదు. అయినా వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చుకుందామన్న గంపెడాశతో కుందూ, బోరు బావుల కింద అందుతున్న కొద్దిపాటి నీటిని పారిస్తూ వరినాట్లు వేస్తున్నారు. ఆశల వ్యవసాయం సాగుతుందో, ఆగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు.

నీరు వస్తుందన్న ఆశతోనే.. బిజ్జం చెన్నారెడ్డి, రైతు



బోరు బావుల కింద ముందుగా నాట్లు వేస్తున్నాం. తెలుగుగంగ, కేసీ కెనాల్‌లకు నీరు వస్తుందన్న ఆశ తోనే సాగు చేస్తున్నాం. పెంచిన వరి నారుమళ్లు అదును దాటిపోనుండటంతో పంటపై గంపెడాశతో సాగు చేశాం.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని 25వ వార్డుకు చెందిన వంద మంది వైసీపీ కార్యకర్తలు మంగళవారం టీడీపీలో చేరారు. 24వ వార్డు కౌన్సిలర్ దిలీప్‌కుమార్, 25వ వార్డు ఇన్‌చార్జి దస్తగిరి ఆధ్వర్యంలో నంది గ్రూపు సంస్థల ఎండీ, టీడీపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేస్తామని చెప్పారు.



శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న కార్యకర్తలు

కేశవరెడ్డి బాధితులకు న్యాయం చేయాలి

ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేసిన బాధితుల సంఘం, సీపీఎం



కేశవరెడ్డి బాధితుల నిరసనలో మాట్లాడుతున్న సీపీఎం ప్రభాకర్‌రెడ్డి

నంద్యాల టౌన్: కేశవరెడ్డి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుల సంక్షేమ సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో బాధితులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి కేశవరెడ్డి స్కూళ్లలో కట్టిన డిపాజిట్లు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేశవరెడ్డి బాధితులు ఎన్నో రకాలుగా ఆందోళనలు, ర్యాలీలు, పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 వేలమంది విద్యార్థుల తల్లిదండ్రులు కేశవరెడ్డి స్కూల్‌లో డిపాజిట్ చేశారన్నారు. దాదాపు రూ.286 కోట్లు మోసం చేశారన్నారు. కేశవరెడ్డి బాధితులతో పాటు సీపీఎం నాయకులు తోట మద్దులు, గౌస్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో ఎమ్మెల్యే పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే త్రిమూర్తులు

పాణ్యం: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆయన ఘన స్వాగతం పలికారు. స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు శాల్వతో సత్కారం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నారాయణశర్మ, సురేష్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు: ఎస్ఐ



ఎస్ఐ విష్ణునారాయణ

బండిఆత్మకూరు: నంద్యాలలో ఉప ఎన్నికల దృష్ట్యా కోడ్ ఉల్లంఘనకు ఎవరైనా పాల్పడితే కేసులు తప్పవని ఎస్ఐ ఎం విష్ణునారాయణ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో అనవసర రాజకీయ చర్చలు లేవనెత్తి గొడవలకు దిగితే కఠినంగా శిక్షిస్తామన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు సంబంధించి ఎవరైనా మద్యం, డబ్బు, మారణా యుధాలు కలిగి ఉన్నట్లయితే దాడులు చేసి కేసులు పెడ తామన్నారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన సమా చారం ఉంటే వెంటనే ప్రజలు పోలీసుల దృష్టికి తేవాలని ఎస్ఐ కోరారు.

ప్రధాన పార్టీల అభ్యర్థులకు సహకరిస్తే చర్యలు

ఉప ఎన్నికల పరిశీలకులు హిమాంగ్ షూ జ్యోతి చౌదరి

నంద్యాల: ఉప ఎన్నికల బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులకు స్వతంత్ర అభ్యర్థులు సహకరిస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల పరిశీలకుడు హిమాంగ్ షూ జ్యోతి చౌదరి తెలిపారు.ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం అభ్యర్థుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు అధికారికంగా పార్టీ కార్యాలయం ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనంగా ఏర్పాటు చేయాలంటే అనుమతి తీసుకోవాల్సిందేనని తెలిపారు. ఎన్నికల విధులకు పీవోలు, ఏపీవోలు, సిబ్బందిని నంద్యాల డివిజన్ నుంచి కాకుండా ఇతర ప్రాంతాల వారిని నియమిస్తామన్నారు. అభ్యర్థులు ఖర్చులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రచారం కోసం ప్లెక్సీలను ఆర్వో అనుమతితోనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమతి తీసుకునే ఎన్నికల ప్రచార సమావేశాలను నిర్వహించాలని, ప్రతి అభ్యర్థి బ్యాంకు ఖాతా తెరిచి లావాదేవీలు జరపాలని సూచించారు. పోలింగ్ రోజున ఓటు వేసిన వెంటనే పక్కనే ఉన్న మిషన్‌లో తాము ఎవరికి ఓటు వేసింది చూసుకోవచ్చునని తెలిపారు.

స్పందిస్తాం..చర్యలు తీసుకుంటాం

- డబ్బు.. మద్యం పంపిణీపై నిఘా
- ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు చర్యలు
- కేంద్ర బలగాల ఆధీనంలో పోలింగ్ కేంద్రాలు
- ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 103 గుర్తించాం
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం
- 10వ తేదీ నుంచి ఎన్నికల సిబ్బందికి రెండు విడతల శిక్షణ
- ఆంధ్రజ్యోతితో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి - కర్నూలు: ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని. అలా చేస్తున్నట్టు పక్కాగా సమచారాం ఇస్తే స్పందించి చర్యలు తీసుకుంటాం. నంద్యాల ఉప ఎన్నికలో మద్యం, డబ్బు పంపిణీ జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాం. 24 గంటలు నిఘా అధికారులు విధుల్లో ఉంటారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర పారామిలిటరీ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ఈనెల 10వ తేదీ నుంచి ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ ఆంధ్రజ్యోతికి వివరించారు. అందులో..



● ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని ఎలా నిరోధిస్తారు..?

కలెక్టర్: ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం, డబ్బు పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. నిరోధించేందుకు ప్రత్యేక నిఘా బృం దాలను రంగంలోకి దింపాం 24 గంటలు ఆ బృందాలు పని చేస్తాయి. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశాం. అడుగడుగున పోలీస్‌నిఘా ఉంటుంది. డబ్బు, మద్యం పం పిణీ, ఇతర ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఇప్పటి వరకు రూ.2.03 లక్షలు నగదు సీజ్ చేశాం.

● పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

కలెక్టర్: నంద్యాల ఉప ఎన్నికల్లో 2,18,958 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో స్త్రీలు 1,10,018, పురుషులు 1,07,778, ఇతరులు 62 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియో గించుకోవడానికి 255 పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేశాం. నియోజకవర్గాన్ని 20జోన్లు, 20 రూట్లుగా విభజించాం. ఒక్కో జోన్ పరిధిలో 5 నుంచి 12 పోలింగ్ కేంద్రాలు ఉంటాయి. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

● ఘర్షణ వాతావరణం తలెత్తకుండా చేపడుతున్న చర్యలు వివరిస్తారా..?

కలెక్టర్: నంద్యాల అర్బన్, రూరల్ మండలం, గోస్పాడు మండలాల పరిధిలో సమస్యాత్మక గ్రామాలు 24 ఉండగా 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రాంతాలను గుర్తించాం. అత్యంత సమస్యా త్మక గ్రామాలు, వార్డులు 39 ఉండగా 103 పోలిం గ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు గుర్తించాం. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పకడ్బంధీ పోలీస్ నిఘా ఉం టుంది. పోలింగ్ కేంద్రాలు కేంద్ర పారామిలిటరీ బలగాల ఆధీనంలో ఉంటాయి. ఇందు కోసం 8 కంపెనీలు, 80 సెక్షన్ల కేంద్ర బలగాలు ఎన్నికల విధికోసం రానున్నాయి. స్థానిక సివిల్ పోలీసులు పోలింగ్ కేంద్రాలబయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల రక్షణలో నిమగ్నమవుతారు. రౌడీషీటర్లు, సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేస్తున్నాం.

● ఓట్ల లెక్కింపునకు ప్రణాళిక రూపొందించారా?

కలెక్టర్: ఎన్నికల నిర్వహణకు ప్రతి పోలింగ్ కేంద్రానికి పీవో, ఏపీవో, నలుగురు సిబ్బంది కలిపి 1530 మందిని నియమించాం.ఈనెల 10వ తేదీ నుంచి రెండు విడతల్లో వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. కర్నూలులోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో శిక్షణ ఉంటుంది. ఓట్ల లెక్కింపునకు నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలో ఏర్పాట్లు చేశాం.

15 టేబుళ్లు ఏర్పాటు చేసి ఒక్కో టేబుల్‌కు నలుగురు సిబ్బంది ఉంటారు. వీరికి కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పోలీస్, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే పక్కా సమాచారంతో ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తాం.

నోటీసులు జారీ చేయండి

పెయిడ్ న్యూస్‌పై మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీకి కలెక్టర్ ఆదేశం


కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా బరిలో నిచిలిన అభ్యర్థులకు సంబంధించి వార్తాపత్రికల్లో వస్తున్న అభ్యంతరకర వార్త కథనాలపై సంబంధిత అభ్యర్థులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఎంసీఎంసీ కమిటీ సభ్యులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పేయిడ్ న్యూస్‌పై మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వార్త కథనాలను క్షుణ్ణంగా పరిశీలించి పేయిడ్ న్యూస్, అభ్యంతరకర కథనాలపై సంబంధిత అభ్యర్థులకు నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లా స్థాయి తరహాలోనే నంద్యాల నియోజకవర్గంలో కూడా ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కమిటీలో నంద్యాల ఆర్డీవో, అడిషనల్ పీఆర్వో, నంద్యాల దూరదర్శన్ ప్రతినిధి రమణ ఉన్నారన్నారు.

నంద్యాల జోన్‌లో ప్రచురితమైన పేయిడ్ ఆర్టికల్స్, అభ్యంతరకర వార్తలకు రిటర్నింగ్ అధికారి నోటీసులు జారీ చేస్తారన్నారు. వార్తాంశాలపై సంబంధిత అభ్యర్థులు సమర్పించిన నివేదికలను కూడ జిల్లా స్థాయి కమిటీకి పంపిస్తామని జాయింట్ కలెక్టర్, ఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో జేసీ-2 రామస్వామి, డిఆర్వో గంగాధర గౌడ్, కేంద్ర క్షేత్రప్రచార అధికారి శివహరినాయక్, సమాచారశాఖ డీడీ సుకుమార్, డీఈఐఈ బాలకొండయ్య పాల్గొన్నారు.

నంద్యాల విజయం టీడీపీదే: ఎంపీ టీజీ

కౌతాళం: నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధిస్తారని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఉరుకుందలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్ర అభివృద్ధికి చంద్రబాబు నిరంతరం పాటుపడుతున్నారన్నారు.2019 ఎన్నికల్లో టీజీ భరత్ పోటీ విషయంపై స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎవరికి టికెట్ ఇస్తే వారే కర్నూలు నుంచి పోటీ చేస్తారని, పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. ఉరుకుంద క్షేత్రానికి భక్తుల రద్దీ పెరిగినందున రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. కోసిగి, ఆదోని నుంచి ఉరుకుంద క్షేత్రానికి డబుల్‌లైన్ రోడ్డును నిర్మించాలని టీజీనీ కోరారు. ఈ సమావేశంలో పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

19న నంద్యాలకు ముఖ్యమంత్రి



కర్నూలు(కలెక్టరేట్): ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు రానున్నారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా సీఎం రెండు రోజుల పాటు పర్యటించనున్నట్లు సమాచారం. దీంతో నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కనుంది. ఇప్పటికే జగన్ పర్యటన ఖరారైంది. ఇక రెండు ప్రధాన పార్టీల అధినాయకులు నంద్యాల ప్రచార బరిలో దిగనున్నారు.

నేడు ఎన్నికల వ్యయ పరిశీలకుడి రాక

నంద్యాల ఉప ఎన్నికల వ్యయ పరిశీలకుడు మూకాంబికేయన్ బుధవారం జిల్లాకు రానున్నారు. నంద్యాల నియోజకవర్గంలో పర్యటిస్తారని సమాచారం.

రేపు పీవో, ఏపీవోలకు మొదటి దశ శిక్షణ

కర్నూలు(కలెక్టరేట్): ఎన్నికల విధుల నిర్వహణకు పీవో, ఏపీవోలకు గురువారం శిక్షణ ఇస్తామని కలెక్టర్ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. నగరంలోని టౌన్ మోడల్ పాఠశాలలో శిక్షణ ఉంటుందన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ స్టేషన్ ఆఫీసర్లు, పోలింగ్ స్టేషన్ అసిస్టెంట్ అఫీసర్లుగా 319 మందికి విధులు కేటా యిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. విధులు నిర్వ హించే పీవోలు,ఏపీవోలకు జడ్పీ సీఈవో ఈశ్వర్, ఆదోని ఆర్డీవో ఓబులేసు మొదటి దశ శిక్షణ ఇస్తారన్నారు. ఈనెల 18వ తేదీన మరోసారి శిక్షణ ఉంటుందని కలె క్టర్ తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి లోపం ఉండకూడదనే శిక్షణ ఇస్తున్నామన్నారు.

నీటి గండం..!

- నగరానికి వాన కాలంలో ఊహించని విపత్తు
- రిజర్వాయర్లలో కనిపించని నీరు
- సుంకేసుల, గాజులదిన్నెలో అడుగంటిన నీటి నిల్వలు
- కార్పొరేషన్, ఇరిగేషన్ ఇంజనీర్ల తర్జనభర్జన
- టీబీ డ్యాం అధికారులతో సంప్రదింపులు
- స్పందించని టీబీ డ్యాం అధికారులు
- రేపు టీబీ బోర్డు తీసుకునే నిర్ణయంపైనే ఆశలు

ఆంధ్రజ్యోతి - కర్నూలు: అమృత సిటీగా ఎంపికైనా కర్నూలు నగర వాసులకు తాగునీటి కష్టాలు చుట్టిముట్టాయి. సుంకేశుల రాజర్వాయర్, మునగాలపాడు ఎస్ఎస్ ట్యాంక్, గాజులదిన్నె జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటి ఒట్టిపోయాయి. మునుపెన్నడు ఇలాంటి పరిస్థితి రాలేదు. ఎలాగోలా వేసవిని గట్టెక్కితే.. వర్షా కాలంలో నీటి కష్టాలు ఉండవని అధికారులు అంచనా వేశారు. కానీ పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. దీంతో కార్పొరేషన్, నీటిపారుదల శాఖ అధికారులు తర్జభర్జన పడుతున్నారు. రెండు టీఎంసీలు తాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులు తుంగభద్ర బోర్డు అధికారులకు ఇండెంట్ పంపారు. ఎల్లెల్సీ కాల్వ ద్వారా ఆ నీటిని తీసుకుని గాజులదిన్నె జలాశయంలో నిల్వ చేసి నగర వాసుల దాహం తీర్చాలని ప్రణాళిక రూపొందించారు. అయితే.. టీబీ డ్యాంలో 43 టీఎంసీలకు మించి నీటి నిల్వలు లేకపోవడంతో నీటి విడుదలకు బోర్డు అధికారులు ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో వరుణుడు కరుణించి సుంకేశుల బ్యారేజీకి వరద చేరితే నీటి కష్టాల నంచి గట్టెక్కినట్లే. లేదంటే కన్నీటితో దాహం తీర్చుకోవలసి వస్తుంది. నగరాన్ని వెంటాడుతున్న కన్నీటి కష్టాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.


గాజులదిన్నె ప్రాజెక్టులో అడుగంటిన నీరు

కర్నూలు నగర జనాభా 5.50 లక్షలు పైమాటే. స్థానికులతో పాటుగా జిల్లా కేంద్రానికి వ్యాపారాలు, వైద్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పనుల కోసం రోజు వేలాది జనం నగరానికి వస్తుంటారు. ప్రస్తుతం రోజుకు మనిషికి 135 లీటర్ల ప్రకారం 73 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నారు. ఇదిలా ఉండగా నగరవాసుల దాహం తీర్చే సుంకేశుల, గాజులదిన్నె జలాశయాలు ఒట్టిపోవడంతో ఆందోళన మొదలైంది. మున్నుపెన్నడు లేని పరిస్థితి..

వేసవిలో సుంకేశుల రిజర్వాయర్‌లో 0.27 టీఎంసీలు ఉన్నాయి. డెడ్‌స్టోరేజీ పోగా 0.15-0.20 టీఎంసీలు వినియోగించుకున్నారు. దేవమ్మమడుగున నుంచి కొంత నీటిని తీసుకున్నారు. ఆ తరువాత గాజులదిన్నె జలాశయం నుంచి రోజుకు 60 క్యూసెక్కుల చొప్పున నగరానికి తాగునీటి కోసం తీసుకుని వేసవి నుంచి గట్టెక్కారు. వర్షాకాలం ఆరంభం కాగానే తుంగభద్ర నదికి స్వల్ప వరద రావడంతో సుంకేసులకు 0.2 టీఎంసీలు చేరడంతో 60 క్యూసెక్కుల చొప్పున రోజు తీసుకొని నేటి వరకు గట్టెక్కారు. ప్రస్తుతం సుంకేసుల పూర్తిగా ఒట్టిపోతే, గాజులదిన్నె జలాశయంలో 0.058 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఈ నీటిని తీసుకోవడానికి అవకాశం లేదు. దీంతో నగరవాసుల దాహం తీర్చేందుకు కార్పొరేషన్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.

టీబీ బోర్డు నిర్ణయంపైనే ఆధారం

5.50 లక్షలకు పైగా జనాభా ఉన్న కర్నూలు నగర వాసుల దాహం తీర్చేందుకు తుంగభద్ర జలాశయం నుంచి రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున 6వ తేదీ నుంచి పది రోజుల పాటు ఇవ్వాలని ఈనెల 3వ తేదీన ఇరిగేషన్ అధికారులు టీబీ బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాంలో 43 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 12,220 క్యూసెక్కుల వరద జలాశయంలో చేరుతోంది. అయినా.. జిల్లా ఇరిగేషన్ అధికారులు అడిగిన ఇండెంట్ మేరకు తాగునీరు ఇవ్వడంలో బోర్డు అధికారులు మొండికేస్తున్నారు. గురువారం తుంగభద్ర బోర్డు పాలకమండలి సమావేశం ఉంది. ఈ సమావేశంలో బోర్డు తీసుకునే నిర్ణయంపైనే కర్నూలు తాగునీటి సరఫరా ఆధారపడి ఉంది. జలాశయంలో ఆశించిన స్థాయిలో వరద లేదని, ఒక రాష్ట్రానికి తాగునీటి పేరుతో నీరు విడుదల చేస్తే.. కర్ణాటక కూడా నీరు అడిగే అవకాశం ఉందని నిరాకరిస్తే కన్నీటి కష్టాలు తప్పవు.

అమరావతిలా నంద్యాలలో గ్రాఫిక్స్: అంబటి

నంద్యాల టౌన్: అమరావతి తరహాలో నంద్యాల అభివృద్ధిని సీఎం చంద్రబాబు గ్రాఫిక్స్ చేసి చూపిస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ఆరోపించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నంద్యాల అభివృద్ధిని కోరుకునే శిల్పామోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్ళిన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మూడున్నర ఏళ్ళల్లో చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా : ఎంపీ బుట్టా రేణుకా

నంద్యాలలో మూడున్నర ఏళ్ళుగా చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తున్నారని, ఓట్ల కోసమే చేస్తున్నారని ఎంపీ బుట్టారేణుకా అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లా డుతూ వైసీపీ రాజ్యాంగ విలువలకు కట్టు బడి ఉంద న్నారు. నంద్యాల అసెంబ్లీ స్థానం వైసీపీ దేనని అన్నారు. జిల్లాలో నీరులేక ప్ర జలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే నీటిని అనంత పురానికి తరలిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అభ్యర్ధిని గెలిపించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, భూమా అఖిలప్రియ

నంద్యాల (ఎడ్యుకేషన్): అభి వృద్ధి, సంక్షేమ పథకాలే ఉప ఎన్నికలో టీడీపీని గెలిపిస్తాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గడివేముల మాజీ ఎంపీపీ, మంచాలకట్ట సర్పంచ్ మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం నంద్యాల లోని 24వ వార్డులో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంద్యా లలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల విస్తరణ, చామకాల్వ, కుందూనది విస్త రణ, పూడికతీత పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. మంత్రి అఖిలప్రియ మాట్లా డుతూ శిల్పాకు నంద్యాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యం లేదన్నారు. వార్డు ప్రచారంలో దేవనగర్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘాల నాయకులు, కార్యకర్తలు, వీసీ కాలనీకి చెందిన యువకులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఆర్‌టీసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు తోట త్రిమూర్తులు, రాధాకృష్ణ, కౌన్సిలర్లు దిలీప్‌కుమార్, మాజీ కౌన్సిలర్ దస్తగిరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్‌రెడ్డి

క్షమాపణ చెప్పి అడుగు పెట్టాలి

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్



మాట్లాడుతున్న అధికార ప్రతినిధి డొక్కా మాణిక్యవరప్రసాద్

నంద్యాల: ఉప ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేసిన వైఎస్ జగన్ ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పిన తరువాతనే నంద్యాలలో అడుగు పెట్టాలని టీడీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ డిమాండ్ చేశారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డొక్కా మాట్లాడారు. అభివృద్ధి ఎజెండాగా సీఎం చంద్రబాబు 24 గంటలు పని చేస్తున్నారని అన్నారు. నిర్మాణాత్మక సూచనలు చేయాల్సిన ప్రతిపక్ష నేత అభివృద్ధి నిరోధకుడిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జగన్ నంద్యాలలో అడుగుపెడితే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రజానీకమంతా జగన్ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న వందల కోట్ల అభివృద్ధి పనులను అడ్డుకునేందుకే జగన్ వస్తున్నాడని ఆరోపించారు. పార్టీని నడపలేని దుస్థితిలో జగన్ ప్రశాంత్‌కిషోర్‌ను సలహాదారుడిగా తెచ్చుకున్నారని, ఇక రాష్ట్రాన్ని ఏం పాలించగలరని ప్రశ్నించారు. సమావేశంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ పరిశీలకుడు ఎన్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ పోటీ అనైతికం: కాల్వ

నంద్యాల: ఉపఎన్నికలో వైసీపీ బరిలో నిలవడం అనైతికమని సంచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు. నంది గ్రూపు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులతో మంగళవారం ఆత్మీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రాష్ట్రంలో ఏ శాసన సభ్యుడు చనిపోయినా వారి కుటుంబానికే ఏకగ్రీవంగా పదవి ఇచ్చే సంప్రదాయం ఉందన్నారు. కేవలం 18 నెలల పదవి కోసం నంద్యాలలో వైసీపీ సాంప్రదానికి విరుద్ధంగా పోటీకి దిగిందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాము చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడటం శిల్పా మోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. 13 వేల ఇళ్ళ నిర్మాణం, అమృత్ పథకం, రోడ్ల విస్తరణ, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, కుందూ, చామకాల్వల్లో పూడికతీత పనులు ఇలా అభివృద్ధి మొత్తం రెండు నెలల్లో పూర్తి అవుతాయని, చిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమన్నారు. ఎంపీ ఎస్పీవైరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషికి, టీడీపీకి సమిష్టిగా చేయూతనందించేందుకు సంస్థ ఉద్యోగులు, బంధువులందరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సజ్జల శ్రీధర్‌రెడ్డి, సజ్జల సుజల, నంది గ్రూప్ సంస్థల డైరెక్టర్లు సురేష్‌కుమార్, అరవిందరాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

నంద్యాలకు శిల్పా ఏం చేశారు..?

మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి

నంద్యాల: నంద్యాల అభివృద్ధికి శిల్పా ఏం చేశారో చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ రావు పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర ప్రచార కార్యాల యంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలో శిల్పా మోహన్‌రెడ్డికి సీటు ఇచ్చి దళిత, బడుగు, బలహీన వర్గాల వ్యతిరేక పార్టీగా వైసీపీ ముద్ర వేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల అభివృద్ధికి కృషి చేయక పోగా దళితుల భూములను స్వాధీనం చేసు కున్నారని, అట్టడుగు వర్గాలను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. చంద్రబాబును జగన్ ఢీ కొట్టలేక కాల్చేస్తాం, చంపేస్తామని నిర్మూలనా వాదాన్ని భుజానికెత్తుకున్నారని విమర్శించారు. నాయకత్వ లక్షణాలు లేకనే ప్రశాంత్ కిషోర్‌ను సలహాల కోసం తెప్పించుకున్నారని అన్నారు. జగన్, రోజా దిగజా రుడు రాజకీయాలను ప్రజలు హర్షించరని అన్నారు. బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతూ వివాదా స్పదుడిగా ఎంతో మందిపై అక్రమ కేసులు, రౌడీషీట్లు నమోదు చేయించిన శిల్పాకు నంద్యాల ప్రజలు ఓట్లు వేసే పరిస్థితిలో లేరని అన్నారు. నందమూరి నగర్, వైఎస్ నగర్‌లో శిల్పా సోదరులు రూ. కోట్ల విలువ చేసే ఆస్తులను ఆక్రమించారన్నారు. ఉప ఎన్నికలో వైసీపీకి ఓటమి తప్పదని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపోగు ప్రభాకర్ అన్నారు.


మాట్లాడుతున్న జూపూడి,మారెప్ప

- సేద్యం దెబ్బతిని నగరానికి..
- పారిశుధ్య పనులూ చేస్తున్న దైన్యం
- వారానికి మూడు రోజులైనా దొరకని పని
- మంది పెరగడంతో కూలి రేట్లు తగ్గించిన మేస్త్రీలు

అన్నదాత.. అడ్డాకూలీ



కర్నూలు (న్యూసిటీ): చెమట చిందించి శ్రమించడమే వారికి తెలుసు. కాలం కలిసొచ్చి.. నాలుగు చినుకులు రాలితే మట్టిలో బంగారం పండించగలరు. పచ్చని పల్లెల్లో.. సేద్యపు పనుల్లో తీరిక లేకుండా గడపాల్సిన సమయంలో.. నాలుగు రోడ్ల కూడలిలో నిలబడి ఎవ్వరో ఒకరు ఈ పూటకు పని ఇవ్వకపోరా.. పెళ్లాం బిడ్డలకు ఒక్కపూట అన్నం పెట్టకపోమా అని ఎదురుచూస్తున్నారు. బైకులు,కార్లలో వచ్చేవారివైపు ఆశగా చూస్తూ.. 'కూలీ..సార్..'అని పలకరించి పని అడుగుతున్నారు. పొట్టకూటి కోసం అడ్డాకూలీలుగా మారిన అన్నదాతల దుస్థితి చూసినవారికి కళ్లలో గిర్రున నీళ్లు తిరుగుతున్నాయి.

పనిదొరకడం కష్టమే..

60 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలు, చిన్నచిన్న పట్టణాల నుంచి కర్నూలు నగరా నికి రైతులు క్యూ కడుతున్నారు. సుమారు 600 మంది కూలీలు ప్రతి రోజూ పనులు వెదుక్కునేందుకు వస్తున్నారు. పనిదొరికితే..ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి సంతృప్తిగా వెళ్లుతున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు పూటగడవడం కష్టమైంది.రోజూ రూ.30 నుంచి రూ.50 ఆటో చార్జీలు చెల్లించి నగరానికి వస్తున్నారు.కానీ వారంలో రెండుమూడు రోజుల కంటే పనులు దొరకడం లేదు. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు, బళ్లారి చౌరస్తా, శరీన్‌నగర్ రిజిస్ట్రారు కార్యాలయం, పాతనగరంలోని గడియారం ఆసుపత్రి, బిర్ల గడ్డా ప్రాంతాలు దినసరి కూలీల అడ్డాలుగా మారాయి. ఉదయం 8.30 గంటలకే సమీపంలోని గ్రామాల నుంచి ఆడ, మగ కూలీలు ఇక్కడికి చేరుకుంటు న్నారు. డిమాండ్ కంటే అధికంగా కూలీలు కనిపిస్తుండటంలోపనులు కల్పించేవారు రేట్లు భారీగా తగ్గించారు. దీంతో ఖర్చులు పోనూ ఇంటికి వందో యాభయ్యో పట్టుకువెళ్లడమూ కష్టమౌతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కూలీలకోసం వచ్చే మేస్త్రీల చుట్టూ గుమిగూడి పనికల్పించాలని వేడుకుంటున్నా రు. పారిశుధ్య పనులు సహా.. ఏ పని ఇచ్చినా చేస్తున్నారు.


చార్జీలూ గిట్టుబాటు కావడం లేదు..

ఒక్క రోజు పని దొరికితే రూ.200 నుంచి రూ.250 కూలి వస్తుందని ఆశ. ఇందులో 30 శాతం చార్జీలకు వెచ్చించాల్సిందే. క్రిష్ణగిరి, వెల్దుర్తి, కోడుమూరు, డోన్, చెరుకులపాడు, ఉలిందకొండ తదితర ప్రాంతాల నుంచి కూలీలు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఒక్క కోడుమూరు నుంచి తప్ప మిగతా వారికి రైలు సౌకర్యం ఉండటంలో ఊరట లభిస్తోంది. అయితే రైలు దొరక్కపోతే బస్సులు, ఆటోలను ఆశ్రయించాల్సిందే. తీరా వచ్చాక పనులు దొరకక పోతే వెంట తెచ్చుకున్న సద్ది మూటను తినేసి నిరాశగా వెనుదిరగాల్సిందే. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే తమ పరిస్థితి మరింత దారుణంగా తయారౌతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. నగరంలో అధికంగా భవన నిర్మాణ పనులు ఉంటాయి. అయితే ఇసుక కొరత, గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంలో ఆ పనులూ తగ్గిపోయాయి.



ఆర్ఎస్ రోడ్డులో పనుల కోసం వేచి ఉన్న అడ్డకూలీలు


రెండెకరాల పొలం ఉన్నా కూలీనే..



నాకు రెండెకరాల పొలం ఉంది. పత్తి వేశాను. వానలేక పంటలు వాడుపట్టాయి. వానకురుస్తుందనే ఆశ లేవు. విత్తనం, మందుల కోసం అప్పులు చేశాం.మరోమారు పంట వేసేం దుకు అప్పులు దొరకడం లేదు. కటుంబాన్ని పోషించుకోవడానికి పనులకు వచ్చా ను. ఇక్కడ కూడా కష్టాలు తప్పడం లేదు. పనులు దొరక డం లేదు.

- నాగరాజు, అమకతాడు రైతు, కృష్ణగిరి మండలం

వారంలో రెండురోజులే పనులు



వారంలో రెండు రోజులు కూడా పనులుదొరకడం కష్టంగా ఉంది. మాది చెరుకులపాడు. రానుపోను 80 కిలోమీటర్ల దూరం ఉంటుంది. నా భార్య ఊర్లోనే పనులకు వెళు తుంది. ఐదు సంవత్సరాల నుంచి పనికోసం నగ రానికి వస్తున్నా. ఇలాంటి పరిస్థితి నలభై సంవత్సరాల జీవితంలో చూడలేదు. పంటలు వేశాం. వర్షాలు లేక మొలకెత్తలేదు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ ఖర్చులకు కూలి పనులు వెతుక్కోవా ల్సిందే. కర్నూలులో కూడా పనులు దొరకడం లేదు. పది మంది చేసే పనికి వందమంది వస్తామని పోటీ పడుతున్నారు. దీంతో కూలిరేట్లు తగ్గించి పనులకు తీసుకెళ్తున్నారు. **- రామక్రిష్ణ(రైతు), చెరుకులపాడు**

ఆటో చార్జీల కూడా రావడం లేదు



మాది వెల్దుర్తి. మా ఊరు నుంచి 30 మంది దాకా ఆటోలో కూలి పనికి వస్తాం. రానుపోనూ చార్జీలు రూ. 30 ఆటో డ్రైవర్‌కు ఇస్తాం. ఒక ఎకరా పొలం ఉంది. పత్తి వేశాను. వర్షాలు లేక ఎండిపోయింది.కుటుంబ పోషణ కోసం నగరానికి వస్తే పనులు దొరకడం లేదు. ఇంటి సరుకులు కొనేందుకూ ఇబ్బందిగా ఉంది. మా గోడు వినేది ఎవ్వరూ..? మమ్మల్ని పట్టించుకునే నాథుడు ఎవ్వరు..?

- సువార్తమ్మ, కూలీ, వెల్దుర్తి

ఊర్లో పనులు లేవు



వ ర్షా ల్లేక ఊర్లో పనులు లేవు. ఒక వేళ ఉంటే ఊర్లోనే పనులకు వెళ్లి కలో గంజో తాగి బతికేవాళ్లం. పనుల కోసం ఎదురు చూస్తున్నాం. ఊరి దాటి వచ్చేస్తున్నాం. ఇంటి దగ్గర పిల్లలను వదిలిరావాలంటే భయంగా ఉంటోంది. చిన్న, సన్నకారు రైతులు కూడా నగరానికి వస్తున్నారు. ఇక్కడ పనులు లేక నిరాశతో వెనుదిరిగి వెళ్తన్నాం. మేస్త్రీలకు కూలీలు అంటే అలుసు అయింది. ఐదుగురు చేయాల్సిన పనిని ముగ్గురితోనే చేయిస్తున్నారు. కూలి డబ్బుల్లో కోత వేస్తున్నారు. ఇదేమని అడిగితే పని ఇవ్వరు. అందుకే మౌనంగా భరిస్తున్నాం.

- నాగేశ్వరమ్మ, కూలీ, చెరుకులపాడు

కొండగుట్టల్లో సిరుల పంట

- బిందు సేద్యంతో అధిక దిగుబడులు
- అభివృద్ధి పథంలో తండా వాసులు

గడివేముల: ఎర్రమల కొండల్లో ఆధునిక సేద్యం అద్భుత ఫలితాలనిస్తోంది. భూగర్భ జలాలు తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజనులు వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోయేవారు. అరకొర బోరునీటితో పంటలు పండించే ప్రయత్నంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వ్యవసాయంలో నష్టపోయిన పలువురు ఉపాధి కరువై.. పొట్టకూటి కోసం నాటుసారా వండేవారు. కానీ క్రమేణా అక్షరాశ్యత పెరగడం, గిరిజనుల్లో చైతన్యం రావడంతో ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. బొట్టు, బొట్టును ఒడిసిపట్టుకుని అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. గడివేముల మండలం ఎల్‌కే తాండా, వైకే తాండా గ్రామాలు ఎర్రమల కొండల్లో ఉన్నాయి. ఈ ప్రాంత పొలాల్లో రాతిపొరలు ఎక్కువ. భగిరథ ప్రయత్నం చేస్తేగానీ భూగర్భ జలాలను పైకితేలేని పరిస్థితి. నీటి లభ్యత కూడా తక్కువ. రైతులు కాలువల ద్వారా నీరు పారించి పంటలు పండించేవారు. దీంతో మొక్కలకు నీరు సరిపోక పంటలు దెబ్బతినేవి. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందిస్తున్న డ్రిప్‌ను సద్వినియోగం చేసుకుని ఆధునిక సేద్యంవైపు అడుగులు వేశారు.



ఏపుగా పెరిగిన చిక్కుడు మొక్కలు



డ్రిప్ పైపుల ద్వారా మొక్కలను నీరు అందిస్తున్న రైతు

అధిక దిగుబడులు: ఎల్‌కే తండాలో 340 మంది రైతులు ఉన్నారు. వ్యవసాయ భూమి 1100 ఎకరాలు ఉంది. బోర్లలో రెండించుల నీళ్ళు కూడా లభ్యం కావు. దీంతో భూగర్భ జలాలపై ఆధారపడి సుమారు 500 ఎకరాలలో కంది, పత్తి, జొన్న పంటలను వేసేవారు. ఈ పంటలకు కాలువల ద్వారా నీరు అందించేవారు. నీర సరిపడని కారణంగా ఒకోసారి పెట్టుబడి కూడా నష్టపోయేవారు. ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.35 వేల వరకు ఏటా నష్టం వాటిల్లేది. ఎల్‌కే తండాలో ప్రస్తుతం 90 మంది రైతులు బిందు సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నారు. గతంలో రెండు ఎకరాలకు సరిపోయే నీటితో ఇప్పుడు నాలుగు ఎకరాలు పండిస్తున్నారు. సాగు విస్తీర్ణం మరో 300 ఎకరాలు పెరిగింది. చిక్కుడు, మిర్చి, మొక్కజొన్న, టమోటా వంటి లాభసాటి పంటలను సాగు చేస్తున్నారు. పంటలకు వేయాల్సిన ద్రవరూప, పొడి మందులను ఈ డ్రిప్ పైపుల ద్వారా మొక్కలకు నేరుగా పంపుతున్నారు. ఎరువులు, మందులు వృథా కాకుండా నేరుగా మొక్కలకు అందేలా చూస్తున్నారు. నీరు సద్వినియోగం అవ్వడంతో పాటు పెట్టుబడి తగ్గింది. ఎరువులు, నీరు నేరుగా మొక్కలకు చేరడంతో మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడులను ఇస్తున్నాయి. పంట దిగుబడులను నంద్యాల, కర్నూలు, సత్రం మార్కెట్లకు తరలిస్తున్నారు. ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల ఆదాయాన్ని పొందుతున్నారు.

నీరు ఆదా అవుతోంది

కాలువల ద్వారా నీల్లు పారించడం వల్ల పంట కీలక దశల్లో ఉన్నప్పుడు నీరు చాలక ఇబ్బంది పడ్డాను. ప్రస్తుతం డ్రిప్ వాడుతున్నాను. దీంతో గతంలో రెండు ఎకరాలకు సరిపడని నీటిని నాలుగు ఎకరాలకు వినియోగిస్తున్నాను. మంచి దిగుబడి సాధిస్తున్నాను.

- నామ నాయక్, రైతు

అధిక దిగుబడి వస్తోంది..

డ్రిప్ పరికరాల వల్ల నేరుగా మొక్కకు నీరు అందుతోంది. ద్రవరూప మందులను, పొడి మందులను నేరుగా మొక్కలకు అందించవచ్చు. దీంతో మొక్కలు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడులు వస్తున్నాయి.

- సుంకన్న నాయక్

విలక్షణ తీర్పులు



నంద్యాల
ఏరియల్ వ్యూ

- నాలుగుసార్లు స్వతంత్రుల విజయం
- ఎవ్వరికీ దక్కని హ్యాట్రిక్
- పార్టీలు ఏవైనా.. వ్యక్తికే ప్రాధాన్యం
- ఇది నంద్యాల ఓటరు తీరు

నంద్యాల: జిల్లాలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం విలక్షణ తీర్పులు ఇస్తోంది. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు కాకుండా వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారు ఓటర్లు. 1952 నుంచి 2014 వరకు 15 సార్లు జరిగిన ఎన్నికల్లో నలుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలవడం ఇందుకు నిదర్శనం.

నవనందుల కూడలి..

నల్లమల అటవీ ప్రాంత సమీపంలో నవ నందుల కూడలిగా ప్రసిద్ధికెక్కిన నంద్యాల నియోజకవర్గం సంచలన రాజకీయాలకు వేదిక. నంద్యాల పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు జాతీయ స్థాయి నేతలు ఆసక్తి చూపుతారు. 2009 ఎన్నికల ముందు వరకూ నంద్యాల అసెంబ్లీ పరిధిలో ని బండిఆత్మకూరు, మహానంది మండలాలు, నంద్యాల పట్టణం ఉం డేవి. నియోజకవార్గల పునర్విభజన లో బండిఆత్మకూరు, మహానందిలోని ఆరు నందులు శ్రీశైలం నియోజకవర్గం లో చేరాయి. దీంతో పట్టణంలోని ప్రథమనంది, సోమనంది. బ్రహ్మనందీ శ్వర క్షేత్రాలు మాత్రమే ప్రస్తుతం ని యోజకవర్గంలో ఉన్నాయి. ఆళ్ళగడ్డ పరిధిలోని గోస్పాడు మండలాన్ని నంద్యాల లో కలిపారు.

పార్టీలు కాదు.. వ్యక్తులే ముఖ్యం..

నంద్యాల రాజకీయాల్లో పార్టీలకు ప్రాముఖ్యత లేకుండా, వ్యక్తిత్వానికే ప్రజలు పెద్దపీత వేసి అందలం ఎక్కిస్తున్నారు. 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదు. అయితే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గోపవరం రామిరెడ్డిని స్వతంత్ర అభ్యర్థి మల్లు సుబ్బారెడ్డి ఓడించారు. 1955లో సీన్ రివర్స్ అయింది. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మల్లు సుబ్బారెడ్డిపై స్వతంత్ర అభ్యర్థి గోపవరం రామి రెడ్డి గెలుపొందారు. 1962లో మరో సారి మల్లు సుబ్బారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. కోట్ల విజయ భాస్కరరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహిత కుటుంబమైన బొజ్జా వెంకటరెడ్డి 1972లో స్వతంత్ర అభ్యర్థిగా, 78లో జనతాపార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్‌కు దూరంగా ఉండి గెలిచారు. 1972లో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నబీసాహెబ్‌పై స్వతంత్ర అభ్యర్థి బొజ్జా వెంకటరెడ్డి గెలుపొందారు. 1978లో తిరిగి నబీసాహెబ్‌పై జనతా అభ్యర్థిగా బొజ్జా వెంకటరెడ్డి గెలుపొందారు.



మల్లు సుబ్బారెడ్డి



గోపవరం రామిరెడ్డి



బొజ్జా వెంకటరెడ్డి

ఎక్కువ సార్లు గెలిచిన నేతలు

నంద్యాల శాసన సభ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మల్లు సుబ్బారెడ్డి రెండు సార్లు ఎన్నికయ్యారు. స్వతంత్ర, జనతా అభ్యర్థిగా బొజ్జా వెంకటరెడ్డి రెండుసార్లు ఎన్నికయ్యారు. టీడీపీ అభ్యర్థిగా ఎన్ఎండీ ఫరూక్ మూడు సార్లు ఎన్నికయ్యారు. శిల్పా మోహన్‌రెడ్డి రెండు సార్లు గెలిచారు.

ఇద్దరికి మంత్రి పదవులు

నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు కేవలం ఇద్దరు నేతలకు మాత్రమే మంత్రి పదవులు దక్కాయి. 1985 ఎన్నికల్లో తొలిసారిగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఎన్ఎండీ ఫరూక్‌కు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు క్యాబినెట్‌లో చేర్చుకున్నారు. చెక్కర శాఖను ఆయనకు కేటాయించా రు. 1994, 99 ఎన్నికల్లోనూ గెలిచిన ఫరూక్‌కు శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా, రాష్ట్ర పురపాలక శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో నంద్యాల నుంచి రెండోసారి ఎన్నికైన శిల్పా మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో చోటు దక్కింది. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు.

ఒక్కరికీ దక్కని హ్యాట్రీక్

నంద్యాల అసెంబ్లీ స్థానం నుంచి ఇప్పటి వరకు ఒక్కరు కూడా మూడుసార్లు వరుసగా గెలిచిన ఘనత దక్కించుకోలేక పోయారు. ఇప్పటి వరకు వరుసగా మల్లు సుబ్బారెడ్డి రెండు సార్లు, బొజ్జా వెంకటరెడ్డి రెండుసార్లు గెలిచారు. ఎన్ఎండీ ఫరూక్ 1985లో మొదటి సారి ఎన్నికల్లో విజయం సాధించి, 1989లో ఓడిపోయారు. 1994, 1999 ఎన్నికల్లో విజయం సాధించారు. ఫరూక్ మూడు సార్లు విజయం సాధించినప్పటికీ హ్యాట్రిక్ మాత్రం మిస్సయ్యారు.

శిల్పా మోహన్‌రెడ్డి 2004, 2009లో విజయం సాధించారు. మూడోసారి 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి చేతిలో ఓడిపోవడంతో హ్యాట్రిక్ చాన్స్ మిస్సయ్యారు.

మళ్లీ.. వస్తున్నారు..!

- నేటి నుంచి జగన్ రోడ్ షో ● 19 నుంచి సీఎం చంద్రబాబు
- అగ్రనేతల పర్యటనలపై ఉత్కంఠ ● నంద్యాలలో మరింత పెరిగిన హీట్



ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్ (ఫైల్)



మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు (ఫైల్)

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో కీలక ఘట్టం ముగిసింది. నామినేషన్ల పరిశీలనలో ముగియడంతో ఇక ప్రధాన పార్టీలు రెండూ పూర్తిస్థాయి ప్రచార బరిలో దిగేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే వైసీపీ, టీడీపీ కీలకనేతలు నంద్యాలలో మకాం వేసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నోటిఫికేషన్‌కు ముందు సీఎం, తరువాత ప్రతిపక్ష నాయకుడు వచ్చివెళ్లారు. ఇప్పుడు మరోమారు ఇద్దరు అగ్రనేతలు నంద్యాలకు వస్తున్నారు. వైఎస్ జగన్ బుధవారం నుంచి రోడ్ షోలు నిర్వహిస్తారని వైసీపీ ప్రకటించింది. నాలుగు రోజుల రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఈ నెల 19 నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజులపాటు ప్రచారం నిర్వహిస్తారని తెలుస్తోంది. దీంతో హీట్ మరింత పెరిగింది.

నంద్యాల.. మాహిష్మతి..

నోటిఫికేషన్‌కు ముందే రెండు పార్టీల రాష్ట్ర నాయకులు ఇక్కడ తిష్ట వేశారు. వ్యూహ ప్రతివ్యూహాలు, అస్త్ర శస్త్రాలు ఎక్కు పెడుతున్నారు. ఉప ఎన్నికల వాతావరణం బాహుబలి సినిమాను తలపిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నవ్యాంధ్ర ప్రభుత్వం కొలువుదీరిన మూడేళ్ల తర్వాత వచ్చిన తొలి ఎన్నికలివి. 2019 ఎన్నికలకు మిగిలిన గడువు ఏడాదిన్నర మాత్రమే. ఇప్పటికే ప్రధాన పార్టీలు సాధారణ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. వైసీపీ ఓ అడుగు ముందుకు వేసి ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ (పీకే)ను నియమించుకుని పని ప్రారంభించింది. ఇలాంటి కీలక సమయంలో నంద్యాల ఉప ఎన్నిక రావడం.. ఓటర్లు ఇచ్చే తీర్పు రాబోయే ఎన్నికలపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతుండటంతో అధికార, ప్రతిపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఓటర్లను మెప్పించేందుకు, విజయం సాధించేందుకు రెండు పార్టీలూ తమ అధినేతలను ప్రచార రంగంలో దింపాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పాలనానుభవం, అమరావతి నిర్మాణం, నంద్యాలలో రూ.1400 కోట్ల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అధికారపార్టీ ప్రచారాస్త్రాలుగా వాడుతోంది. అధికార పార్టీ వైఫల్యాలు, నవరత్నాలతో వైసీపీ ప్రతిదాడికి దిగింది.

19 నుంచి సీఎం పర్యటన

ఉప ఎన్నికల షెడ్యూల్ రాక ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నెల రోజుల్లో రెండుసార్లు నంద్యాలకు వచ్చారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సైతం పర్యటించారు. దాదాపు రూ.1400 కోట్లతో రోడ్ల విస్తరణ, తాగునీటి పైప్‌లైన్, 13 వేల ఇళ్ల నిర్మాణాలు, కుందూ, చామకాల్వలలో పూడికతీత, ఆధునీకరణ తదితర పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఎన్నికల షెడ్యూలు వచ్చాక డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎంపీలు ఎస్పీవై రెడ్డి, టీజీ వెంకటేశ్ తదితరులు ఇక్కడే ఉంటూ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈనెల 19 నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రోడ్‌షో నిర్వహిస్తారు. అయితే సీఎం పర్యటన అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఎన్నికల నేపథ్యంలో సీఎం చంద్రబాబు రోడ్‌షో తప్పక ఉంటుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

నేటి నుంచి జగన్ ప్రచారం

వైసీపీ అధినేత జగన్ ఈనెల 3న నంద్యాలలో ఎన్నికల బహిరంగ సభలో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదు.. అంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై తీవ్ర విమర్శలు రావడం, ఎన్నికల అధికారులు జగన్‌కు నోటీసులు ఇవ్వడం, రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆందోళనలు నిర్వహించడం హీట్‌ను తారాస్థాయికి పెంచాయి. ఎన్నికల్లో జగన్ వ్యాఖ్యలు నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని భావించి, బయట పడేందుకు వైసీపీ నేతలు ఎన్నో ఎత్తులు వేస్తున్నారు. 9వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నంద్యాలలోనే ఉంది. ప్రచారంలో పాల్గొంటానని ఆ సభలో జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే బుధవారం నుంచి నంద్యాల నియోజకవర్గంలో జగన్ ప్రచార పర్యటనకు ఆ పార్టీ ఏర్పాట్లు చేసింది. తొలి నాలుగు రోజులు ఎక్క డెక్కడ పర్యటిస్తారో షెడ్యూలును సైతం విడుదల చేసింది. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, ఎమ్మెల్యే రోజా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, కడప, రాజంపేట ఎంపీలు మిథున్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, అనంతపురం మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు నంద్యాలలో మకాం వేసి ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా జగన్ ప్రచారానికి రానున్నారు.

ఓ పక్క ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తూ.. మరో పక్క 2019లో తాము అధికారంలోకి వస్తే నవరత్నాలు అంటూ ఓటర్ల వద్దకు వెళుతున్నారు. ఇప్పుడు ఇద్దరు అగ్రనేతలు నంద్యాల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనడం ఉత్కంఠ రేపుతోంది.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ----------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంధొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంధొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చసరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

			25) 1	34) 3	43) 3
1) 4	9) 3	17) 2	26) 1	35) 1	44) 1
2) 3	10) 3	18) 2	27) 3	36) 2	45) 3
3) 1	11) 2	19) 1	28) 2	37) 3	46) 3
4) 4	12) 3	20) 3	29) 2	38) 3	47) 2
5) 1	13) 2	21) 3	30) 1	39) 3	48) 2
6) 3	14) 2	22) 4	31) 2	40) 3	49) 1
7) 2	15) 2	23) 4	32) 4	41) 1	50) 3
8) 3	16) 1	24) 4	33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

'13న చాగలమ్మ రజతోత్సవం'

చాగలమర్రి: మండల కేంద్రంలోని కర్నూలు-కడప సరిహద్దు సమీపంలో వెలసిన చాగలమ్మ గ్రామ దేవత రజతోత్సవం ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు నర్సిరెడ్డి, రామరాజు మంగళవారం తెలిపారు. చాగలమ్మ గ్రామ దేవత విగ్రహాన్ని పతిష్ఠించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ దేవతకు శాంతి హోమం, కలశ స్థాపన, నవగ్రహ హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తామని వారు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధిని మరిచిన మంత్రి

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుల్లయ్య



శిరివెళ్ల: మంత్రి అఖిలప్రియ ఆళ్లగడ్డ అభివృద్ధిని మరిచారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుల్లయ్య ఆరోపించారు. శిరివెళ్లలో మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గానికి ఉప ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి భూటకపు అభివృద్ధిని చూపుతోందని విమర్శించారు. ఆళ్లగడ్డ నుంచి ప్రాతినిధ్యం వహించిన భూమా అఖిలప్రియ ప్రభుత్వం నుంచి నంద్యాలకు మాత్రమే నిధులను రప్పించుకొని పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో సమస్యలు వెల్లువలా ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులను సమీకరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సత్తా చాటుతారన్నారు. ఉప ఎన్నికల గెలుపు కోసం కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి, ఉపాధ్యక్షుడు తులసీరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిల నేతృత్వంలో నేటి నుంచి అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్ తరపున ప్రచార పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జి పుల్లయ్య తెలిపారు.

'తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

ఉయ్యాలవాడ: పత్తి పంటకు సోకే తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం తుడుములదిన్నె, మాయలూరు గ్రామాల్లో సందర్శించారు. గ్రామంలోని రైతులు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 30 నుంచి 45 రోజుల పత్తి పంటకు ఆకు తినే పురుగు సోకే ప్రమాదం ఉందన్నారు. దీని నివారణ కోసం ట్రైక్లోర్ ఫైరపాస్ లేదా క్లోరో ఫైరపాస్ మందులను వాడాలని సూచించారు. దీనిని ఒక లీటర్ నీటిలో ఒక ఎంఎల్ చొప్పున ద్రావణాన్ని కలిపి పంటలపై పిచికారి చేయాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో వరికి బదులుగా ఆరుతడి పంటపై రైతులు మొగ్గు చూపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు శివ, ఇందూ, జిలాన్ పాల్గొన్నారు.

'ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం'

ఆళ్లగడ్డ: ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఎం నాయకుడు లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం మండలానికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయకున్నా మొదటి స్థానంలో ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఆళ్లగడ్డ మండలానికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

వాహనాల తనిఖీ ముమ్మరం



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని మాయలూరు-జమ్ములమడుగు ఆర్‌అండ్‌బీ రహదారిలో మంగళవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. నంద్యాల ఉప ఎన్నిక వాహనాలు తనిఖీ చేశామని ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. తనిఖీల్లో 15 కేసులు నమోదు చేశామని తెలిపారు. వీరి నుంచి రూ.2 వేలు జరిమాన విధించామని ఎస్‌ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం'



ఎం.తండాలో విద్యార్థులకు టీకాలు



క్రిష్టిపాడులో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

దొర్నిపాడు: చిన్నారులు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించుకోవటం వల్ల వ్యాధులు దరి చేరవని వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. క్రిష్టిపాడు గ్రామంలో మంగళవారం వైద్యాధికారి సంధ్యారాణి ఆధ్వర్యంలో చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 205 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు రుబెల్లా, మిజిల్స్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, ఓబులేసు, సిబ్బంది మాణిక్యమ్మ, ప్రభావతి, స్వప్న, పరిమళ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

మండలంలోని ఎం.తండా గ్రామంలో విద్యార్థులకు రుబెల్లా టీకాలను వైద్య సిబ్బంది వేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను వేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. చిన్నారులందరికీ ఈ టీకాలను వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

● ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ మురళీధర్

ఆళ్లగడ్డ: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ మురళీధర్ సూచించారు. పట్టణంలోని వెలుగు పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సును మంగళవారం పట్టణ ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థినులు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు చట్టాలు ఎంతో ఉపకరిస్తాయని ఆయన అన్నారు. బాగా పాఠశాలలో తల్లిదండ్రులు లేని ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినిలకు రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు.

గొర్రెల కాపరి మృతి కేసులో నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

ఆళ్లగడ్డ: మిట్టపల్లె గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గురువయ్య మృతికి కారకులైన వారిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్‌ఐ రామయ్య తెలిపారు. వారు తమ పొలానికి పందుల బెడద ఉండకూడదని కంచెకు కరెంట్ పెట్టడం వల్ల ఈనెల 1వ తేదిన గొర్రెల కాపరి చనిపోయాడని, ఈ కేసులో నిందితులైన బాల ఓబులేసు, పుల్లయ్య, పాములేటి, మాచర్ల, ప్రతాప్, రాజులను అరెస్టు చేశామని చెప్పారు. కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ ఇచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు. పొలాల కంచెకు కరెంట్ పెట్టడం వలన మనుషులు చనిపోతే పదేళ్ల జైలు శిక్ష పడుతుందని, కరెంట్ పెట్టుకోవద్దని ఎస్‌ఐ రామయ్య సూచించారు.

'బంద్‌ను విజయవంతం చేయండి'

ఆళ్లగడ్డ: గురువారం జరిగే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయుడు, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు. వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మూసి వేసే విధానం విరమించుకోవాలని, విద్యను ప్రైవేటీకరణ చేసే బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల ఫీజుల దోపిడిని నియంత్రించి, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రమాకాంత్, నాయకులు శీను, అశోక్, శ్రీనాథ్, పీడీఎస్‌యూ నాయకులు నయబ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

'సీనియర్ సిటిజన్ల సలహాలు తీసుకోవాలి'

ఆళ్లగడ్డ: విద్యార్థులు, ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్ల సలహాలు తీసుకొని ముందుకు పోవాలని ఏవీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ సూచించారు. పట్టణంలోని ఏవీఆర్ పాఠశాలలో సీనియర్ సిటిజన్ సుబ్బరాజును పాఠశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా మంగళవారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సలహాలు, సూచనలు మార్గదర్శకమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, ఉపాధ్యాయిణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల మండలం

అధికారి	హోదా	నెంబర్
ఇంద్రాణి	తహసీల్దార్	8333988980
సద్గుణబాయి	ఎంపీడీవో	9100971471
శివమల్లేశ్వరప్ప	ఈవోపీఆర్డీ	9866293102
మహబూబ్ బాషా	ఎంఈవో	9963365783
అహ్మద్‌బాషా	హౌసింగ్ ఏఈ	7093931276
విజయ్‌కుమార్	పంచాయతీరాజ్ ఏఈ	8886111472
మధుసూదన్‌రెడ్డి	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122472
ప్రసాద్	ఐకేపీ ఏపీఎం	9177904923
యుగంధర్‌బాబు	సీఐ	9440795541
సుధాకర్‌రెడ్డి	ఎస్‌ఐ	9440795542
అనిల్‌కుమార్	విద్యుత్ ఏఈ	9440813405
శ్రీనివాసులు	పశువైద్యాధికారి	9966903849
అబ్దుల్‌హక్	వ్యవసాయాధికారి	8886613112
సత్యనారాయణరాజు	సీహెచ్‌వో	9030293161

'13 పంచాయతీల్లో ప్రకృతి సంపద కేంద్రాలు'

చాగలమర్రి: 13 గ్రామ పంచాయతీల్లో ప్రకృతి సంపద కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయవద్దని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. చిన్నబోదనం గ్రామంలో రూ.3 లక్షలతో ప్రకృతి సంపద యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని గ్రామాల్లో కేంద్రాల పనులు పూర్తి చేసి ప్రజలకు గ్రామ శుభ్రత కార్యక్రమంపై అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు.

ఒట్టిపోయిన చెరువులు

- ఈ ఏడాది సాగు కష్టమే..
- ఆందోళనలో రైతులు

ఆళ్లగడ్డ: చిన్ననీటి పారుదల శాఖ పరిధిలోని 27 చెరువులు ఒట్టి కుండల్లా ఉన్నాయి. ఈ చెరువుల కింద 12 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువుల్లో నీరు లేక పోవడంతో సాగుపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది ఖరీఫ్ పంటగా వరి పంటను చెరువుల కింద సాగు చేసుకుంటున్న ఆయకట్టు రైతాంగం ఈ ఏడాది వరి పంటను సాగు చేసుకోలేక పోతున్నారు.



ఒట్టిపోయిన పోతురాజు చెరువు

కురవని వర్షాలు

వర్షాకాలంలో కాస్తున్న ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. దీంతో వర్షాలు కురవక పంట పొలాలన్ని ఎడారులను తలపిస్తున్నాయి. ఈ కాలంలో పంటలతో పచ్చగా కళకళలాడాల్సిన గ్రామాలు, పొలాలు వట్టిపోయి ఎడారిని తలపిస్తున్నాయి.

కొనసాగుతున్న నీరు-చెట్టు పథకం

చిన్ననీటి పారుదల శాఖ సబ్ డివిజన్‌లోని 27 చెరువుల్లో నీరు-చెట్టు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ చెరువుల్లో నీటి సామర్థ్యం పెంచేందుకు పూడికతీత పనులు జరుగుతున్నాయి. అయితే వర్షాలు లేక పోవడంతో ఈ ఏడాది చెరువుల్లో చుక్క నీరు కూడా లేక ఒట్టికుండల్లా దర్శనమిస్తున్నాయి.

ఈ ఏడాది ఆయకట్టు పొలాలు బీళ్లే

సబ్ డివిజన్ పరిధిలోని 27 చెరువుల్లో నీరు లేక పోవడంతో 12 వేల ఎకరాల ఆయకట్టు పొలాలు బీళ్లుగా మారే ప్రమాదం ఉంది. వ్యవసాయ సబ్ డివిజన్‌లో జూన్ మినహా జూలై మాసంలో సాధారణ వర్ష పాతం కూడా నమోదు కాలేదు. దీంతో చెరువుల్లో నీరు నిలువలేదు. చెరువులో నీరు నిలువ లేక పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

చెరువుల్లో నీరు లేదు



సబ్ డివిజన్ పరిధిలోని 27 చెరువుల్లో నీరు లేదు. దీంతో నీరు-చెట్టు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని రూ. 2 కోట్లతో చేపడుతున్నాం. వర్షాలు కురవక పోవడంతో చెరువుల్లో నీరు లేక పోవడంతో 12 వేల ఎకరాల ఆయకట్టు పొలాల్లో పంటల సాగు కష్టమేనన్నారు.

- రత్నరాజు, ఎంఐ డీఈఈ

ఈ ఏడాది సాగు లేనట్లే



యాదవాడ చెరువులో చుక్క నీరు లేదు. దీంతో ఈ ఏడాది చెరువు కింద ఉన్న 500 ఎకరాల్లో సాగు లేనట్లే. వర్షాలు కురవక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వరుణ దేవుడు కరుణిస్తే తప్ప చెరువు కింద పంటల సాగు చేయలేం.

- వెంకటరామిరెడ్డి, రైతు, యాదవాడ

భైరవగుండాలలో హోమం

చాగలమర్రి: మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న భైరవ గుండాల వద్ద మంగళవారం తెల్లవారుజామున పూర్ణాహుతి మహోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రగ్రహణం రాత్రి 2 గంటలకు ముగిసిన అనంతరం ఆలయంలో వేద పండితులు సంప్రోక్షణ చేశారు. భైరవీశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం భైరవీశ్వర ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించాలంటూ ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మునయ్య, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఎస్టీలుగా గుర్తించే దాకా పోరాటం

- వీఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాందిన్‌నాయుడు

రుద్రవరం: వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే దాకా పోరాడ తా వ ం ని వీఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాందిన్‌నాయుడు అన్నారు. రుద్రవరంలో మంగళవారం వాల్మీకి సంఘ చైతన్య సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తున్నామన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

13న వాల్మీకి చైతన్య సదస్సు

నంద్యాల పట్టణంలో ఈనెల 13న శోభా లాడ్జి మీటింగ్ హాల్‌లో వాల్మీకుల చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చైతన్య సదస్సుకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడురు గిడ్డయ్య, రాష్ట్ర నాయకులు శేఖర్, మండల నాయకులు సన్న, బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పద్ధతులు పాటించండి: ఏవో

రుద్రవరం: వ్యవసాయంలో నూతన విధానాలను పాటించాలని ఏవో ప్రసాదరావు రైతులకు సూచించారు. టి.లింగందిన్నె గ్రా మంలో మంగళవారం పర్యటించారు. వరి నాట్లు నాటే విధానాలపై కూలీలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ వరి నాట్లు 25 నుంచి 30 రోజుల్లోపు నాటించాలని సూచించారు. 30 నుంచి 40 రోజుల వ్యవధిలో పెంచిన వరి నారును మొనలు తుంచి దగ్గర దగ్గరగా 4 నుంచి 5 మొక్కలు పెట్టి నాటాలని కూలీలకు సూచించారు. అప్పుడే పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన చోట బిల్లు తప్పనిసరిగా పొందాలని సూచించారు. వరి నారు సాగు చేసే పొలంలో ముందస్తు జీలుగ, పిల్లపెసరను పెంచాలని, వాటిని కలియదున్ని వరి నాట్లు వేయాలని సూచించారు. అప్పుడు పచ్చిరొట్టె ఎరువులతో భూమిలో సారవంతం పెరుగుతుందన్నారు.



వరి నాట్లపై మెళకువలు నేర్పిస్తున్న ఏవో ప్రసాదరావు

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	దర్శకుడు
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	40
బంగాళాదుంప	30
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	50
ఉల్లిగడ్డలు	30
చిక్కుడు కాయలు	40
అల్లం	85

508 గృహాలు మంజూరు: డీఈ

చాగలమర్రి: ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద ప్రభుత్వం మండలానికి 508 పక్కా గృహాలు మంజూరు చేసిందని హౌసింగ్ డీఈ సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారుల ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి 97, 2017-18 సంవత్సరానికి 187, 2018-19కి 224 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులుబ్యాంకు ఖాతాకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయాలని సూచించారు. ఉపాధిహామీ పథకం కింద జాబ్‌కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని డీఈ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.95 వేలు, ఉపాధిహామీ పథకం కింద రూ.55 వేలు ఒక్కోక్క గృహానికి అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు, శెట్టివీడు, చింతలచెరువు, పెద్దవంగలి, చక్రవర్తులపల్లె గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న గృహాలను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ మూర్తి, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం సక్రమంగా అందించాలి'

చాగలమర్రి: ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందించాలని ఎంఈవో అనూరాధ ఆదేశించారు. మండలంలోని మల్లేవేముల, గొట్లూరు, కలుగొట్లపల్లె గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కలుగొట్లపల్లె పాఠశాలకు 90 కోడి గుడ్లు, గొట్లూరుకు 100, మల్లేవేములకు 300 కోడి గుడ్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కోడి గుడ్లపై ఉన్న సీళ్లను, ఆకు పచ్చ కలర్‌లను పరిశీలించారు. కలర్‌ల ప్రకారం కోడి గుడ్లను పంపిణీ చేయాలని ఎంఈవో ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే వంట ఏజెన్సీపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఆర్పీ అమీర్‌ఖాన్, ప్రధానోపాధ్యాయులు రమణారావు, రామాంజనేయులు పాల్గొన్నారు.



భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈవో అనూరాధ

ట్యాబ్‌లు పంపిణీ చేశాం: ఎంఈవో

చాగలమర్రి: మండలంలో పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నంద్యాల డివిజన్ స్థాయిలో మంగళవారం ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు ఎంఈవో అనూరాధ తెలిపారు. చాగలమర్రి బాలుర పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారని తెలిపారు. ఈ విద్యార్థులకు పురస్కార అవార్డు కింద రూ.25 వేలు నగదును సీఎం చేతుల మీదుగా తిరుపతిలో ఇటీవల అందజేసినట్లు తెలిపారు.

టెలికాన్ఫరెన్స్ వాయిదా

మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు ఈనెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించాల్సిన టెలికాన్ఫరెన్స్ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంఈవో అనూరాధ తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటక రాశి:(జూన్ 22-జూలై 23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దూదేకుల వర్గానికి సముచిత న్యాయం : కేఈ



సమావేశంలో ప్రసంగిస్తున్న కేఈ కృష్ణమూర్తి

నంద్యాల(ఎడ్యుకేషన్): దూదేకుల కులస్థులకు టీడీపీ అన్ని విధాలా సముచిత న్యాయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాలలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో రాష్ట్ర నూర్‌బాషా, దూదేకుల సంఘం ఆత్మీయ సమావేశానికి డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, ఎమ్మెల్సీ షరీఫ్, ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కేఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ దూదేకులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో టీడీపీకి దూదేకులు మద్దతు తెలపడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి, హనుమంతరావుచౌదరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ హిదయతుల్లా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్, షేక్ సుభాన్, మస్తాన్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు

రాష్ట్ర భూపరిపాలనశాఖ కమిషనర్ అనిల్ చంద్రపునీత

కర్నూలు(కలెక్టరేట్): రాష్ట్ర వ్యాప్తంగా 106 మండలాలలో తహసీల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలకు నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర భూపరిపాలనశాఖ కమిషనర్ అనిల్ చంద్రపునీత తెలిపారు. మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థకు చేరుకున్న తహసీల్దార్ కార్యాలయాల స్థానంలో నూతన భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలోని 9 తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరయ్యాయన్నారు. కొత్తగా ఇళ్ల పట్టాలు ఇచ్చిన జాబితాను పంపాలన్నారు. 22 ఏ కింద పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. వీడి యో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో గంగాధరగౌడ్, వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, ఏవో వెంకటనారాయణ, సెక్షన్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

వైద్యశిరోమణి అవార్డుకు డాక్టర్ లక్కిరెడ్డి ఎంపిక



కర్నూలు(హాస్పిటల్): ఏటా వైద్యులకు అందజేసే వైద్యశిరోమణి ప్రైడ్ ఇండియా అవార్డు 2017కు కర్నూలుకు చెందిన దంతవైద్యుడు లక్కిరెడ్డి అమరసింహారెడ్డి ఎంపికయ్యారు. సంఘమిత్ర కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ ఈనెల 10న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో మాజీ గవర్నర్ రోశయ్య చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఇటీవల నీటిలో ఫ్లోరైడ్ శాతంపై జిల్లాలోని పత్తికొండ, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, గద్వాల జిల్లాలో సర్వే నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి వైద్య శిరోమణి అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందజేయనున్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల షెడ్యూల్ ఖరారు

కర్నూలు(స్పోర్ట్స్): 2017 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (అండర్-19) జిల్లాలో నిర్వహించే క్రీడల నిర్వహణ షెడ్యూల్ ఖరారు చేశారని జిల్లా స్కూల్ గేమ్స్+2 కార్యదర్శి చలపతిరావు తెలిపారు. మంగళవారం ఏపీ రాజధాని అమరావతిలోని ఇబ్రహీం పట్నంలో పాఠశాలల రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సంధ్యారాణి ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడల నిర్వహణపై సమావేశం జరిగింది. ఫెన్సింగ్ టెన్నికాయిట్, సెపక్‌తక్రా, వాలీబాల్ క్రీడలను కర్నూలులో నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కార్యదర్శి తెలిపారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	140	1058	4889
పొద్దుతిరుగుడు	24	2298	2289
వాము	844	3240	9562
ఉల్లి	1899	3240	9562
శనగలు	6	4530	5198
కందులు	2	3358	3560

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	453	3268	5525
వేరుశనగ	101	3611	5048
ఆముదం	7	3728	3882

జిల్లాలో ఆనందలహరి అభ్యసన ప్రారంభం

● పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా బోధన ● ఎస్ఎస్ఏ పీవో రామచంద్రారెడ్డి



ఆనందలహరి అభ్యసన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఎస్ఏ పీవో

కల్లూరు: కర్నూలులోని కస్తూరినగర్ మండల ప్రాథమిక పాఠశాలలో 'ఆనంద లహరి అభ్యసన' అనే సరికొత్త కార్యక్రమాన్ని ఎస్ఎస్ఏ పీవో వై.రామచంద్రారెడ్డి ప్రారంభించారు. మంగళవారం కల్లూరు ఎంఈవో శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి అనంతరం సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆనందలహరి కేంద్రాన్ని ప్రారంభించి, బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 13 జిల్లాలో ఆనందలహరి (ఆల) అభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మన రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధ విద్యాసంస్థ అయిన రిషివేలీ సంస్థ నుంచి ప్రభుత్వం భాగం పంచుకుంటోందన్నారు. కర్నూలు కస్తూరినగర్‌లో ఆనందలహరి అభ్యసన డెమో స్కూల్ ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాల్లో ప్రతి మండలానికి రెండు చొప్పున ప్రాథమిక పాఠశాలలను 'ఆల' కార్యక్రమం కోసం ఎంపిక చేశారన్నారు. ఎంపిక చేసిన పాఠశాలలో 1, 2 తరగతుల్లో కనీసం 20 మంది బాలలుండేలా చూసుకోవాలన్నారు. పిల్లలకు ఇక మీదట పుస్తకాల మోత, బట్టీ చదువులు కాకుండా పలు రకాల యాక్టివిటీ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఇష్టంగా చదువుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిషివేలీ రిసోర్స్ పర్సన్ శేషగిరి, డైట్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, ఏఎంవో హుసేన్, పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ ఫాతిమా, మౌలాలి, హెచ్ఎంలు గోవింద రెడ్డి, సాయిబాబా, ఏఎండీ రఫిక్, మాస్టర్ కోచ్ కైలాసనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్దూ యూనివర్సిటీలో జాతీయ సదస్సు

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక ఉర్దూ యూనివర్సిటీలో ఈనెల 9, 10 తేదీల్లో వర్తమాన, భవిష్యత్తు ఉర్దూ గజల్ అంశంపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్ఏ సత్తార్ సాహెబ్ తెలిపారు. మంగళవారం స్థానిక యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటైన తర్వాత జాతీయ సెమినార్ నిర్వహించడం ఇదే ప్రథమం అన్నారు. ఈ కార్యక్రమానికి ఉర్దూ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కే.ముజఫర్ ఆలీ, ప్రత్యేకాధికారులుగా కర్ణాటక ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ మహ్మద్ నూరుద్దీన్ సయ్యద్, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ఫాతిమా బేగం, మద్రాస్ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ సయ్యద్ సాజిద్ హుసేన్‌తోపాటు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి ప్రొఫెసర్లు, ప్రిన్సిపాళ్లు హాజరవుతారన్నారు. గురవారం జరిగే ముగింపు కార్యక్రమానికి రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.అమర్‌నాథ్, హిమాంగో కుమెపు యూనివర్సిటీ ప్రొఫెసర్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

వెటర్నరీ ఉద్యోగుల సంఘాల కార్యవర్గాల ఎన్నిక

కర్నూలు(అగ్రికల్చర్): పశు సంవర్ధక శాఖ లో గుర్తింపు సంఘాలైన వెటర్నరీ అసిస్టెంట్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ జూనియర్ అండ్ వెటర్నరీ లైఫ్‌స్టాక్ ఆఫీసర్ సంఘాలకు మంగళవారం కర్నూలు నగరంలోని వెటర్నరీ పాలిక్లీనిక్‌లో నూతన కార్యవర్గాల ఎన్నిక జరిగింది. రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మైనేని సాంబశివరావు, జిల్లా చైర్మన్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సంఘానికి అధ్యక్షుడిగా విజయసింహా, సహ అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా భరత్‌కుమార్, విశ్వేశ్వరరావు, ముక్తీయార్, కార్యదర్శిగా వీరేష్, సంయుక్త కార్యదర్శులుగా శంకరయ్య, రేణుక, ట్రెజరర్‌గా మహబూబ్‌బాషాను ఎన్నుకున్నారు. అసిస్టెంట్ సంఘానికి అధ్యక్ష, సహ అధ్యక్షులుగా బజారి, సుధాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జయరాంనాయక్, శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, కార్యదర్శిగా సునీల్‌కుమార్, సంయుక్త కా ర్యదర్శులుగా లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ట్రెజరర్‌గా ప్రతాప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జూనియర్ అండ్ వెటర్నరీ లైఫ్‌స్టాక్ ఆఫీసర్ సంఘానికి అధ్యక్ష, సహధ్యక్షులుగా జగన్ మోహన్‌రెడ్డి, రంగన్న, ఉపాధ్యక్షులుగా మహమ్మద్‌యూసూప్, పద్మజమ్మ, విశ్రాంతమ్మ, కార్యదర్శిగా సులోచన సంయుక్త కార్యదర్శిగా వెంకటమణయ్య, యాకోబ్ ట్రెజరర్‌గా చంద్రయాదవ్ ఎన్నుకున్నారు. వీరు జేడీ సుదర్శన్ కుమార్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

16న కౌశల్ కేంద్ర సెంటర్ ప్రారంభం

కర్నూలు(సీ.క్యాంప్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర సెంటర్‌ను ఆగస్టు 16న ప్రారంభిస్తున్నట్లు రూమన్ టెక్నాలజిస్ సెంటర్ మేనేజర్ మహబూబ్‌బాషా మంగళవారం తెలిపారు. 7 రకాల వృత్తి వైద్య నైపుణ్యాభివృద్ధి కోర్సులను ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వారు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. నగరంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పైన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7382 311931 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, జబ్ హ్యారీ మెట్ సెజల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** నక్షత్రం **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** జబ్ హ్యారీ మెట్ సెజల్, వాసుకి **విక్టరీ:** బాహుబలి 2

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్



బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.



ముద్రాధారణ వేస్తున్న పీఠాధిపతి



అలంకరణలో స్వామి బృందావనం



రాఘవేంద్రస్వామి బృందావనానికి పంచామృతాభిషేకం చేస్తున్న దృశ్యం



అలంకరణలో స్వామి పాలరాతి విగ్రహం



సేవలు చేస్తున్న కనడ హాస్య నటుడు శివరామ్

రాఘవేంద్రా నమోస్తుతే

- వైభవంగా పూర్వారాధన వేడుకలు
- సింహవాహనంపై ఊరేగిన ప్రహ్లాదరాయలు
- ప్రముఖులకు ప్రశస్తి అవార్డుల ప్రదానం

మంత్రాలయం: తుంగాతీరంలో వెలసిన రాఘవుడి క్షేత్రం భక్తిభావంతో పులికించింది. రాఘవేంద్రస్వామి 346వ సప్తఆరాధన మహోత్సవాల్లో భాగంగా మంగళ వారం పూర్వారాధన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో రాఘవుడి మూల బృందావనానికి విశేష పంచాంమృతాభిషేకం నిర్వహించి స్వర్ణ కవచాలు, పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఉత్స వమూర్తులైన ప్రహ్లాదరాయలకు కనకాభిషేకం, పాదపూజ నిర్వహించారు. సంస్థాన పూజల్లో భాగంగా మూలరాముల వారికి విశేష పూజలను పీఠాధిపతి నిర్వహించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ మూర్తైన ప్రహ్లదరాయలను భక్తిగీతాలు, మంగళవాయిద్యాల మధ్య సింహ వాహనంపై ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు.



మఠం ప్రాకారంలో ప్రదక్షిణలు చేస్తున్న కర్ణాటక ఉపలోకాయుక్త న్యాయమూర్తి సుభాష్

మఠంలో ప్రముఖులు

ఉత్సవాలకు కర్ణాటక ఉప లోకాయుక్త న్యాయమూర్తి సుభాష్, కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి ఈశ్వరప్ప, రాయచూరు ఎమ్మెల్యే తిప్పరాజు, కనడ సినీ హాస్యనటుడు శివరామ్ హాజరయ్యారు. వీరికి మఠం అధికారులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. మంచాలమ్మదేవిని, రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి మఠం పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. యోగీంద్ర కళామండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన విదుషీ రమ్య వశిష్ఠ, గుల్బర్గాకు చెందిన ప్రసన్న కోర్డి దాసవాణి నిర్వహించారు.

నేడు మధ్యారాధన

రాఘవేంద్రస్వామి 346వ ఉత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యారాధన వేడుకలను వైభవంగా నిర్వహిస్తారు. టీటీడీ తరపున పట్టు వస్త్రాలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ స్వామికి అందిస్తారు. అనంతరం రాఘవేంద్రస్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రహ్లదరాయల ఉత్సవమూర్తులను గజ, రజత, స్వర్ణ రథాలపై ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగిస్తారు. యోగీంద్ర కళా మండపంలో భరతనాట్యం, సంగీత కచేరి నిర్వహిస్తారు.

రూ.4లక్షలు విరాళం

శ్రీమఠానికి సినీనటుడు రాజ్ కుమార్ ట్రస్టు తరపున రూ.4లక్షల చెక్కును ప్రముఖ సినీ నటుడు పునీత్ రాజ్‌కుమార్ అందజేశారు.

అవార్డులు

వెంకటేష్ అచారి, విశ్వనాథ్ గోపాల్ కృష్ణ శాస్త్రి, గురురాజ శ్రీనివాసరావు, పీఆర్ విఠల్‌కు మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డులను, ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు అందజేశారు. కార్యక్రమంలో పండిత కేసరి రాజాఎస్ గిరిరాజాచార్యులు, అప్త కార్యదర్శి సుయమీంద్రాచార్, ఏవో రొద్దం ప్రభాకర్, ఏఏవో మాదవ శెట్టి, మేనేజరు శ్రీనివారావు, అసిస్టెంట్ మేనేజరు ఐపీ నరసిం హామూర్తి, ద్వారపాలక అనంతస్వామి, డీఎం ఆనంద్‌రావు, విజయేంద్ర ఆచార్, వ్యాసారాజాచార్, బిందుమాదవ్ పాల్గొన్నారు.



విద్యుత్ దీపాలంకరణలో రాఘవేంద్రస్వామి మఠం

ముగిసిన ఉరుసు ఉత్సవాలు





అకట్టుకున్న కవాలీ పోటీలు, పూజలందుకుంటున్న ఖాదరలింగ స్వామి

కౌతాళం: మండల కేంద్రంలోని జగద్గురు ఖాదరలింగ స్వామి 313వ ఉరుసు ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. దర్గా ధర్మకర్త సయ్యద్ సాహెబ్ పీర్ చీస్తి ఆధ్వర్యంలో స్వామి సన్నిధానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కవాలీ పోటీలు భక్తులను అకట్టుకున్నాయి. అనంతరం దర్గా ధర్మకర్త మాట్లాడుతూ అందరి సహకా రంతో ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. దాతల సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

ముగిసిన మహర్షి మహేష్‌యోగి జన్మశతాబ్ది ఉత్సవాలు

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రంలో నిర్వహించిన మహర్షి మహేష్‌యోగి జన్మశతాబ్ది ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. మహేష్‌యోగి ఆశ్రమ ప్రాంగణంలో లోకకల్యాణార్థం నెలరోజులపాటు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా శ్రీశైల మల్లన్నకు అతిరుద్ర యాగాలు, రుద్రాభిషేకాది, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహర్షి మహేష్‌యోగి దేశవ్యాప్తంగా ధ్యానబోధ ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందించారు. ఈనేపథ్యంలో 12 జ్యోతిర్లింగ క్షేత్రాల్లోని మహేష్‌యోగి ఆశ్రమాల్లో ఆయన జన్మశతాబ్ది ఉత్సవాలు జరిపినట్లు శ్రీశైలం ఆశ్రమ నిర్వాహకులు దినేష్ సక్సేనా తెలిపారు. శ్రీశైలం ఆశ్రమంలో నిర్వహించిన జన్మశతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో 60 మంది ఆగమపండితులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.



పూజలు నిర్వహిస్తున్న ఆగమ పండితులు

అన్ని జిల్లాల్లో ఉయ్యాలవాడ నాటక ప్రదర్శన

- నాటక రచయిత పల్లేటి, దర్శకుడు పత్తి ఓబులయ్య



కర్నూలు(కల్చరల్): తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిపై రూపొందించిన నాటకాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రముఖ నాటక రచయిత, నంది పురస్కార గ్రహీత పల్లేటి లక్ష్మీ కులశేఖర్, నాటక దర్శకుడు, నంది పురస్కార గ్రహీత పత్తి ఓబులయ్య తెలిపారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ల అయిన సందర్భంగా ఏడాది పాటు స్వాతంత్ర్య దినోత్సవాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు. స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. బ్రిటీషు వారిపై తొలి తిరుగుబాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రలో నిలిచిపోయారని వారు అన్నారు. ఆయన చరిత్రను 1990లో ఆనాటి ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా వెంగళరెడ్డి పద్య నాటకంగా రాశానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడను తొలి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తిం చిన నేపథ్యంలో ఈ నాటకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శించాలని నిర్ణయించామని తెలిపారు. ఇందుకు బుడ్డా వెంగళరెడ్డి కుమారులు బుడ్డా సోదరులతోపాటు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాబోయే నంది నాటక పోటీల్లోనూ ఈ నాటకం ప్రదర్శిస్తామని అన్నారు. నేడు ఉయ్యాలవాడ జీవిత చరిత్రను సినిమాగా తీస్తూ, చరిత్రను వక్రీకరించే యత్నం చేస్తున్నట్లు తెలిసి ఆవేదన కలిగిందని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయునిపై చిత్రం తీసేముందు స్థానిక చరిత్రకారులు, రచయితలను, నరసింహారెడ్డి వారసులు, బంధువులు, స్థానికులతో మాట్లాడితే మంచి ఫలితం ఉంటుందని అన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి: డీఈ

హాలహర్వి: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలని హౌసింగ్ డీఈ నాగేంద్రుడు అన్నారు. మంగళవారం ఆయన మేదేహాల్, చింతకుంట గ్రామాల్లో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ గృహాలను త్వరగా పూర్తి చేసుకుంటే బిల్లులు సకాలంలో చెల్లిస్తామని చెప్పారు. ఇంకా నిరుపేదలు ఎవరైనా ఉంటే గృహాల మంజూరుకోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

పొంచి ఉన్న ప్రమాదం

చెరువులో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

పట్టించుకోని అధికారులు



మొళగవల్లి చెరువులో నేలవాలిన విద్యుత్ స్తంభం

ఆలూరు రూరల్: చెరువులో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ప్రమాదకరంగా మారాయి. వర్షాలు వస్తే చెరువులో నీరు చేరడం ద్వారా స్తంభాలు నేలవాలడంతో చెరువు అంతటా విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. మండల పరిధిలోని మొళగవల్లి గ్రామంలో ఉన్న చెరువులో విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటిలో రెండు స్తంభాలు నేలకొరిగి ప్రమాదకరంగా మారాయి. వర్షాలు వస్తే చెరువులో నీరు చేరడం ద్వారా నీటి కోసం వెళ్లిన ప్రజలకు, మూగజీవాలకు విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆర్డీవో ఓబులేసుకు విద్యుత్ స్తంభాల విషయమై గ్రామస్థులు మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో మాట్లాడిన ఆర్డీవో వెంటనే స్తంభాలను మార్చాలని ఆదేశించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. మరోవైపు చెరువు పూడికతో నిండిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభాలను మార్చి వేరేచోటకు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాలు మార్చాలి



చెరువులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వేరేచోటకు మార్చాలి. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు. చెరువులో నీరు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించాలి.

- రంగస్వామి, మాజీ సర్పంచ్

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



మా గ్రామ చెరువులో ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వర్షాలు వస్తే నిల్వ ఉన్న నీటికంతా విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆర్డీవోకు కూడా విన్నవించాం. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

- లక్ష్మీనారాయణ, గ్రామస్థుడు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పొదుపు మహిళలకు

స్వయం ఉపాధి కల్పిస్తాం

అశోక్, వెలుగు ఏపీఎం, ఆలూరు



ఆలూరు రూరల్: పొదుపు సంఘాల మహిళలకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పిస్తామని వెలుగు ఏపీఎం అశోక్ అన్నారు.

ప్ర: మండలంలో ఎన్ని పొదుపు గ్రూపులు ఉన్నాయి?

జ: 790 పొదుపు గ్రూపులు, 31 గ్రామైక్య సంఘాలుఉన్నాయి.

ప్ర: బ్యాంక్ లింకేజీ కింద రుణాలు ఎంత ఇచ్చారు?

జ: బ్యాంక్ లింకేజీ కింద పొదుపు సంఘాలకు రూ.10కోట్ల రుణాలు ఇచ్చాం. స్త్రీనిధి కింద రూ.1.28కోట్లు ఇచ్చాం.

ప్ర: రుణ బకాయి ఎంత ఉంది?

జ: ప్రస్తుతం రుణ బకాయిలు లేవు. పాత గ్రూపులకు బకాయి ఉంది. వాటిని రికవరీ చేయిస్తాం.

ప్ర: చంద్రన్న బీమా ద్వారా ఎంత మంది లబ్ధి పొందారు?

జ: చంద్రన్న బీమా పథకం ద్వారా 31 మంది లబ్ధి పొందారు. బీమా పథకంలో 24,500 మందిని సభ్యులుగా నమోదు చేశాం.

ప్ర: కుట్టు మిషన్ ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చారు?

జ: స్త్రీశక్తి భవనంలో కుట్టుమిషన్ ద్వారా 93 మందికి శిక్షణ ఇచ్చాం. అందులో 45 మంది లబ్ధి పొందుతున్నారు. రోజుకు రూ.250 సంపాదిస్తున్నారు.

పంట నష్టపరిహారం కోసం ఆందోళన

ఆలూరు రూరల్: పంట నష్టపరిహారం అందలేదని కరడిగుడ్డెం, నెరణికితండా, పెద్దహోతూరు, తుంబళబీడు తదితర గ్రామాల రైతులు మంగళవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో బళ్లారి - ఆదోని రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, సీఐటీయూ నాయకుడు నారాయణస్వామి, సీపీఐ మండల కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ 2014-15లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం కోసం వ్యవసాయ కార్యాలయానికి, గ్రామీణ బ్యాంక్కు వెళితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. అసలే వర్షాలు కురవక ఈసారి కూడా పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2016 నష్టపరిహారం కూడా మంజూరైనా ఆధార్ లింక్ నెపంతో సక్రమంగా అందించడంలేదన్నారు. ఎస్ఐ ధనుంజయ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చించారు. బ్యాంక్ అధికారులు, వ్యవసాయాధికారులు పరిహారం అందిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అగ్రహారం ఈరన్న, మస్తాన్, సుభాన్ పాల్గొన్నారు.



ఆదోని రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

'విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం అందించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, సత్యనారాయణ అన్నారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎన్నోసార్లు ప్రభుత్వానికి కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. 16వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఆలూరు రూరల్: మండలంలోని మొళగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి సునంద్ మంగళవారం తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. బియ్యం సరిగా లేకపోతే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తిరుమలరావు పాల్గొన్నారు.

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): దేశంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న చైనా వస్తువులను బహిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారి రవికుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంపై యుద్ధానికి కాలుదువ్వుతున్న చైనాకు తగినబుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను విక్రయిస్తున్నారన్నారు. దీనివల్ల ఆదాయానికి గండి పడడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి వాటన్నింటిని దేశంలోకి అనుమతులు ఇవ్వకుండా చూడాలన్నారు. సెల్‌ఫోన్స్, ఇతర రంగ వస్తువుల ప్రచారాలను కూడా నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, వంశి, మోహన్, వీరేష్, రాము, జాఫర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి ఫర్నీచర్ విరాళం

ఆలూరు: ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణులకు, బాలింతలకు కుర్చీలు లేకపోవడంతో నేలపైనే కూర్చుంటున్నారు. ఈ విషయంపై స్పందించిన సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు తనవంతుగా 10 బెంచీలను విరాళంగా అందించారు. ప్రతి నెలలో ఒకసారి పరిశీలనకు వచ్చే గర్భిణులకు, బాలింతలకు ఉచితంగా భోజన సౌకర్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు, ఆస్పత్రులకు, అంగన్‌వాడీ కేంద్రాలకు తనవంతుగా సహాయం అందిస్తానని కమలాకర్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్‌నాయుడును ఆస్పత్రి వైద్యుడు జయకృష్ణ అభినందించారు.



ఫర్నీచర్ అందజేస్తున్న కమలాకర్ నాయుడు

'విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలి'

ఆలూరు రూరల్: మండలంలోని హుళేబీడు ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు మంగన్న, చంద్రశేఖర్, గిర్రప్ప, జయరాజ్ కోరారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ 2వ వార్డులో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో ఈదురు గాలులకు సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్తంభం ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

బెల్టు షాపులపై దాడులు

నగరూరు, హెబ్బటం గ్రామాల్లో 349 మద్యం సీసాలు స్వాధీనం

ఆలూరు: ఆలూరు ఎక్సైజ్ పరిధిలోని నగరూరు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి మంగళవారం విలేఖరులకు తెలిపారు. నగరూరుకు చెందిన నీలకంఠప్ప నుంచి 126 మద్యం సీసాలు, హెబ్బటంకు చెందిన బోయ రంగమ్మ నుంచి 223 సీసాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆదోనిలోని ఓ షాపు నుంచి కొన్నట్లు వాటిలో నాలుగు సీసాలపై హోలోగ్రామ్ లేబుల్స్ ఉన్నాయని, ఏ షాపు నుంచి కొనుగోలు చేశారని తెలుసుకునేందుకు కర్నూలు డిపో మేనేజర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎమ్మిగనూరు మొబైల్ పార్టీ సీఐ రమేష్‌రెడ్డి, ఎస్ఐలు రామాంజనేయులు, మంజుల, సిబ్బంది రామసుబ్బయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



నిందితులను అరెస్టు చేసి చూపుతున్న ఎక్సైజ్ సీఐ మాధవస్వామి

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

ఆలూరు: మండలంలోని హుళేబీడు, ఆలూరుకు చెందిన మల్లన్న, ఉరుకుందప్ప అనే వ్యక్తులను గంజాయి కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ ధనుంజయ్ మంగళవారం తెలిపారు. గంజాయితోతో పాటు రూ.12,130 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట వంటి వాటిపై నిఘా ఉంచామన్నారు. అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.

'మార్కెట్ వేలం పాటలు వాయిదా'

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్ పంచాయతీకి సంబంధించిన దినసరి కూరగాయల మార్కెట్ వేలంపాటలు వాయిదా పడినట్లు గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ పంచాయతీ నిర్వహించిన మద్దతు ధరకు కాంట్రాక్టర్లు పలకకపోవడంతో వాయిదా వేసినట్లు కార్యదర్శి తెలిపారు. కాంట్రాక్టర్లు తలారి కిష్టప్ప, రమేష్ పాల్గొనగా రూ.14లక్షలకు వేలం పలకడంతో పంచాయతీకి నష్టం వస్తుందనే ఉద్దేశంతో వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. తిరిగి 11వ తేదీన వేలం నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో విజయం

మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్


మాట్లాడుతున్న మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్

ఆదోని టౌన్: ఆత్మవిశ్వాసం ఉంటే విజయం సాధ్యమని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం సాయంత్రం వాసవీ కల్యాణ మండపంలో లక్ష్మమ్మవ్వ టౌన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చైర్మన్ రాచోటి రామయ్య అధ్యక్షతన జరిగిన ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాల బహూకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ యువత సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని అన్నారు. ఆదోని పట్టణానికి చెందిన యువ సాఫ్ట్‌వేర్ విశ్వప్రసాద్ అమెరికాలో ఒక సొంత సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టడమే కాకుండా స్థానిక యువతకు ఉచితంగా స్కిల్స్ డెవలప్‌మెంట్ మీద శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రశంసనీయమని అన్నారు. అమెరికాకు చెందిన పీపుల్స్‌టెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఈవో టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ అమెరికాలో సొంత సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేయడం వెనుక పట్టుదల, కృషి ఉందన్నారు. యువతకు విద్యపై ఆసక్తి పెంచే ఉద్దేశంతో టౌన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాలను బహూకరించడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం 10వ తరగతి నుంచి పీజీ వరకు ఉత్తమ విద్యార్థులు 68 మందికి బంగారు పతకాలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎంజీ గౌడ్, రాచోటి సుబ్బయ్య, టౌన్ బ్యాంక్ సీఈవో గట్టు మురళీకుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జీవనది లాంటిది: నాదెండ్ల

ఆదోని టౌన్: దేశంలో కాంగ్రెస్ పార్టీ జీవనది లాంటిదని, నిరంతరం ప్రజలలో ప్రేమాభిమానాలు పొందుతూనే ఉంటుందని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం రాత్రి ఆదోనిలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాయకుడి ఎదుగుదలకు కాంగ్రెస్‌లో ఉన్నన్ని అవకాశాలు మరియే పార్టీలో ఉండవని అన్నారు. గత రెండేళ్లలో రాయలసీమకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రకటించిన అనేక ప్రాజెక్టులను, పథకాలను పక్కకు నెట్టేయడం ఎంతో బాధాకరమన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలను కేవలం ఉప ఎన్నికలుగానే చూడాలి కాని అధికారపక్షం, ప్రతిపక్షం అనవసరంగా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం వల్ల రాజకీయ యుద్ధం వాతావరణం నెలకొందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తరపున తాను ప్రచారం చేయడానికి వెళ్తున్నానని తెలిపారు. బీజేపీ ప్రవేశపెట్టిన నోట్ల రద్దు, జీఎస్టీలతో దేశం అభివృద్ధి కుంటుపడిందని భావిస్తున్నామని అన్నారు.

విద్య, వైద్యంపైనే దృష్టి సారించండి: ఐజీ


మున్సిపల్ క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్, ఎస్పీ

ఆదోని: విద్య, వైద్యంపైనే ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రాయలసీమ జోన్ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం నెహ్రూ మెమోరియల్ స్కూల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. తాను ఈ ప్రాంత వాసిని, ఇక్కడే చదువుకొని ఐజీ స్థాయికి ఎదిగానని అన్నారు. అనంతరం ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్‌తో పాటు ఎస్పీ గోపినాథ్ జెట్టి, ఆర్డీవో ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. వర్షం వస్తే వర్షపు నీరు చెరువును తలపించేలా నిల్వ ఉంటుందని ఐజీ దృష్టికి విద్యార్థులు తేవడంతో అందుకు స్పందిస్తూ నీరు పోయే విధంగా చూడాలని డీఎస్పీని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐలు చంద్రశేఖర్, దైవప్రసాద్, రామలింగేశ్వర్, సుబ్రహ్మణ్యం, ఎస్ఐలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షం కోసం కుంభోత్సవం


అరికెరలో కుంభోత్సవంతో వస్తున్న భక్తులు

ఆలూరు రూరల్: మండల పరిధిలోని అరికెర గ్రామంలో వర్షం కోసం మంగళవారం కుంభోత్సవాన్ని భక్తులు నిర్వహించారు. కుంభోత్సవాన్ని లక్ష్మీరెడ్డి నివాసం నుంచి గ్రామ వీధులగుండా మేళతాళాలతో బంగారమ్మవ్వ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి నిర్వహించారు. వర్షం కోసం కుంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, భీమేశ్వరరెడ్డి, గాదిలింగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుందలో వర్షం కోసం ముస్లింలు దాదాపు వెయ్యి మందికి పైగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంగళవారం గ్రామంలో ర్యాలీగా వెళ్లి గ్రామ శివారులోని పొలాల్లో వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేశారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థనలు నిర్వహించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు.

చిప్పగిరిలో..

చిప్పగిరి, కుందనగుర్తి గ్రామాలలో వర్షం కోసం గ్రామస్థులు, రైతులు పూజలు నిర్వహించారు. మంగళవారం కుందనగుర్తిలో సుంకులమ్మవ్వ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉప్పునీటి బావిలో గంగమ్మకు పూజలు చేసి అక్కడి నుంచి గంగను గ్రామ వీధులగుండా మఠం సమీపంలో ఉన్న సుంకులమ్మవ్వ ఆలయం వరకు మేళతాళాలతో తీసుకవచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిప్పగిరిలో 101 బిందెలతో, కలశాలతో గ్రామ వీధుల గుండా ఉలిగమ్మవ్వ ప్రతిమను మేళతాళాలతో ఊరేగింపుగా ఏబీసీ కాల్వ సమీపంలో ఉన్న బావి దగ్గరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బావిలో నిమజ్జనం చేశారు.


హొళగుందలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

'గ్రామీణ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు'


సాంబగల్లులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్

ఆదోని టౌన్: పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రజలు కూడా బీజేపీ సిద్ధాంతాలను ఆదరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్‌జైన్ అన్నారు. మంగళవారం మండలంలోని హానవాలు, సాంబగల్లు, జీ హొసల్లి గ్రామాలలో జరిగిన బీజేపీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. హానవాలు, సాంబగల్లు, జీ హొసల్లి గ్రామాల్లో బీజేపీ కమిటీలను, క్షేత్ర కమిటీలను ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహాలింగప్ప, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు దీపక్‌రాథోడ్ పాల్గొన్నారు.

'రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుదాం'


పోస్టర్లను విడుదల చేస్తున్న మాలమహానాడు నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): దళితులంతా ఐక్యతతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుదామని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడికల్లు కుమారస్వామి అన్నారు. మంగళవారం అంబేద్కర్ భవన్‌లో చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ప్రాధాన్యతను చట్టసభల్లో పెంచేదుకు కృషి చేయాలని కోరారు. 11వ తేదీన విజయవాడలో జరిగే మాల మృతవీరుల సంస్మరణ సభకు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ మాస్టర్ కేశవ్, నాయకులు శివ, కుమార్, అయ్యప్ప, మునెప్ప, అంజిని పాల్గొన్నారు.

'ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు'

ఆలూరు: ఆలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు రెండో విడత అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్ఎస్ ధర్మాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెకానికల్, డీజిల్, వెల్డర్, డ్రస్ మేకింగ్, కంప్యూటర్ కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు పదో తరగతి పాసై ఉండాలని తెలిపారు. వెల్డర్ కోర్సుకు 8వ తరగతి పాసై ఉండాలన్నారు. దరఖాస్తులను 15వ లోపు అందజేయాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ఆదోని: మండలంలోని చిన్నపెండేకల్లు, పెద్దపెండేకల్లు, సాంబగల్లు, నెట్టేకల్లు, ఆరేకల్లు గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయంపై కేడీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఎస్. భాస్కర్ అవగాహన కల్పించారు. దాదాపు 200 మంది రైతులకు ఉచితంగా కూరగాయల మినీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.భాస్కర్ సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు సహాయసహకారాలు అందించడానికి కేడీఎస్ఎస్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.మోహన్‌దాస్, సిబ్బంది చౌరమ్మ, కళావతి, గ్రామ అనిమేటర్ చార్లెస్, పెద్దపెండేకల్లు వీవోఏ సద్దాం హుసేన్, ఎంపీఈవో కౌలుట్ల, రైతులు పాల్గొన్నారు.

టోపీ మారెమ్మవ్వకు ప్రత్యేక పూజలు

హాలహర్వి: మండలంలోని అమృతాపురం గ్రామంలో వెలసిన టోపీ మారెమ్మవ్వకు శ్రావణ మాస పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం చెట్టులో వెలసిన టోపీ మారెమ్మవ్వకు వస్త్ర అలంకరణ, పూలతో ముస్తాబు చేసి కుంకుమార్చన, జలాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన భక్తులు వందలాది మంది తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు లక్ష్మన్న, భానుప్రసాద్ తెలిపారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి: డీఈ

హాలహర్వి: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలని హౌసింగ్ డీఈ నాగేంద్రుడు అన్నారు. మంగళవారం ఆయన మేదేహాల్, చింతకుంట గ్రామాల్లో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ గృహాలను త్వరగా పూర్తి చేసుకుంటే బిల్లులు సకాలంలో చెల్లిస్తామని చెప్పారు. ఇంకా నిరుపేదలు ఎవరైనా ఉంటే గృహాల మంజూరుకోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పొదుపు మహిళలకు

స్వయం ఉపాధి కల్పిస్తాం

అశోక్, వెలుగు ఏపీఎం, ఆలూరు



ఆలూరు రూరల్: పొదుపు సంఘాల మహిళలకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పిస్తామని వెలుగు ఏపీఎం అశోక్ అన్నారు.

ప్ర: మండలంలో ఎన్ని పొదుపు గ్రూపులు ఉన్నాయి?

జ: 790 పొదుపు గ్రూపులు, 31 గ్రామైక్య సంఘాలుఉన్నాయి.

ప్ర: బ్యాంక్ లింకేజీ కింద రుణాలు ఎంత ఇచ్చారు?

జ: బ్యాంక్ లింకేజీ కింద పొదుపు సంఘాలకు రూ.10కోట్ల రుణాలు ఇచ్చాం. శ్రీనిధి కింద రూ.1.28కోట్లు ఇచ్చాం.

ప్ర: రుణ బకాయి ఎంత ఉంది?

జ: ప్రస్తుతం రుణ బకాయిలు లేవు. పాత గ్రూపులకు బకాయి ఉంది. వాటిని రికవరీ చేయిస్తాం.

ప్ర: చంద్రన్న బీమా ద్వారా ఎంత మంది లబ్ధి పొందారు?

జ: చంద్రన్న బీమా పథకం ద్వారా 31 మంది లబ్ధి పొందారు. బీమా పథకంలో 24,500 మందిని సభ్యులుగా నమోదు చేశాం.

ప్ర: కుట్టు మిషన్ ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చారు?

జ: స్త్రీశక్తి భవనంలో కుట్టుమిషన్ ద్వారా 93 మందికి శిక్షణ ఇచ్చాం. అందులో 45 మంది లబ్ధి పొందుతున్నారు. రోజుకు రూ.250 సంపాదిస్తున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

చెరువులో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

పట్టించుకోని అధికారులు



మొళగవల్లి చెరువులో నేలవాలిన విద్యుత్ స్తంభం

ఆలూరు రూరల్: చెరువులో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ప్రమాదకరంగా మారాయి. వర్షాలు వస్తే చెరువులో నీరు చేరడం ద్వారా స్తంభాలు నేలవాలడంతో చెరువు అంతటా విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. మండల పరిధిలోని మొళగవల్లి గ్రామంలో ఉన్న చెరువులో విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటిలో రెండు స్తంభాలు నేలకొరిగి ప్రమాదకరంగా మారాయి. వర్షాలు వస్తే చెరువులో నీరు చేరడం ద్వారా నీటి కోసం వెళ్లిన ప్రజలకు, మూగజీవాలకు విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆర్డీవో ఓబులేసుకు విద్యుత్ స్తంభాల విషయమై గ్రామస్థులు మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో మాట్లాడిన ఆర్డీవో వెంటనే స్తంభాలను మార్చాలని ఆదేశించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. మరోవైపు చెరువు పూడికతో నిండిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభాలను మార్చి వేరేచోటకు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాలు మార్చాలి



చెరువులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వేరేచోటకు మార్చాలి. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు. చెరువులో నీరు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించాలి.

- రంగస్వామి, మాజీ సర్పంచ్

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



మా గ్రామ చెరువులో ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వర్షాలు వస్తే నిల్వ ఉన్న నీటికంతా విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆర్డీవోకు కూడా విన్నవించాం. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

- లక్ష్మీనారాయణ, గ్రామస్థుడు

పంట నష్టపరిహారం కోసం ఆందోళన



ఆదోని రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

ఆలూరు రూరల్: పంట నష్టపరిహారం అందలేదని కరడిగుడ్డెం, నెరణికితండా, పెద్దహోతూరు, తుంబళబీడు తదితర గ్రామాల రైతులు మంగళవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో బళ్లారి - ఆదోని రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, సీఐటీయూ నాయకుడు నారాయణస్వామి, సీపీఐ మండల కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ 2014-15లో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం కోసం వ్యవసాయ కార్యాలయానికి, గ్రామీణ బ్యాంక్కు వెళితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. అసలే వర్షాలు కురవక ఈసారి కూడా పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2016 నష్టపరిహారం కూడా మంజూరైనా ఆధార్ లింక్ నెపంతో సక్రమంగా అందించడంలేదన్నారు. ఎస్ఐ ధనుంజయ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చించారు. బ్యాంక్ అధికారులు, వ్యవసాయాధికారులు పరిహారం అందిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అగ్రహారం ఈరన్న, మస్తాన్, సుభాన్ పాల్గొన్నారు.

'విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం అందించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, సత్యనారాయణ అన్నారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎన్నోసార్లు ప్రభుత్వానికి కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. 16వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఆలూరు రూరల్: మండలంలోని మొళగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి సునంద్ మంగళవారం తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. బియ్యం సరిగా లేకపోతే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తిరుమలరావు పాల్గొన్నారు.

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

ఆదోని(అగ్రికల్చర్): దేశంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న చైనా వస్తువులను బహిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ అధికారి రవికుమార్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంపై యుద్ధానికి కాలుదువ్వుతున్న చైనాకు తగినబుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా మొబైల్లను, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను విక్రయిస్తున్నారన్నారు. దీనివల్ల ఆదాయానికి గండి పడడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి వాటన్నింటిని దేశంలోకి అనుమతులు ఇవ్వకుండా చూడాలన్నారు. సెల్ఫోన్స్, ఇతర రంగ వస్తువుల ప్రచారాలను కూడా నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, వంశి, మోహన్, వీరేష్, రాము, జాఫర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి ఫర్నీచర్ విరాళం



ఫర్నీచర్ అందజేస్తున్న కమలాకర్ నాయుడు

ఆలూరు: ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణులకు, బాలింతలకు కుర్చీలు లేకపోవడంతో నేలపైనే కూర్చుంటున్నారు. ఈ విషయంపై స్పందించిన సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు తనవంతుగా 10 బెంచీలను విరాళంగా అందించారు. ప్రతి నెలలో ఒకసారి పరిశీలనకు వచ్చే గర్భిణులకు, బాలింతలకు ఉచితంగా భోజన సౌకర్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు, ఆస్పత్రులకు, అంగన్వాడీ కేంద్రాలకు తనవంతుగా సహాయం అందిస్తానని కమలాకర్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్నాయుడును ఆస్పత్రి వైద్యుడు జయకృష్ణ అభినందించారు.

'విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలి'

ఆలూరు రూరల్: మండలంలోని హుళేబీడు ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు మంగన్న, చంద్రశేఖర్, గిర్రప్ప, జయరాజ్ కోరారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ 2వ వార్డులో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో ఈదురు గాలులకు సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్తంభం ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

బెల్టు షాపులపై దాడులు

నగరూరు, హెబ్బటం గ్రామాల్లో 349 మద్యం సీసాలు స్వాధీనం



నిందితులను అరెస్టు చేసి చూపుతున్న ఎక్సైజ్ సీఐ మాధవస్వామి

ఆలూరు: ఆలూరు ఎక్సైజ్ పరిధిలోని నగరూరు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి మంగళవారం విలేఖరులకు తెలిపారు. నగరూరుకు చెందిన నీలకంఠప్ప నుంచి 126 మద్యం సీసాలు, హెబ్బటంకు చెందిన బోయ రంగమ్మ నుంచి 223 సీసాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆదోనిలోని ఓ షాపు నుంచి కొన్నట్లు వాటిలో నాలుగు సీసాలపై హాలోగ్రామ్ లేబుల్స్ ఉన్నాయని, ఏ షాపు నుంచి కొనుగోలు చేశారని తెలుసుకునేందుకు కర్నూలు డిపో మేనేజర్కు నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎమ్మిగనూరు మొబైల్ పార్టీ సీఐ రమేష్రెడ్డి, ఎస్ఐలు రామాంజనేయులు, మంజుల, సిబ్బంది రామసుబ్బయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

ఆలూరు: మండలంలోని హుళేబీడు, ఆలూరుకు చెందిన మల్లన్న, ఉరుకుందప్ప అనే వ్యక్తులను గంజాయి కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ ధనుంజయ్ మంగళవారం తెలిపారు. గంజాయితో పాటు రూ.12,130 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట వంటి వాటిపై నిఘా ఉంచామన్నారు. అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.

శ్రీశైలం ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ప్రభుత్వ ఐటీఐలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను మిగిలిన సీట్లు భర్తీకి రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణమోహన్ మంగళవారం తెలిపారు. ధరఖాస్తు ధర.రూ.10మాత్రమేనని, పూర్తిచేసిన దరఖాస్తులను 15న సాయంత్రం 4గంటల లోపల ప్రభుత్వ ఐటీఐ శ్రీశైలం నందు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17నఉదయం 10గంటలకు ఐటీఐ కళాశాలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

చెంచుల అరిగోస

పాలకుల నిర్లక్ష్యం.. ఆదివాసుల జీవితాల్లో చీకట్లు నింపుతోంది. గిరిజనుల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీంతో ఐటీడీఏ పాలన గాడి తప్పింది. ఫలితం ఆదివాసి గిరిజనుల సంక్షేమ పథకాల అమలు పడకేశాయి. తాగునీరు, రోడ్లు, మరుగుదొడ్లు అనే సమస్యలతో చెంచులు ఇబ్బందులు పడుతున్నారు. నేడు ఆదివాసుల దినోత్సవత్సం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- **నేటికి మారని చెంచుల జీవన విధానాలు**
- **ఇంకా కారు చీకట్లోలోనే చెంచుల జీవనం**
- **ఏటేటా తగ్గుతున్న చెంచుల సంతతి**
- **నేడు అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం**

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో 171 గూడేలలో సుమారు 7వేల కుటుంబాలు, 28వేల మంది చెంచులు నివసిస్తున్నారు. కర్నూలు జిల్లాలో 14మండలాల్లో చెంచు గూడేలు ఉన్నాయి. 42గూడేలు ఉన్నాయి. ఈ గూడేల్లో 2వేల కుటుంబాలు 7వేల జనాభా ఉన్నారు. చెంచుల అభివృద్ధి కోసం శ్రీశైలం కేంద్రంగా 1988లో శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి గ్రూప్-1 అధికారిని నియమించారు. శ్రీశైలం ఐటీడీఏ ద్వారా చెంచులకు గృహాలు, తాగునీరు, ఇందిరజలప్రభ, ఎన్ఆర్ఈజీఎస్, ఇందిరాక్రాంతి పథకం, విద్య, వైద్యం, జీసీసీ, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి, ఇంజనీరింగ్ తదితర విభాగాల చెంచులకు సేవలు అందిస్తున్నారు. అలాగే చెంచుల అభివృద్ధికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తున్న క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి.

కారు చీకట్లోలోనే చెంచుల జీవనం..

దేశం, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది. అదేవిధంగా టెక్నాలజీలో ముందుంది. జనరేషన్ ఎప్పటికప్పుడు ప్రపంచంతో పోటీపడి నడస్తున్న సమయంలో ఇంకా విద్యుత్ వెలుగులకు నోచుకోలేని వారు ఉన్నారంటే అది చెంచులే. శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని కర్నూలు జిల్లా పరిధిలో జానాలగూడేం, పెచ్చెర్వు, నాయనిచెర్వు, చదరం పెంట, ప్రకా శం జిల్లాలో చిన్నారుట్ల, పెదారుట్ల, చింతలముడిపి, గుండంచెర్ల, చెన్నపాలెం, శాంతినగర్, గౌతమబుద్దుని చెంచు కాలనీ, ఇష్టకామేశ్వరి, అల్లీపాలెం, దద్దనాల, గారంపెంట, తెలుగురాయునిచెర్వు, అలాటం, గుంటూరు జిల్లాలో జెండాపెంట గూడేల్లో నేటికి విద్యుత్ సౌకర్యం లేదు. కారుచీకట్లోనే చెంచులు త మ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

ఇప్పటికి రోడ్డు సౌకర్యం లేని గూడేలు..

శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో చాలా గూడేలకు నేటికి రోడ్డు సౌకర్యం లేదు. జానాల చెంచు గూడేం, చదరంపెంట, పెచ్చెర్వు చెంచు గూడేలకు ఇప్పటికి రోడ్డు సౌకర్యం లేదు. నేటికి ఏ అవసరానికైన కాలిబాటలోనే రావాల్సిన పరిస్థితి. ఇంకా పాలుట్ల చెంచు గూడేనికి కూడా రోడ్డు లేదు. ఏదేని అత్యవసర సమయాల్లో అత్యవసర వైద్యానికి జోలే కట్టుకుని రోగిని తీసుకువస్తారు.


గూడేల్లో చెంచుల దుస్థితి ఇలా

జిల్లాలో గిరిజన వివరాలు

చెంచుగూడేలు	42
జనాభా	8200
కుటుంబాలు	2160
గిరిజన ఆశ్రమ పాఠశాలలు	20
గిరిజన జూనియర్ కళాశాలలు	03

- చెంచులు రక్తహీనత, టీబీ, మలేరియా వ్యాధులతో బాధపడుతున్నారు. అడవులలో దోరికే ఫలాలను మాత్రమే తింటూ పౌష్టికాహరానికి నోచుకోక, నాటు వైద్యానికి అలవాటుపడి, మద్యానికి బానిసలై అనేక మంది ఆరోగ్యం రోజు రోజుకూ క్షీణిస్తోంది.
- చెంచుల్లో పౌష్టికాహరలోపం, రక్తహీనత, క్షయవ్యాధి, శిశు మరణాలు, అవగాహన లోపంతో బాల్యవివాహలు చేసుకొవడంతో చిన్న వయస్సులోనే ప్రసవించిడం రక్తహీనతతో శిశువు, తల్లి మరణించడం, తదితర కారణాలతో చెంచులు అంతరించిపోతున్నారు.
- చెంచులలో మద్యానికి, ఇతర వ్యసనాలకు బానిసలు కావడంతో 50 ఏళ్ళకేచెంచులకు సంతాన ఉత్పత్తి తగ్గిపోతోందని సర్వేలు తెలుపుతున్నాయి.

ఇప్పట్కైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమవాసీ గిరిజనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చెంచుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెంచులు కోరుతున్నారు.


చెంచుల గృహాలు ఇలా




పెంపుడు జంతులతోనే చెంచుల జీవనం


చెంచుల సాంప్రదాయ నృత్యాలు

‘ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ’

శ్రీశైలంప్రాజెక్టు: ఒకే టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని శ్రీశైలం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ సోమశేఖరయ్య తెలిపారు. సున్నిపెంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పాఠశాలో ఉన్న 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అనంతరం డాక్టర్ సోమశేఖరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎవరు తట్టు, రూబెల్లా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు 9నెలల వయస్సు నుంచి 15సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా వ్యాక్సినేషన్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సీహెచ్‌వో రంగయ్య, 108ఈఎన్‌టీ మురళీ, ఫైలెట్ సుభాని, ఏఎన్ఎం, నర్సులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నవిద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ పిల్లల్లో తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తున్నట్లు తెలిపారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించడం వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు కూడా జాగ్రత్తపడవచ్చునని అన్నారు. పాఠశాలలోని విద్యార్థుందరికీ వ్యాక్సిన్లు వేసిన అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి బడిబయటి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణుడు, ఏఎన్ఎం కవిత, పద్మావతి తదితరులు ఉన్నారు.


చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

వెలుగోడు: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం వల్ల చిన్నారుల్లో రుబెల్లా, తట్టు అనే రెండు వ్యాధులు శాశ్వతంగా నివారించవచ్చునని వైద్యులు హిమబిందు, గోపాల్‌నాయక్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బృందావన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1336 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వివరించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో 290 మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిలిటెన్‌స్టిక్స్ స్వాధీనం

- ఇద్దరిపై కేసు నమోదు

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలోని అంబేద్కర్‌సెంటర్‌కు సమీపంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి అనుమతి లేకుండా జిలిటెన్‌స్టిక్స్ కలిగి ఉండడంతో సున్నిపెంట పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ హెచ్.ఓబులేసు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు సమీపంలో ప్రతాపరెడ్డి అనేవ్యక్తి ఇంటిని నిర్మాణం చేస్తున్నాడని, ఇంటి నిర్మాణానికి సంబంధించి రాయిని పగుళగొట్టేందుకు ఎటువంటి అనుమతులు లేకుండా 9-జిలిటెన్‌స్టిక్స్, 7-డిటోనేటర్లు, 4- బ్యాటరీలు, బ్రేకర్ కలిగి ఉండడంతో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రతాపరెడ్డి, ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కొత్తపల్లి ఈవోఆర్డీగా విజయభాస్కరరావు

కొత్తపల్లి: కొత్తపల్లి మండల గ్రామ పంచాయతీల విస్తరణాధికారిగా విజయభాస్కరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బదిలీల్లో భాగంగా ఆత్మకూరు నుంచి కొత్తపల్లి ఈవోఆర్డీగా వచ్చినట్లు చెప్పారు. ఇక్కడ ఈవోఆర్డీగా పనిచేస్తున్న వెంకటచక్రధర్ సంజామల మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన విజయభాస్కర్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

'గురువారం విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం'

ఆత్మకూరు: ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి జేఏసీ సంఘం నాయకులు శివశంకర్, శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని ఆరోపించారు.

'పరిశుభ్రతకు సహకరించండి'

పాములపాడు: పాములపాడు గ్రామ పంచాయతీ పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ కురువ ఎల్లమ్మ, జీరో వెస్ట్ పంచాయతీ ప్రాజెక్ట్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి నిర్మల్ అన్నారు. మంగళవారం పాములపాడులో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణపై ప్రజలకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈవోఆర్డీ మునిస్వామి, టీవోటీ లచ్చప్పతో పాటు పాములపాడు, జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులు, సాక్షరభారత్ వీసీవోలు రహదారుల్లో చెత్తను సేకరించారు.

'ఆదివాసుల చట్టాలను అమలుపర్చాలి'

ఆత్మకూరు: ఆదివాసుల సంక్షేమం, సంరక్షణ కోసం రాజ్యాంగం ప్రవేశపెట్టిన చట్టాలను పటిష్టంగా అమలుపర్చాలని ఏపీగిరిజన సంఘం నాయకులు రాజశేఖర్, నరసింహానాయక్, ప్రొఫెసర్ మరియదాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజన తెగలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కుల చట్టం ప్రకారం గిరిజనుల అనుభవంలో ఉన్న అటవీ భూములపై ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజనులకు అందించిన సంక్షేమ ఫలాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీను, గంగమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

'ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక'

వెలుగోడు: పట్టణ శివార్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు తెలిపారు. అధ్యక్షుడిగా శివలింగం, ప్రధాన కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, ఖాజామొద్దీన్, షాలు, కోశాధికారిగా రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా శివశంకర్, శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏబీవీపీ పనిచేస్తోందని అన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినవిద్యార్థి సంఘంగా ఏబీవీపీ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు.

'ఉపాధి కూలీల సెల్ నంబర్లను సేకరించండి'

పాములపాడు: ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులకు హాజరయ్యే కూలీల సెల్‌ఫోన్ నంబర్లను సేకరించాలని డ్వామా పీడీ పుల్లారెడ్డి టెలికాన్ఫరెన్స్ ఏపీవో విమలమ్మకు ఆదేశించారు. మంగళవారం టెలికాన్ఫరెన్స్ విషయాలను ఏపీవో వెల్లడించారు. మండలంలో 1017 మంది కూలీలకు రూ.34లక్షల పెండింగ్ వేతనాలను చెల్లించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల జాబ్‌కార్డు, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. మండలంలో పంట సంజీవని కింద 515 నీటి కుంటలను అధికారులు లక్ష్యాన్ని నిర్ధేశించారని ఇప్పటి వరకు 317 పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 15 తర్వాత పంట సంజీవనిపై నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు.

'ప్రశాంతంగా జరుపుకుందాం'

ఆత్మకూరు: వినాయక చవితి వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆత్మకూరు శాఖ వినాయక ఉత్సవ సమితి గౌరవాధ్యక్షుడు పువ్వాడి భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీవాసవీ కల్యాణ మంటపంలో పట్టణంలోని అన్ని వినాయక విగ్రహ మంటపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉత్స సమితి పట్టణ అధ్యక్షుడు చిట్యాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాన్ని సంబరంగా జరుపుకోవాలని సూచించారు. 27న జరిగే నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు వాటిల్లకుండా మంటపాల నిర్వాహకులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు బలరామ్‌నాయక్, వాసుదేవరెడ్డి తదితరులు ఉన్నారు.



- వంకలపై వంతెనలు లేక అవస్థలు
- ప్రతిపాదనలకే పరిమితమైన వైనం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

మోక్షమెన్నడో?

పాములపాడు: వంకలపై శాశ్వత వంతెన నిర్మాణాలకు మోక్షం కలగడంలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో నల్లమల అటవీప్రాంతంలో కురిసిన వర్షాలకు వరదనీటితో వేంపెంట గుండలవాగు, ఎదురుగుమ్మ వాగు, చెలిమిల్ల సుద్దవాగు, భానుముక్కల ఊటవాగులు ఉధృతంగా ప్రవహిస్తాయి. ఆ సమయంలో రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడుతోంది. సమీప గ్రామాల నుంచి వి ద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే వాగులు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే వాగులు ఉప్పొంగితే ఆ ర్టీసీ బస్సు సర్వీసులు రద్దవ్వడంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని వేంపెంట గుండలవాగు, ఎదురుగుమ్మవాగు, కొ త్తభానకచర్ల గ్రామాల సమీపంలో రెండువాగులు, చె లిమిల్ల సుద్దవాగు, భానుముక్కల ఊటవాగులు వం తెన నిర్మాణాలకు నోచుకోవడంలేదు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడంలేదు. వాగులు ఉ ప్పొంగి ప్రవహిస్తే ఆ సమయంలో మాత్రం వంతన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇదిలావుండగా వంకలపై వంతెన నిర్మాణాలు చేపట్టేందుకు సంబంధిత అధికారులు కేవలం ప్రతిపాదనలకే పరిమితమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వంకలకు ఇరువైపుల రక్షణ గోడలు కూడా నిర్మించకపోవడంతో ప్రజలు పడుతున్న పాట్లు అన్నిఇన్ని కావు. ప్రతి ఏటా భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహి స్తాయి. దీంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంబించిపోతోంది. అయినా అధికారులు వంతెన నిర్మాణాలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నోమార్లు సమీప గ్రామాల ప్రజలు వాగుల వల్ల పంట పొలాలు నీటమునిగుతున్నాయని పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా.. సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి వంకలపై శాశ్వత వంతెన నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.



వంతెన నిర్మాణానికి నోచుకోని ఎదురుగుమ్మవాగు వంక

'గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తాం'

కొత్తపల్లి: జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో గ్రంథాలయాల కోసం సొంత భవనాలు నిర్మిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కొత్తపల్లిలో గ్రంథాలయ సొంత భవన నిర్మాణం కోసం స్థలపరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్తపల్లిలో గ్రామ పంచాయతీ స్థలంలో రూ.25లక్షలతో గ్రంథాలయ నిర్మాణం చేపట్టాలనే ఆలోచన ఉండేదని అయితే వాటిని కుదించి రూ.15లక్షలతో నిర్మాణ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలో 59 గ్రంథాలయాలు ఉన్నాయని అందులో 58 మండల కేంద్రాల్లో ఒకటి కర్నూలు కేంద్రంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 11 సొంత భవనాలు ఉండగా, 27 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, 21 గ్రంథాలయాలు దాతల సహకారంతో కొనసాగుతున్నట్లు వివరించారు. ప్రస్తు తం 8 మండలాల్లో గ్రంథాలయ నిర్మాణాలు కొనసాగుతున్నాయని మరో ఆరు మండలాలకు నిధులు మంజూరైనట్లు చెప్పారు. సెకండ్ ఫేస్‌లో మరో 10 గ్రంథాలయ నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సొంత భవన నిర్మాణాల కోసం కృషి చేస్తున్నట్లు ఆయ న వెల్లడించారు. ఈయన వెంట వెలుగోడు లైబ్రేరియన్ వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది లక్ష్మయ్య ఉన్నారు.



కొత్తపల్లి గ్రంథాలయంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కొలనుభారతి సత్రంపై దౌర్జన్యం

- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన చైర్మన్

కొత్తపల్లి: కొలనుభారతి క్షేత్ర పరిధిలో ఉన్న అన్నదాన సత్రంపై కొందరు దౌర్జన్యానికి పాల్పడి అందులో సామగ్రిని ఎత్తుకెళ్లారని ఆలయ చైర్మన్ చంద్రశేఖరయాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం రామకృష్ణుడు, జగదీశ్వరుడు, నాగార్జునగౌడ్ అను వ్యక్తులు అన్నదానం సత్రం కటాంజనానికి ఉన్న తాళాన్ని ఇనుపరాడ్లతో పగులగొట్టి దౌర్జన్యంగా సత్రంలో ఉన్న విలువైన పైపులు, మోటార్లు, బియ్యం ప్యాకెట్లు ఉండగా అందులో ఉన్న కొంత సామగ్రిని ఆటోలో ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సత్రం దేవాదాయశాఖకు సంబంధించినది అని చెప్పినా వినకుండా సామగ్రిని తీసుకుపోయారని అన్నారు. ఈ విషయాన్ని దేవాదాయశాఖ డీసీ, ఏసీ, ఈవోతో పాటు కొత్తపల్లి ఎస్‌ఐ శివశంకర్‌నాయక్‌కు, సీఐకి ఫిర్యాదు చేసినట్లు చైర్మన్ చెప్పారు. ఎస్సై శివశంకర్‌నాయక్‌ను వివరణ కోరగా ఈ విషయం మాదృష్టికి కూడా వచ్చిందని విచారణ చేపడుతామని చెప్పారు.

'ప్రభుత్వాలు విఫలం'

వెలుగోడు: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏపీ రైతు సంఘం నాయకులు రాజశేఖర్, నాగేంద్రుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గిట్టుబాటు ధర, మార్కెటింగ్, రైతులకు రుణమాఫీ, రైతు కూలీల సమస్యలపై 9న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 10, 11 తేదీల్లో తాలుకా కేంద్రాల్లో నిరసనలకు పిలుపునిచ్చామని అన్నారు.

రేపు వాహన వేలాలు

ఆత్మకూరు: ఆత్మకూరు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ సర్కిల్ పరిధిలో గురువారం వాహన వేలాలను నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జానకీరామ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు సంబంధిత యజమానులు సరైన జరిమానా, రికార్డులు చూపించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని వేలాలు వేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. 10న ఉదయం 11గంటకు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో వేలాలు నిర్వహిస్తామని అన్నారు. 21 మోటారు సైకిళ్లు, ఒక ఆటోకు వే లం పాటలు ఉంటాయని తెలిపారు.

'రంధ్రం పూడ్చేశారు'

బనగానపల్లె రూరల్: ఆంధ్రజ్యోతిలో ఈ నెల 1వ తేదీ ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బనగానపలె-టంగుటూరు ప్రధాన రహదారిలో కైప గ్రా మం వద్ద కల్వర్టు కుంగడంతో ఏర్పడిన రంధ్రాన్ని కాంక్రీట్ వేసి పూడ్చేశారు.



ముందుకు సాగని స్వచ్ఛభారత్

నిబంధనల మార్పుతో ఇబ్బంది పడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులు

బనగానపల్లె: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని 2014 అక్టోబర్ 2న ప్రవేశపెట్టాయి. అయితే ఈ పథకంలో మార్పులు, చేర్పులు జరుగుతుండడంతో పథకం ముందుకు సాగడం లేదు.

నిబంధనల మార్పుతో ఇబ్బందుల్లో లబ్ధిదారులు


స్వచ్ఛభారత్ కింద ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు ఖచ్చితంగా నిర్మించుకునేందుకు 2014లో ఎన్యూమరేట ర్లతో సర్వే చేయించారు. మండలంలో సర్వే జరుగుతున్న సమయంలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే బిల్లులు ఇస్తామని చెప్ప డంతో సొంత ఖర్చులతో మరుగుదొడ్లను నిర్మించుకున్నారు.

స్వచ్ఛభారత్ కింద ఎంపికైన గ్రామాలు

స్వచ్ఛభారత్ కొత్త నిబంధనల ప్రకారం మండలానికి 1346 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయి. మిట్టపల్లెకు 105, వెంకటాపురానికి 141 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయి. అప్పలాపురంలో 110 మందికి మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. మూడు గ్రామాల్లో 30 మినహా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకునేందుకు మిగతా గ్రామాల ప్రజలు ఆసక్తి చూపినా నిధులు మంజూరు కావడం లేదని వెనకంజ వేస్తున్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ కింద గ్రామాల ఎంపిక

తిరిగి నిబంధనలు మార్చడంతో ఎన్ఆర్ ఈజీఎస్ కింద ఇల్లూరుకొత్తపేటకు 150, తిమ్మాపురంలో 120, యనకండ్లలో 145 మరుగుదొడ్లు నిర్మించాలని గుర్తించారు. అయితే ఎన్ఆర్ఈజీఎస్ కింద ఎంపికైన వ్యక్తిగత మరుగుదొడ్ల పథకానికి తిరిగి నిబంధనలు మార్చి స్వచ్ఛభారత్ కింద ఈ గ్రామాలను ఎంపిక చేశారు. మూడు గ్రామాల్లోని లబ్ధిదారులు అక్టోబర్‌లోగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేలా తిరిగి సర్వే చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో తిరిగి సర్వే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మిగతా గ్రామాలు 16 గ్రామాల్లో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం డిసెంబర్‌కు పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో మాటిమాటికి నిబంధనల మార్పుతో లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదు.



వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారురాలు (ఫైల్)

కాళ్లరిగేలా తిరిగాం



మరుగుదొడ్డు నిర్మించుకోవాలని గ్రామ కార్యదర్శి వెంట పడడంతో అప్పు చేసి మరుగుదొడ్డి నిర్మించుకున్నా. బిల్లులు చెల్లించాలని కాళ్లరిగేలా తిరుగుతున్నా. నేటికి బిల్లులు చెల్లించలేదు.

- రామసుబ్బారెడ్డి, వెంకటాపురం

డిసెంబర్ కల్లా వందశాతం పూర్తి చేస్తాం



అక్టోబర్ మాసాంతానికి మూడు గ్రామాల్లో డిసెంబర్ మాసాంతానికి 16 గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. గతంలో బిల్లులు చెల్లింపుల్లో నిబంధనల్లో మార్పులు, చేర్పులు ఉండడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడ్డ మాట వాస్తవమే. ఇకపై బిల్లులు వెంటనే చెల్లించి మరుగుదొడ్లను నిర్మిస్తాం.

- బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో

'ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలి'



విద్యార్థులకు టీకాలు వేస్తున్న ఏఎన్ఎంలు

బనగానపల్లె: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు టీకాలు తప్పక వేయించాలని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి కోరారు. మంగళవారం పలుకూరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని, గతంలో వేయించినా మళ్లీ వేయించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం కమలేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి, ఆరోగ్యసిబ్బంది, పాల్గొన్నారు.

అవుకు మండలంలో..

అవుకు: మండలంలోని ఉప్పలపాడు, జూనుంతల గ్రామాల్లోని పిల్లలకు టీకాలు వేశారు. మండలంలో 13,302 మంది పిల్లలకు గాను ఇప్పటి వరకు 5,996 మందికి టీకాలు వేశామని డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమానళిని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు కమాల్‌సాహెబ్, పుల్లయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

కొలిమి గుండ్ల మండలంలో 618 మంది పిల్లలకు..

కొలిమిగుండ్ల: మండలంలో మంగళవారం 618 మంది పిల్లలకు టీ కాలు వేసినట్లు డాక్టర్ ముక్తార్ పాషా తెలిపారు. ఇటిక్యాల, రామవరాజుపల్లె, కనకాద్రిపల్లె, మదనంతపురం, బందార్లపల్లెల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిన్నకంబయ్య, మరియమ్మ, పీహెచ్ఎన్ రోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మి, ధనలక్ష్మి, దానమ్మ, మాధవి పాల్గొన్నారు.

సారా బట్టీలపై దాడులు



సారా బట్టీలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

అవుకు: మండలంలోని పిక్కిళ్లపల్లి తాండలోని సారా బట్టీలపై దాడులు నిర్వహించామని ఎస్ఐ వెంకటరామిరెడ్డి మంగళవారం తెలిపారు. 4వేల లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేశామన్నారు. సారా నిల్వకు వాడే డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా తయారీదారులకు ఇప్పటికే కౌన్సిలింగ్ ఇచ్చామని, పరిస్థితిలో మార్పు రాకపోతే కేసులు నమోదు చేస్తామని, సారా అమ్మిన వారిపై కఠిన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.

'విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి'



విద్యార్థుల తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందజేస్తున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె: విద్యార్థులు పోటీతత్వంతో చదివితే విజయం సాధిస్తారని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. మంగళవారం మోడల్‌స్కూల్లో 2015-16, 2016-17 సంవత్సరాల్లో పదిలో అత్యధిక మార్కులు సాధించిన 8 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు బహుమతి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నా మన్నారు. నియోజకవర్గంలోని 52 పాఠశాలల్లో 280 విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం పక్కీర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి'



మాట్లాడుతున్న ఎంపీడీవో

బనగానపల్లె: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం డిసెంబర్ నాటికి వందశాతం పూర్తి చేయాలని ఎంపీడీవో బాలకృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని మీర్ ఫజుల్ అలిఖాన్ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు, గ్రామైక్య సంఘం సభ్యులతో ఆయన సమావేశ మయ్యారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛాగ్రహీ వలంటీర్‌ను నియమించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏపీవో ప్రతాప్ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి- కేసు నమోదు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలో ఓ వ్యక్తిపై నలుగురు కొడవలితో దాడి చేశారు. అంకిరెడ్డిపల్లెకు చెందిన దస్తగిరి సోమవారం రాత్రి 10 గంటల తరువాత తాడిపత్రి వెళ్లేందుకు అంకిరెడ్డిపల్లె బస్టాండులో బస్సు కోసం వేచి చూస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కొండారెడ్డి, అన్నం శివనాగేశ్వర రెడ్డి, మరో ఇద్దరు కొడవలితో దాడిచేసి గాయపరిచినట్లు హెడ్ కానిస్టేబుల్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. గాయపడిన దస్తగిరిని స్థానికులు తాడిపత్రి ఆస్పత్రికి తరలించారు. దస్తగిరి, కొండారెడ్డి మధ్య ఉన్న పాతకక్షలే దాడికి కారణమని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు బృందాలు

బనగానపల్లె: పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు పశువైద్యసహాయ సంచాలకుడు వెంకటరమణ వర్మ తెలిపారు. బనగానపల్లె పశువైద్య కేంద్రంలో బనగానపల్లె, అవుకు మండలాల పశువైద్యాధికారులు, గోపాలమిత్రలతో ఆయన సమావేశమయ్యారు. 20వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయాలన్నారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు పశువైద్య అధికారులు కృషి చేయాలని కోరారు.

'నేటి నుంచి కృష్ణ మందిరంలో పూజలు'

బేతంచెర్ల: పట్టణ శివారులోని కృష్ణ మందిరంలో శ్రావణ మాస పూజా కార్యక్రమాలు బుధ, గురువారాల్లో నిర్వహిస్తున్నట్లు మందిరం కమిటీ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటలకు శ్రీకృష్ణ ఉత్సవ మూర్తికి సింహవాహనం, అభిషేకం, గురువారం ఉదయం ఉత్సవ మూర్తికి ధాన్యాదివాసం, జలదివాసం, అభిషేకం ఉంటాయన్నారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొనాలని దేవాలయాల కమిటీ నిర్వాహకుడు పద్మనాభం కోరారు.

'ఆలయ గోపుర నిర్మాణానికి రూ.లక్ష విరాళం'



విరాళం అందజేస్తున్న శ్రీనివాసులు

బనగానపల్లె: స్థానిక కొండపేటలోని పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం గోపుర నిర్మాణానికి శ్రీనివాసరైస్ మిల్ యజమాని ఎం శ్రీనివాసులు మంగళవారం రూ.లక్షను విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, తీర్థంరెడ్డి, సుబ్రహ్మణ్యం, హనుమత్ సేవకుడు నరసింహులు, వెంకటరామిరెడ్డి , మల్లారెడ్డి, జంబులయ్య, రాజేశ్వరమ్మ, కుళ్లాయిరెడ్డి పాల్గొన్నారు.

ఎంఈవోలకు వీడ్కోలు

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు గతంలో ఎంఈవోలుగా పనిచేసిన సెల్వరాజు, కంబయ్యలకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే కొత్త ఎంఈవో శ్రీధర్‌రావుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సన్మానం సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని, విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించి అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం సెల్వరాజు, కంబయ్య, శ్రీధర్‌రావును ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు.

కార్యక్రమంలో ఎస్టీ యూ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ప్రభాకర్, ఆర్‌జేయూపీఏ జిల్లా కౌన్సిలర్ వైవీఎస్ నారాయణ రెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు సుంకన్న, సీఆర్పీలు రాజేష్, మద్దిలేటి, కమలమ్మ, హౌసింగ్ ఏఈ వాసుదేవరెడ్డి, నాగేశ్వర రావు, డీఆర్పీ గుప్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ

అవుకు: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని కునుకుంట్ల గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగసుంకమ్మ మంగళవారం చిన్నారులు, గర్భవతులు, బాలింతలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు 6 నెలల వరకు తల్లిపాలు తప్పక ఇవ్వాలన్నారు. 6 నెల నుంచి అనుబంధ ఆహారంతో పాటు 2 సంవత్సరాల వరకు తల్లిపాలు ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ర్యాలీలో అంగన్‌వాడీ కార్యకర్త శివమ్మ, ఆయా పాల్గొన్నారు.



చిన్నారులు, గర్భిణులతో ర్యాలీ నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ నాగసుంకమ్మ

'ప్రార్థనా స్థలాలు కాపాడాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

బనగానపల్లె: రోడ్ల విస్తరణలో మసీదు, దర్గాలు, శ్మశాన వాటికల కూల్చివేతను నిలిపి వేయాలని నియోజకవర్గ ఎంఐఎం పార్టీ ఇన్‌చార్జీ మహ్మద్ ఇస్మాయిల్ కోరారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించాక పెట్రోల్ బంక్ కూడలిలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్ల విస్తరణలో కూల్చేసిన మసీదులకు స్థలాలు కేటాయించి మసీదులు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వలిబాషా, జయాదుద్దీన్, పక్కీర్, ఇక్బాల్, ఇంతియాజ్, జమాల్ పాల్గొన్నారు

మద్దిలేటి స్వామి క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తాం: కలెక్టరు

బేతంచెర్ల: బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని కలెక్టరు సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్వామి దర్శనానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి, చైర్మన్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో వేద పండితులు స్వాగతం పలికారు.

అనంతరం కలెక్టరు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో చైర్మన్ కలెక్టరును స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందచేశారు. దేవస్థానం వద్దకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని కలెక్టర్ చైర్మన్, ఈవోకు హామీ ఇచ్చారు. ఆయన వెంట బేతంచెర్ల తహసీల్దారు అంజనాదేవి, ఆలయ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



ఆలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

సుంకులమ్మ, చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బేతంచెర్ల: శ్రావణ మాసం పురస్కరించుకొని కొలుములపల్లె రస్తాలోని చౌడేశ్వరీ దేవి, పట్టణంలోని గౌరిపేటలోని సుంకులా పరమేశ్వరీ దేవికి భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, కుంకుమార్చన చేయించారు.

ఆలయ జీర్ణోద్ధరణకు దాతల విరాళం

కోవెలకుంట్ల: పట్టణంలోని సిద్దేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ నిర్మాణానికి శక్తి గ్యాస్ నిర్వాహకుడు మురళీమోహన్ రెడ్డి రూ.10,116, ముక్కమళ్ల పెద్దరెడ్డి రూ.10 వేలు, అజ్ఞాతభక్తుడు రూ.10వేలను మంగళవారం ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నటువ సూరి, పుల్లయ్య పాల్గొన్నారు.

చౌడేశ్వరీ దేవిని దర్శించుకున్న రామచంద్రాపురం ఎమ్మెల్యే



పూజ చేస్తున్న తోట త్రిమూర్తులు

బనగానపల్లె రూరల్: తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు మంగళవారం నందవరం చౌడేశ్వరీ దేవిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీచక్రం వద్ద కుంకుమార్చన నిర్వహించారు.

ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బంద్



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు

బేతంచెర్ల: ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పాణ్యం సిమెంట్స్ జూనియర్ కళాశాల, వివేకానంద, జ్ఞాన సరస్వతీ, కళాశాలల్లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కళాశాల బంద్ నిర్వహించామని చెప్పారు. బంద్‌కు సహకరించిన కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని బంద్‌కు సహకరించాలని తహసీల్దారు అంజనాదేవిని కోరారు. కార్యక్రమంలో చిన్న శ్రీను, రాధాకృష్ణ, నరేంద్ర, మధుశేఖర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గిడ్డయ్య పాల్గొన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్: ఏఐఎస్ఎఫ్

బేతంచెర్ల: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో గురువారం విద్యాసంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉదయ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి,మధుకిరణ్‌లు మంగళవారం తెలిపారు. ఈ బంద్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా ఈ బంద్‌కు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగపేటలో త్వరలో ఉచిత వైద్యశాల

సంజామల: మండలంలోని మంగంపేటలో త్వరలో ఉచిత వైద్యశాల ఏర్పాటు కానుంది. గ్రామవాసి, నంద్యాలలో స్థిరపడ్డ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ అధినేత దస్తగిరి రెడ్డి సొంత డబ్బుతో వైద్యశాలను ఏర్పాటు చేస్తున్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలని తన తండ్రి పెద్ద తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం రూ.1.50 కోట్లతో వైద్యశాల నిర్మిస్తున్నారు. గ్రామ సమీపంలోని 2 ఎకరాల విస్తీర్ణంలో ఆస్పత్రి నిర్మించి వైద్యులను నియమించి మండల ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించనున్నారు.



దస్తగిరి రెడ్డి నిర్మిస్తున్న వైద్యశాల

విస్తృతంగా వాహనాల తనిఖీలు

ప్యాపిలి: ప్యాపిలి బైపాస్ రోడ్డులో వాహనాల తనిఖీలను పోలీసులు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఈ తనిఖీలను ముమ్మరం చేశారు. మంగళవారం ఎస్ఐ తిమ్మయ్య బైపాస్ రోడ్డులో పలు వాహనాలను తనిఖీ చేశారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: నక్షత్రం
శ్రీనివాస : నిన్నుకోరి

పశువుల దాణా పంపిణీ

ప్యాపిలి: మండలంలోని జలదుర్గం పశువైద్యశాలలో మంగళవారం పశువుల దాణాను రైతులకుపంపిణీ చేశారు. వైద్యాధికారి మాధవి చేతుల మీదుగా ఈ దాణాను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు 40కేజీల బస్తా పంపిణీ చేశామని వైద్యాధికారి మాధవి తెలిపారు. ప్రస్తుతం పంపిణీ చేసిన దాణా టీఎంఆర్ రకానికి చెందినది తెలిపారు. ఈ దాణా వినియోగం వల్ల పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి, పాల ఉత్పత్తి శాతం పెరుగుతుందన్నారు. జలదుర్గం, అలేబాదు, లక్ష్మితాండ, రాచర్ల గ్రామాల రైతులకు దాణా పంపిణీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐ సేవలు ప్రశంసనీయం


ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

డోన్(రూరల్): పట్టణానికి ఎస్ఐ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని డోన్ వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు సోమన్నగౌడ్, తాలూకా ఆర్గనైజింగ్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు కొనియాడారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులును సన్మానించారు. కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి, కటిక మధురావు, దాసన్న పాల్గొన్నారు.

'స్వయం ఉపాధితో రాణించాలి'

డోన్: నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధితో రాణించాలని డోన్ ఎస్‌బీఐ మేనేజర్ యశోధకృష్ణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల లబ్ధిదారులకు ఎస్‌బీఐ మేనేజర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల నుంచి ఇచ్చే సబ్సిడీ రుణాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు'

డోన్: డోన్ మున్సిపాలిటీ పరిధిలో అనధికారికంగా, అనుమతి పొందిన ప్లాన్‌కు భిన్నంగానిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు గడువు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మంగళవారం తెలిపారు. గతంలో 2015 మే 27 నుంచి 2016 జనవరి 31 మధ్యన తమ అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకొనుటకు మొదటి దశలో రూ.వెయ్యి చెల్లించి, రెండవ దశలో రుసుం చెల్లించకుండా ఉన్నవారు బీపీఎస్ పథకానికి అర్హులన్నారు. అలాంటి వారు 31లోపు అపరాధ రుసుంతో రెండో దశలో చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించి భవనాలను క్రమబద్ధీకరించుకోవాలన్నారు.

'పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత'

వెల్దుర్తి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని డీఎల్‌పీవో విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో జరుగుతున్న జీరో వేస్ట్ ప్రాజెక్టు క్రాష్ ప్రోగ్రామ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పొడిచెత్త, తడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామ పంచాయతీ ప్రాజెక్టుకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. దీని వల్ల గ్రామం పరిశుభ్రతగా ఉంటుందన్నారు. త్వరలోనే డంపింగ్‌యార్డును కూడా ఉపయోగతంలోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీసోర్స్‌పర్సన్ రవిచంద్రన్, శిక్షణ మేనేజర్ గిడ్డేష్, జేమ్స్ కృపవరం, సురేంద్రరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

●డీఎస్పీ బాబాఫకృద్దీన్


మాట్లాడుతున్న డీఎస్పీ

డోన్: పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని డోన్ డీఎస్పీ బాబాఫకృద్దీన్ సూచించారు. మంగళవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు శ్రీనివాసులు, జయశేఖర్‌లతో కలిసి డీఎస్పీ విలేఖరులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ క్లీన్ పట్టణంగా తీర్చిద్దేందుకు ప్రజలు సహకారాలు అందించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని ఫ్లైఓవర్ ఇరువైపులా, రైల్వే గేట్ల మధ్యన నో పార్కింగ్ బోర్డులు, వన్‌వే బోర్డులు, డివైడర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైవే కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ధర్మవరం సుబ్బారెడ్డి, డాక్టర్ సీతారామయ్య, కెవియస్ హాస్పిటల్, మహాలక్ష్మి హాస్పిటల్, నవ్య, రేవతి హాస్పిటల్స్ సహకారంతో 120బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి పోలీసు శాఖకు సహకారాలు అందించాలని కోరారు.

'షాదీఖానాకు కొత్త కమిటీని నియమించండి'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం, మైనార్టీ నాయకులు

డోన్: పట్టణంలో ముస్లిం సంక్షేమం కోసం నిర్మించిన షాదీఖానాకు కొత్త కమిటీని నియమించాలని మంగళవారం పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు తహసీల్దార్ మునిక్రిష్ణయ్యను కోరారు. ఆ మేరకు మంగళవారం ముస్లిం మైనార్టీ నాయకులు అ క్బర్‌బాష, అన్వర్, మౌలాలి, మహబూబ్‌బాషా, చాంద్‌బాషా తదితరులు వినతిపత్రం అందజేశారు. పేద ముస్లిం కోసం నిర్మించిన షాదీఖానాను కాంట్రాక్టర్ ఎక్బాల్ తన గుప్పెట్లో పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. పేద ముస్లింల వివాహాలు, ఇతర శుభకార్యాలు చేసుకోవాలన్నా షాదీఖానా ఇవ్వకుండా ఎక్బాల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. షాదీఖానా పేరుతో వ్యాపారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాడని పేర్కొన్నారు. సప్లయర్స్ సామాన్లు కాంట్రాక్ట్‌కు ఇచ్చి కమీషన్లు తీసుకుంటున్నాడని మండిపడ్డారు. గత 25ఏళ్ల నుంచి షాదీఖానా ఆదాయంకు సంబంధించి ఎలాంటి లెక్కలు చూపడం లేదని ఫిర్యాదు చేశారు. అందుకోసం కాంట్రాక్టర్ ఎక్బాల్‌ను కమిటీ నుంచి తొలగించి కొత్త కమిటీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ నాయకులు కోరారు.

వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక


టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

క్రిష్ణగిరి: మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు మంగళవారం టీడీపీలో చేరారు. కేఈ స్వగృహంలో మాజీ ఎంపీపీ కేఈ జయన్న ఆధ్వర్యంలో పోతుగల్లు వైసీపీ కార్యకర్తలు రాముడుగౌడ్, గంగాధర్‌గౌడ్, వెంకటేష్, జయన్న, రంగముని, శేఖర్, చిన్న ఎర్రమల, సురేంద్ర, మధులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కేఈ జయన్న మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆలంకొండ నబిసాహెబ్, టీడీపీ జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు కటారుకొండ మర్రి శ్రీరాములు పాల్గొన్నారు.

అందరికీ న్యాయం చేశారు


ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ గోపాలక్రిష్ణయ్యను సన్మానిస్తున్న దృశ్యం

డోన్: అందరికీ న్యాయం చేసి డోన్ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ గోపాలక్రిష్ణయ్య ప్రజల మన్ననలు పొందారని ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్ మార్కెట్ యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడ్ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని షాదీఖానాలో బదిలీపై వెళ్లిన ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ గోపాలక్రిష్ణయ్యకు ఆత్మీయ అభినందన సభ ధర్మవరం సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా గుణంతో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించారన్నారు. మురళీకృష్ణగౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసమే పనిచేసినే బ్యాంక్‌గా తీర్చిదిద్దిన ఘనత గోపాలక్రిష్ణయ్యకే దక్కిందన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు, రాష్ట్ర గ్రానైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యంగౌడ్, మైన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ఎల్‌మధు, ఆంజనేయగౌడ్, సీపీఐ రామాంజనేయులు, సప్తశైల రాజేష్, నాగభూషణంరెడ్డి, జగన్మోహన్, భానుసింగ్, రాజాలక్ష్మయ్య, మారుతి నరసింహులు, చిన్ననాగిరెడ్డి, గౌతమ్‌కుమార్‌రెడ్డి, విజయభట్టు, బైసానిరాజు, సత్యసేనారెడ్డి, ఎన్.రమేష్, తేజేశ్వరగుప్తా, పుల్లారెడ్డి, భాస్కర్‌గౌడ్, రంగనాయుడు పాల్గొన్నారు.

'క్రమశిక్షణే విజయానికి సోపానం'


మాట్లాడుతున్న మర్రి రమణ

డోన్(రూరల్): క్రమశిక్షనే విజయానికి సోపానం అని సాయిశ్రీ విద్యాసంస్థల అధినేత మర్రి రమణ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో సాయిశ్రీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాతపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత ప్రధానోపాధ్యాయులు నాగరవీంద్ర, కళావతి, సాయిశ్రీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాధేశ్యాం, సాయిశ్రీ డిగ్రీ కో-ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్రగౌడ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లోకనాథ్‌రావు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

డోన్: విద్యార్థులు క్రమశిక్షణ ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటారని పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రార్థన సమయం వారి ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాసులు విద్యార్థిని, విద్యార్థులు బ్యాగులు, పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రార్థన సమయం అధినేత జాన్‌ప్రభాకర్, పాఠశాల హెచ్‌ఎం సుం కన్న, ధనుంజయుడు, సురేష్, రాజు పాల్గొన్నారు.

'బంద్‌ను విజయవంతం చేయండి'

ప్యాపిలి: ఈ నెల 10న ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జయరాముడు, శివశంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలలో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

4

కర్నూలు సిటీ

కర్నూలు ● బుధవారం 9 ఆగస్టు 2017

దివ్యాంగులకు ఆర్థికసాయం పంపిణీ

కల్లూరు: గణేష్ ఎడ్యుకేషన్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పరుశురాముడు అధ్యక్షతన దివ్యాంగులకు ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం కల్లూరులోని త్యాగరాజ స్వామి ఆలయంలో 20 మంది మానసిక వికలాంగులకు రూ. 200తోపాటు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు తులసీదాస్, మహేష్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, జనార్దన్, గణేష్ పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- అభివృద్ధికి నోచుకోని పార్కు
- తీవ్ర మంచినీటి సమస్య
- పందుల స్వైర విహారం



అరోరా నగర్‌లో రోడ్డుపైనే చెత్తాచెదారం..



పార్కులో పెరిగిన పిచ్చిమొక్కలు

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని మాధవీ నగర్, అరోరా నగర్‌పై అధికారు లు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీ ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు దాటినా కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మాధవీ నగర్‌లోని చర్చి వీధిలో రోడ్లు, కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారు కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలో పందుల సంచారం అధికమైంది. కొందరు దుకాణ వ్యాపారులు తమ అంగళ్లలోని వ్యర్థాలను ఖాళీ ప్రదేశాల్లో వేస్తుండడంతో పందుల సంచారం అధికమైంది. మాధవీ నగర్‌లోని పార్కు అభివృద్ధికి నోచుకోకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఇక అరోరా నగర్‌లో రోడ్లపైనే చెత్త వేస్తున్నారు. గాలికి అదికాస్త కాలువల్లో పడి పూడిక నిండిపోతోంది. సమీప కాలనీల్లో మూడు, నాలుగు రోజులకోసారి నీరు వస్తోందని, నీటికోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ప్రజలు తెలిపారు. అధికారులు స్పందించి కాలనీల్లో రోడ్లు, కాలువలు నిర్మించాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పార్కు అభివృద్ధి చేయాలి



మాధవీ నగర్‌లోని పార్కును అభివృద్ధి చేసి ఆహ్లాదం కల్పించాలి. అధికారులు పట్టించుకోకపోవడంతో పార్కులో పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగి ఇబ్బందికరంగా మారింది. పిల్లలు ఆడుకోవడానికి సరైన పార్కులు లేకుండా పోయాయి.

- పార్వతి, మాధవీ నగర్

పారిశుధ్య పనులు చేపట్టాలి



అరోరా నగర్‌లో పారిశుధ్య పనులు చేపట్టాలి. ఇళ్లలోని చెత్తా చెదారం రోడ్లపై వేస్తుండడంతో అవి గాలికి కాలువల్లోకి వచ్చి పడుతోంది. కాలువల్లో మురుగునీరు పారకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. వీధుల్లో చెత్తాచెదారం శుభ్రం చేయడంలేదు. కుక్కలు, పందులు నియంత్రించాలి.

- గోపాల్, అరోరా నగర్

మంచినీటి సమస్య పరిష్కరించాలి



మంచినీటికి ఇబ్బందిగా ఉంది. మూడు, నాలుగు రోజులకోసారి కొళాయి నీరు వదిలితే ఎలా సర్దుకోవాలో అధికారులే చెప్పాలి. పనులు వదులుకొని నీటికోసం వేచి ఉండాల్సి వస్తోంది. కాలనీలో పందుల సంచారం అధికమైంది. ఊరికి దూరంగా పందుల కోసం షెడ్లు నిర్మిస్తామని అధికారులు చెబుతున్నా అవి ఎందుకో అమలు కావడంలేదు. **- కృష్ణ, మాధవీ నగర్**

సీ.క్యాంప్ రైతు బజార్

మంగళవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	36
బెండ	20
పచ్చిమిర్చి	40-46
కాకర	22
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	28
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	28
సీమవంకాయ	30
మునగ(1)	2
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	104	36	248	173
బెంగళూరు	23	29	192	192
చెన్నై	0	65	65	26
విజయవాడ	0	0	255	151

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

'క్రీడలతో మానసిక ఉల్లాసం'

కర్నూలు(రాజ్‌విహార్): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ ఎస్‌ఈ గౌరీశంకర్, ఓ అండ్ ఎం ఎస్‌ఈ కోటేశ్వరరావు ఉన్నారు. ఈ మేరకు వారు మంగళవారం ట్రాన్స్‌కో కార్యాలయం ఆవరణలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఏటా జనవరి 26వ రిపబ్లిక్‌డే, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని స్థాయిల ఉద్యోగులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రికెట్, క్యారమ్స్, చెస్, సంగీతం, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈఈలు నరసింహకుమార్, శ్రీనివాసులు, ఏడీఈలు రంగన్న, రాజులయ్య, శివకుమార్, ఏఈలు రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఏపీ జట్లు

కర్నూలు(స్పోర్ట్స్): బీహార్‌లోని పాట్నాలో ఈ నెల 10-13వ తేదీ వరకు జరిగే 4వ జాతీయ స్థాయి సీనియర్ రగ్బీ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఏపీ జట్లను రాష్ట్ర రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి సి.రామాంజనేయులు మంగళవారం ప్రకటించారు. మంగళవారం ఎంపీ టీజీ వెంకటేశ్ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు జి.సురేందర్, వివిధ జిల్లాల రగ్బీ సంఘం మేనేజర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పురుషుల జట్టు: బి.శంకర్, సద్దాంహుసేన్, భాస్కర్, మస్తాన్, వంశీకృష్ణ, సుమంత్, హేమంత్, సుమంత్, కిరణ్, కృపాశేఖర్, శ్రీకాంత్, ఆర్.శంకర్.

మహిళల జట్టు: కీర్తికేజియ, జయలక్ష్మి, సంధ్య, మమత, ఫమీద, తబిద, స్వరూప, స్వాతి, చందన, భారతి, వెంకటజ్యోతి, భారతి.

నూతన జీవితాన్ని ప్రారంభించండి

ఖైదీలతో న్యాయమూర్తి సోమశేఖర్



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎంఎ సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): ఖైదీలు జైలు నుంచి బయటకు వెళ్లిన తరువాత నూతన జీవితాన్ని ప్రారంభించాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, లోక్ అదాలత్ న్యాయమూర్తి ఎంఎ సోమశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక పంచలింగాల వద్ద ఉన్న జిల్లా జైలును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతుల గురించి అక్కడి అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఖైదీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు వస్తున్నారని, జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత మంచి నూతన జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి. నాగముని, జైలు సూపరింటెండెంట్ వరుణ్‌రెడ్డి, జైలర్ వీరేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ హరినాథ్ రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): మురుగు కాలువల్లో పూడికతీత పనులు గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ హరినాథ్ రెడ్డి ఆదేశించారు. మం గళవారం నగరంలోని బంగారుపేటలో మురుగు కాలువల్లో పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వివిధ కాలనీల్లో కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు నగరంలోని అన్ని వార్డుల్లో కాలువల్లో పూడికతీత పనులు కాంట్రాక్టర్లకు అప్పగించామని కమిషనర్ తెలిపారు. వివిధ కాలనీల్లో జరుగుతున్న పనులను ప్రజలు పర్యవేక్షించాలనీ, పనులు సక్రమంగా చేపట్టకపోతే ఫోన్ ద్వారా సమాచారం తెలపాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ మురళీ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

'డిటెన్షన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): పాఠశాలల్లో డిటెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం సమంజసం కాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములుగౌడ్, జి.రంగన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో సంస్కరణల పేరుతో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం దారుణం అన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు మూత వేశారన్నారు. డిటెన్షన్ విధానంతో పేద విద్యార్థులు విద్యకు దూరమై బాలకార్మికులుగా మారే ప్రమాదం ఉందన్నారు. డిటెన్షన్ విధానం అమలుపై విద్యావేత్తలు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి చర్చించకపోవడం శోచనీయమన్నారు. ఈ విధానాన్ని ఉసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

రోడ్ల విస్తరణకు సహకరించాలి: షబ్నంశాస్త్రి

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ సహాయ సిటీ ప్లానర్ షబ్నంశాస్త్రి కోరారు. మంగళవారం స్థానిక ఆనంద్ థియేటర్ సమీపంలోని ఈద్గా నుంచి కల్లూరు వక్కెర వాగు వరకు రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా 60 అడుగుల మేర విస్తరించనున్న ఈ రహదారి కిరువైపులా ఉన్న నిర్మాణాలను సుమారు అర కిలోమీటరు మేర ఎక్సవేటర్‌తో తొలగించారు. అలాగే రోడ్డును ఆక్రమించి నిర్మించిన అరుగులు, బంకులు తొలగించడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా షబ్నంశాస్త్రి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా రోడ్డు విస్తరించాల్సిన అవసరం ఉందనీ, లేనిపక్షంలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు సహకరిస్తే విస్తరణ పనులు వీలైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు.

కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఛైర్మన్ రమణ, శ్రీను, రాముడు, శేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'స్వాతంత్ర్య సమరయోధులను మరువరాదు'

కర్నూలు(రూరల్): స్వాతంత్ర్య ఫలాలను భారతావనికి అందించేందుకు విశేష కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులను మరువరాదని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. 75 వసంతాల క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఎంఆర్ వ్యాక్సిన్

కర్నూలు(హాస్పిటల్): గడ్డివీధి అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సెప్టెంబరు 8 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడంవల్ల తట్టు, నిమోనియా, విరేచనాలు, మెదడువాపు, కంటిలోపాలు, వినికిడి సమస్య, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ అలీ, జిల్లా మేనేజర్ ఎండీ ఫారూక్, శ్రీకాంత్, ఏఎన్ఎం సువర్ణ, శోభారాణి, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

టీడీఎస్‌పై అవగాహన పెంచుకోవాలి

వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ తాతారావు



మాట్లాడుతున్న తాతారావు, హాజరైన ఎస్ఈలు, డీఈలు, డీఏవోలు, పీఏవోలు

కర్నూలు(న్యూసిటీ): కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చిన జీఎస్టీ విధానాన్ని అనుగుణంగా టీడీఎస్ (టాక్స్ డిడక్షన్ సోర్స్) విధానంపై అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నులశాఖ జాయింట్ కమిషనర్ టి.తాతారావు అన్నారు. మంగళవారం సుంకేసుల రోడ్డులోని ఎన్‌వీఆర్ రెసిడెన్సీలో టీడీఎస్ విధానంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో తాతారావుతోపాటు, సెంట్రల్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సెంథిల్ కుమార్, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్లు గీతామాధురి, వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల్లో టీడీఎస్‌ను వసూలు చేస్తున్న అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ తాతారావు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులుచేసే కాంట్రాక్టర్లకు అదే శాఖలో పనులు మొత్తం పూర్తిగా అయిన తరువాత టీడీఎస్‌ను నేరుగా వసూలు చేసి సంబంధిత శాఖలకు పంపుతామని తెలిపారు. వ్యాట్ చట్టంలో టీడీఎస్‌ను వివిధ ప్రభుత్వ శాఖలు 5 శాతం వసూలు చేసేవని, జీఎస్టీ చట్టంలో దానిని వివరించారు. అయితే ఇటీవల జరిగిన జీఎస్టీ కౌన్సిల్‌లో 18 శాతానికి పెంచారని అమలాంతంగా 18 శాతాన్ని 12 శాతంగా నిర్ణయించాలని ప్రతిపాదనలు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ శాతం పన్ను వస్తుందో అదే శాతం పన్ను సంబంధిత శాఖలు వసూలు చేసి పీఏవోకు పంపించాలని ఆయన సూచించారు.

సదస్సులో వాణిజ్యపన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్రప్రసాద్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీ ట్రాన్స్‌కో, మున్సిపల్ కార్పొరేషన్, ఏపీఎస్ఆర్టీసీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీ.క్యాంప్ బస్టాప్ స్థలంపై వివాదం


పోలీసులతో వాగ్వాదానికి దిగిన డాక్టర్లు

కర్నూలు: నగరంలోని సీ.క్యాంప్ బస్టాప్ స్థలంపై వివాదం నెలకొంది. ఇటీవల నగరంలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ఎస్పీ గోపినాథ్ జెట్టి, మున్సిపల్ అధికారులు డీఎస్పీలతో కలిసి నగరంలో పర్యటించారు. ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సీ.క్యాంప్‌లోని బస్టాప్‌ను 108 కార్యాలయంలోకి మార్చాలని ప్రతిపాదించారు. ప్రధాన రోడ్డు పక్కనే సర్వీస్ రోడ్డు 15 అడుగుల మేర ఉండడంతో బస్సు నిలిపేందుకు అనుకూలంగా ఉంటుందని, ఆటో స్టాండ్ కూడా అక్కడే ఏర్పాటు చేస్తే సీ.క్యాంప్‌లో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గిపోతుందని భావించారు. అటు రెవెన్యూ అధికారులు, ఇటు మున్సిపల్ అధికారుల ఆదేశాలతో ట్రాఫిక్ డీఎస్పీ రామచంద్ర సీ.క్యాంప్ బస్టాప్‌ను 108 సమీపంలోకి రెండురోజుల కింద మార్చారు. దీంతో ఆటోవాలాలు కూడా తమ ఆటో స్టాండ్‌ను అక్కడే ఏర్పాటు చేసుకున్నారు. వీటి పక్కనే ప్రభుత్వ క్వార్టర్స్ ఉన్నాయి. ఇందులో పలువురు డాక్టర్లు, రెవెన్యూ అధికారులు నివాసం ఉంటున్నారు. ఈ క్వార్టర్స్‌లో నివాసం ఉండే మహిళా డాక్టర్ శాంతి బస్టాప్ ఏర్పాటు చేయడంపై అభ్యంతరాలు లేవనెత్తారు. ఎక్కడ పడితే అక్కడ బస్టాండ్‌లు, ఆటోస్టాండ్‌లు ఏర్పాటు చేస్తే తమకు ఇబ్బందిగా ఉంటుందని ట్రాఫిక్ డీఎస్పీతో మంగళవారం గొడవకు దిగారు. బస్టాప్ ఏర్పాటు చేస్తే పర్వాలేదు కానీ, ఆటో స్టాండ్ తొలగించాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే బస్టాప్‌ను ఇక్కడకు మార్చామని డీఎస్పీ చెబుతున్నా వినిపించుకోలేదు. చివరకు ఆటో స్టాండ్, ఆ పక్కనే ఉన్న పూలమొక్కలు తొలగిస్తామని డీఎస్పీ ఆమెకు సర్దిచెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను సమర్థించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే ఇలా దూషణలకు దిగడం సబబు కాదని పోలీసు సిబ్బంది వాపోతున్నారు.

మళ్లీ కరెంటు అంతరాయం..


కరెంటు లేక అల్లాడిపోతున్న రోగులు

కర్నూలు(హాస్పిటల్): ఆసుపత్రిలో హెచ్‌టీ ఫీజు పోవడంతో మంగళవారం మధ్యాహ్నం 12.36 గంటలకు కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది. దాదాపు 12.50 గంటల వరకు పెద్దాసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడ్డారు. జనరేటర్ల సహాయంతో అత్యవసర వార్డులు, సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌ను నడిపించారు. అయితే సాధారణ రోగులు ఉక్కపోతతో అల్లాడిపోయారు. పవర్ స్టేషన్‌లో తరచూ ఫీజులు ఎగిరిపోతున్నాయి. సమస్య జఠిలమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

'రేపు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి'

కర్నూలు(సి.క్యాంప్): పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా హాస్టళ్ల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కార్మిక కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఆనంద్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ హాస్టళ్ల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. మూసివేస్తున్న హాస్టళ్లను పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి యూనివర్సిటీకి రూ. 200 కోట్ల నిధులు విడుదల చేయాలన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, శివ, సురేష్, రమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా కేసులో నిందితులకు జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): నాటుసారాతో పట్టుబడిన ఇద్దరు నిందితులకు ఏడాది జైలు, జరిమానా విధిస్తూ కర్నూలు ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ కె.బాలకోటేశ్వరరావు మంగళవారం తీర్పు చెప్పారు. 2014 ఆగస్టు 1వ తేదీన ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ సమీపంలో నిందితులు బి.రాజునాయక్, డి.తిమ్మానాయక్ అనే వ్యక్తులు తమ మోటారు సైకిల్‌పై నాలుగు సంచుల్లో 60 లీటర్ల నాటుసారా ప్యాకెట్లు తీసుకొని వెళ్తుండగా ఎక్సైజ్ పోలీసులు వారిని పట్టుకున్నారు. ఆ తర్వాత కోర్టులో వారిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో నిందితులపై నేరం రుజువు కావడంతో ఏడాది కారాగారశిక్ష, ఒక్కొక్కరికి రూ. 10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ భాస్కర్‌రావు వాదించారు.

రైతుకు రుణం ఇవ్వకుంటే క్రిమినల్ కేసు

వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్‌కుమార్

కర్నూలు(అగ్రికల్చర్): నిబంధనల ప్రకారం అర్హులైన రైతులందరికీ బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాల్సిందేనని, లేకుంటే కేసులు నమోదు చేయవచ్చని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖరీఫ్ వ్యవసాయ పంటల స్థితిగతులపై మంగళవారం ముఖ్యకార్యదర్శి జేడీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖరీఫ్‌కు సంబంధించి రైతులకు పంపిణీ చేయాలనుకున్న రుణ లక్ష్యం, ఇప్పటి దాకా సాధించింది తదితర వివరాలను జేడీ ఉమామహేశ్వరమ్మ ముఖ్య కార్యదర్శికి వివరించారు. రుణం ఇవ్వని బ్యాంకులపై రైతుల ద్వారా తనకు ఫిర్యాదు పంపాలని ఆదేశించారు. రైతు సాగుచేసే పంట నమోదు సక్రమంగా జరగడంలేదని, పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ సాగు లక్ష్యాన్ని త్వరలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. కౌలు రైతుల వ్యవహార నామాన్ని మార్చాలని వ్యవసాయదారుడని వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు. కమిషనర్ హరిజవహర్ ప్రభుత్వ కార్యక్రమాల అమలును సమీక్షించారు. రైతురథం, వ్యవసాయ యంత్రీకరణ, ప్రత్యామ్నాయ పంటల సాగు వర్షాభావం తదితర వాటి గురించి జేడీలు తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

'శ్రీరామ థియేటర్‌లో మహేష్ జన్మదిన వేడుకలు'


మల్లికార్జున రావు

కర్నూలు (కల్చరల్): శ్రీరామ థియేటర్‌లో బుధవారం నిర్వహించనున్న సినీహీరో మహేష్ బాబు సన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని హీరో కృష్ణ ఫ్యాన్స్ సీనియర్ అభిమాని, శ్రీనివాస ఫ్లోర్స్ అధినేత బీవీ.మల్లికార్జున రావు సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులకు పిలుపునిచ్చారు. మంగళవారం మాధవీ నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక శ్రీరామ థియేటర్‌లో కేక్ కటింగ్ ఉంటుందని తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంకులో మహేష్ బాబు, కృష్ణ అభిమానుల తో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహేష్‌బాబు జన్మదిన వేడుకల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గాయత్రి ఎస్టేట్‌లో పార్కు అభివృద్ధి చేస్తాం

మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి


అధికారులతో చర్చిస్తున్న కమిషనర్ హరినాథ్‌రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని గాయత్రీ ఎస్టేట్‌లో పార్కు అభివృద్ధి చేసి కాలనీ వాసులకు ఆహ్లాదం పంచుతామని మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి గాయత్రీ ఎస్టేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో పార్కు అభివృద్ధి చేయాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేయగా ఆ మేరకు కమిషనర్ స్పందించారు. అక్కడికక్కడే మున్సిపల్ ఇంజనీర్లతో చర్చించి పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో శంకర్, ఏఈలు శ్రీనివాస నాయుడు, నరేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

13న నృత్య, వేషధారణ పోటీలు

కర్నూలు (కల్చరల్): ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 17వ జాతీయ స్థాయి సాంస్కృతిక మేళాలో భాగంగా ఈనెల 13న కృష్ణాష్టమిపై నృత్య రూపక పోటీలు, వేషధారణ పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలు, ప్రదర్శనలు స్థానిక కృష్ణానగర్ రైల్వే గేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీల్లో 4-10 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులను సబ్ జూనియర్లుగా, 11-15 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులను జూనియర్లుగా, 15 సంవత్సరాల పైబడిన వారిని సీనియర్లుగా పరిగణిస్తామని తెలిపారు. ప్రతి విభాగం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసాపత్రాలు ఇస్తామని రాయపాటి తెలిపారు. వివరాలకు శ్రీరామ థియేటర్ సమీపంలోని నైస్ కంప్యూటర్స్‌లో లేదా, సెల్: 9396861308లో సంప్రదించాలని కోరారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

కర్నూలు: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక మదర్‌థెరిస్సా బీఈడీ కళాశాలలో మంగళవారం ఎల్‌పీజీ సిలిండర్ల వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి బసిరెడ్డి, సిబ్బంది దేవన్న, మోహన్, రామాంజనేయులు, ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌లు పాల్గొన్నారు.



నాణ్యత గాలికి..

● 14 నెలలకే దెబ్బతిన్న ఉల్చాల రహదారి


దెబ్బతిన్న రోడ్డు

కర్నూలు(రాజ్‌విహార్): రోడ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించడం లేదు. నాణ్యత పరిశీలించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రజాధనం వృథా అవుతోంది. గుంతలు తేలిన రోడ్లపై ప్రయాణించడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

అడుగడుగునా గుంతలే..

బళ్లారి రోడ్డు నుంచి ఉల్చాల గ్రామం వరకు 10.కి.మీ రోడ్డును 2016లో వేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం అప్పట్లో రూ. 102 లక్షలు కేటాయించింది. జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి అనుచర వర్గం కాంట్రాక్టు దక్కించుకుని జూన్ 2016లో రోడ్డు నిర్మించారు. వేసిన 14 నెలలకే ఎన్‌టీఆర్ నగర్ నుంచి ఉల్చాల గ్రామం వరకు గుంతలు తేలాయి. ఫలితంగా వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నాయి.

తూతూ మంత్రంగా తనిఖీలు

రహదారి నిర్మాణాన్ని క్వాలిటీ కంట్రోల్ విభాగం తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే డబ్బు రికవరీకి చేయాలి. అయితే తూతూమంత్రంగా తనిఖీలు చేసి నామమాత్రపు రికవరీలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డును బాగుచేయిస్తాం

ఉల్చాల రహదారి నిర్మాణం మెయింటెనెన్స్ కాల పరిమితి ఇంకా 6 నెలలు ఉంది. కాంట్రాక్టర్‌తో దెబ్బతిన్న రహదారిని బాగుచే



యిస్తాం. గుంతలు పూడ్చివేయిస్తాం. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. ముఖ్యంగా ఈర్లదిన్నె ఇసుక పాయింట్‌కు అనుమతి ఇవ్వడం వల్ల టన్నెజీకి మించి భారీ వాహనాలు, ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు వల్ల రోడ్డు దెబ్బతినే అవకాశం ఉంది.

- సిద్దారెడ్డి, డీఈఈ ఆర్ అండ్ బీ:

గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు

● టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్


ప్రసంగిస్తున్న నాగేశ్వరరావుయాదవ్, బత్తిన వెంకటరాముడు తదితరులు


కర్నూలు(కార్పొరేషన్): వైసీపీ నాయకుల ప్రవర్తన గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్న చందంగా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పా మోహన్ రెడ్డి, ఆయన అనుచరులు సోమవారం చేసిన హడావుడి విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి టీడీపీ, ముఖ్యమంత్రిపైనా లేనిపోని ఆరోపణలు చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ఏకంగా ముఖ్యమంత్రిని కాల్చమని చెప్పడం నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. ఎన్నికల నామినేషన్ల పరిశీలనలో సాంకేతిక పరమైన అనుమానాలు నివృత్తి చేసుకొనేందుకు ఉన్నతాధికారులను సంప్రదిస్తే, తమ నామినేషన్లు చెల్లకుండా చేశారని ముఖ్యమంత్రిపై బురద చల్లే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమని నాగేశ్వరరావుయాదవ్ ప్రశ్నించారు. సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు జంపాల మధుసూదన్ రావు, పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్యారమ్స్ చెస్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న సీఐ మధుసూదన్‌రావు

కర్నూలు(స్పోర్ట్స్): కర్నూలు యునైటెడ్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో చెస్, క్యారమ్స్ పోటీలలో విజేతలకు జ్ఞాపికలను మంగళవారం సీసీఎస్ సీఐ మధుసూదన్‌రావు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సాధారణమని, ఓటమి గెలుపునకు నాంది అని పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడు బీమేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్టేడియంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు క్లబ్ కమిటీతో చర్చించి రూ. లక్ష సాయం అందజేస్తామన్నారు. రాష్ట్ర ఒలింపిక్ సంఘం అడహక్ కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాటాడారు. కార్యక్రమంలో క్లబ్ గేమ్స్ కార్యదర్శి చెన్నకేశవరాజు, కల్చరల్ కార్యదర్శి సీహెచ్ క్రిష్టఫర్, ట్రెజరర్ సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

డీఎస్‌డీవోగా జగన్నాథరెడ్డి



కర్నూలు(స్పోర్ట్స్): జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా కనం జగన్నాథరెడ్డిని నియమించారు. కలెక్టర్ సత్యనారాయణ నుంచి ఆయన నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కనంపల్లెకు చెందిన జగన్నాథరెడ్డి బాస్కెట్‌బాల్ కోచ్‌గా 16 ఏళ్ల అనుభవం ఉంది. గతంలో కరీంనగర్, కాకినాడలో ఇన్‌చార్జ్ డీఎస్‌డీవోగా పనిచేశారు. 2012 ఇండియన్ బాస్కెట్‌బాల్ కోచ్‌గా ఇరాన్‌లో పాల్గొన్నారు. 26 సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జట్టు కోచ్‌గా వ్యవహరించారు. 80 మంది జాతీయ స్థాయి క్రీడాకారులను ఉత్తమ శిక్షణనిచ్చి మంచి క్రీడాకారులుగా తయారు చేశారు. రెండేళ్ల నుంచి ఇన్‌చార్జ్ డీఎస్‌డీవో స్పెషల్ కలెక్టర్ (హంద్రీనీవా) మల్లికార్జునుడు కొనసాగారు.

మద్యం తాగి పోలీసులను గాయపరిచిన కేసులో జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): మద్యం తాగి దారిన వెళ్లే వారిపై దాడి చేయడంతో పాటు పోలీసులను గాయపర్చిన వ్యక్తికి న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు. 2012లో స్థానిక టూటౌన్ సమీపంలోని జాస్మిన్ హోటల్ సమీపంలో స్థానిక కొత్తపేటకు చెందిన షేక్‌ఖాజాహుసేన్ రాత్రి 9 గంటల సమయంలో మద్యం తాగి దారిన వెళ్తున్న వారిపై దాడిచేశాడు. సమాచారం తెలుసుకున్న క్యూఆర్‌టీ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకోవడానికి యత్నించారు. షేక్‌ఖాజాహుసేన్ తిరగబడడంతో ఏఎస్‌ఐ రామయ్య, కానిస్టేబుళ్లు సురేంద్రబాబు, శ్రీనివాసులపై దాడిచేశాడు. క్యూఆర్‌టీ వాహనం లైట్లను పగులగొట్టి పరారయ్యాడు. కొద్దిరోజులకు పోలీసులు షేక్‌ఖాజాహుసేన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.

కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో కర్నూలు జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.బాలకోటేశ్వరరావు రెండేళ్ల జైలుశిక్ష, రూ. 9 వేల జరిమానా విధించారు.

విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక బి.తాండ్రపాడు జీపీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం మొదటి రోజు ప్రారంభమైన ఎంసెట్ (బైపీసీ స్ట్రీమ్) కౌన్సిలింగ్‌లో 198 మంది విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించినట్లు ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 22 మంది హాజరయ్యారన్నారు. బుధవారం 30,001 నుంచి చివరి ర్యాంక్ వరకు విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలన్నారు.

ఆల్ ఇండియా ర్యాంకర్‌ను అభినందించిన ఎంపీ టీజీ


నవీన్ కుమార్‌ను అభినందిస్తున్న ఎంపీ టీజీ వెంకటేశ్)

కర్నూలు(ఎడ్యుకేషన్): ఐసీఏఐ ప్రకటించిన సీఏ-ఐపీసీసీ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో 23వ ర్యాంక్ సాధించిన కర్నూలు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ విద్యార్థి నవీన్‌కుమార్‌ను ఎంపీ టీజీ వెంకటేశ్ అభినందించారు. జీఎస్‌టీ నేపథ్యంలో ప్రస్తుతం చార్టర్డ్ అకౌంటెంట్లకు మంచి డిమాండ్ ఆయన పేర్కొన్నారు. మాస్టర్ మైండ్స్ సంస్థ ప్రిన్సిపాల్ శివనాగేశ్వర్‌రావు, షేక్ రియాజ్ బాషా, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా అభినందించారు.

'పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి'


కాలువలను శుభ్రం చేయిస్తున్న ఈవోఆర్‌డీ

కల్లూరు: పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ఈవోఆర్‌డీ నూర్జహాన్ ఆదేశించారు. మంగళవారం సల్కాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామంలో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. రోడ్లపై నీళ్లు పోయరాదని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని గ్రామస్థులను కోరారు. కార్యదర్శి శ్రీనివాసులు, మద్దిలేటి కార్యక్రమంలో ఉన్నారు.

వర్షాలు కురవాలని పూజలు


తుంగభద్ర నది నుంచి బిందెలతో నీళ్లు తెస్తున్న పందిపాడు గ్రామస్థులు

కల్లూరు: వర్షాలు కురవాలని పందిపాడు గ్రామ ప్రజలు మంగళవారం తుంగభద్ర నది నుంచి బిందెలతో నీళ్లు తెచ్చి వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన ఆలయాల్లో పూజలు చేశారు. వరుణడు కరుణిస్తే రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉంటారని పేర్కొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

ఓర్వకల్లు: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములుగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి రమేష్ కోరారు. మంగళవారం ఓర్వకల్లులో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మూసివేతను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఇంతియాజ్, అనిల్, శివ, కేశవ పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

గంటపాటు రోడ్డుపై బైఠాయింపు ● ట్రాఫిక్‌కు అంతరాయం ● కమిషనర్ హామీతో ఆందోళన విరమణ




ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన ప్రజలు, కమిషనర్‌ను చుట్టుముట్టిన మహిళలు

గూడూరు: గుక్కెడు తాగునీటి కోసం ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. గంటపాటు రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోయింది. చివరకు ఎస్ఐ పవన్‌కుమార్ జోక్యం చేసుకొని కమిషనర్ నయూమ్ అహమ్మద్ హామీతో మహిళలు ఆందోళన విరమించారు. వివరాల్లోకి వెళితే గూడూరు నగర పంచాయతీ పరిధిలోని పడమర బీసీ కాలనీకి చెందిన వందలాది మంది మహిళలు, పురుషులు కౌన్సిలర్ అస్లాం ఆధ్వర్యంలో మంగళవారం ఖాళీ బిందెలతో పాతబస్టాండ్ కూడలి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కాలనీలోనే సంధ్యాల మంచినీటి పథకం సంప్‌వెల్ ఉన్నప్పటికీ నెలల తరబడి నీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నా కమిషనర్ నయూమ్ అహమ్మద్‌తో పాటు పబ్లిక్ హెల్త్ ఏఈ పట్టించుకోవడం లేదని అందువల్లే రోడ్డుపై బైఠాయించి నీటికోసం నిరసనకు దిగామని పేర్కొన్నారు. కమిషనర్, ఏఈలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాలనీలోని బోర్లలో నీరు ఉందని, ఆ నీటిని కాలనీవాసులకు సరఫరా చేయడంలో నగర పంచాయతీ అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. సంప్‌వెల్ నుంచి కోడుమూరు పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తున్న ఎన్‌డబ్ల్యూఎస్ అధికారులు చెంతనే ఉన్న కాలనీకి మాత్రం నీటిని సరఫరా చేయడం లేదని ఆరోపించారు. తాగునీరు అందించకపోతే ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ఎస్ఐ పవన్‌కుమార్ రంగంలోకి దిగి కమిషనర్ నయూమ్ అహమ్మద్‌తో చర్చలు జరిపారు. చివరకు నీటి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

గ్రామాల్లో సర్వే నిర్వహించాలి: ఎంపీడీవో

కోడుమూరు(రూరల్): స్వచ్ఛభారత్ మిషన్ కింద గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి వెంటనే మంజూరు చేయనున్నట్లు ఎంపీడీవో ఆదయ్య తెలిపారు. కృష్ణాపురం మినహా 12 గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ మేరకు పంచాయతీ సెక్రటరీ, వీడీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశమయ్యారు. మరుగుదొడ్లు లేని లబ్ధిదారులకు జియో ట్యాగింగ్ చేసి కట్టించుకునేలా చూడాలని సూచించారు. అంతకుముందుగా జాబ్‌కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా దరఖాస్తుతో పాటు తీసుకోవాలని చెప్పారు. పరిశీలన అనంతరమే బిల్లుకు సిఫార్సు చేస్తారని, తప్పుల తడకగా ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీవో మోదిన్ సాహెబ్, ఏపీఎం వీరన్న, ఈసీ రాగిణి పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత: కమిషనర్

గూడూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కమిషనర్ నయూమ్ అహమ్మద్ అన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ఆయా కాలనీల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. చెత్త కుండీల దగ్గర వేసిన వ్యర్థ పదార్థాలను ట్రాక్టర్ల ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, వెంకటేశ్వర్లు ఉన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

పంటల నమోదు పకడ్బందీగా చేయండి: తహసీల్దార్

కోడుమూరు(రూరల్): ఈ ఏడాది ఖరీఫ్‌లో వేసిన ముందస్తు పంటలను ఆన్‌లైన్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం కార్యాలయంలో వీఆర్వోు, ఎంపీఈఏవోలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంట పొలాల్లో ఎంతమేర విస్తీర్ణంలో ఏయే పంటలు వేశారో పకడ్బందీగా నమోదు చేయాలని తప్పుల తడకకు ఆస్కారం ఉండకూడదని హెచ్చరించారు. వ్యవసాయాధికారి అక్బర్‌బాషా మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో నష్టపోయిన 13,939 మంది రైతులకు రూ. 12.78 కోట్లు మంజూరు కాగా 12,574 మంది రైతులకు రూ. 11.71 కోట్లు ఖాతాలలో జమ అయ్యాయని, ఇంకా 1,365 మంది రైతులు వివిధ కారణాల చేత బ్యాంకు ఖాతాలు అందించలేదని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఓర్వకల్లు: ఓర్వకల్లు గ్రామ సమీపాన సుబ్బారెడ్డి డాబా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కన్నమడకల గ్రామానికి చెందిన కృష్ణ, మిడుతూరు మండలం చౌట్కూరు గ్రామానికి చెందిన చాంద్‌బాషా ద్విచక్ర వాహనంపై కర్నూలు నుంచి కన్నమడకలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కుక్క అడ్డం రావడంతో దానిని ఢీకొట్టి కిందపడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ చంద్రబాబునాయుడు సందర్శించారు.



క్షతగాత్రులకు చికిత్స నిర్వహిస్తున్న 108 సిబ్బంది

క్రీడా మైదానాల పరిశీలన

కోడుమూరు(రూరల్): మండలంలోని అమడగుంట్ల కోడుమూరు బాలుర ఉన్నత పాఠశాలలో కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడాశాలకు ఆటస్థలాలను అధికారులు పరిశీలించి కొలతలు వేయించారు. ఎంపీడీవో ఆదయ్య, ఏపీవో మోదిన్ సాహెబ్, ఈసీ రాగిణి పాఠశాలలను సందర్శించి క్రీడాశాలకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఆటస్థలాలు అభివృద్ధి చేసి వినియోగంలోకి తెస్తామని తెలిపారు.



గ్రౌండ్ కొలతలు వేయిస్తున్న అధికారులు

రైతులు ట్యాంకును సద్వినియోగం చేసుకోవాలి: ఏపీవో

సి.బెళగల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు నిర్మించే వ్యవసాయ ట్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో కేజనాయక్ సూచించారు. మండలంలోని పోలకల్, సి.బెళగల్, బురాన్‌దొడ్డి, గొల్లలదొడ్డి గ్రామాల్లో నిర్మించిన వ్యవసాయ ట్యాంకులను పరిశీలించారు. వ్యవసాయ ట్యాంకుల నిర్మాణం వల్ల రైతులకు అధిక శాతం కూరగాయల పంటలపై మొగ్గు చూపుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఈసీ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు రామశంకర్, కిశోర్‌కుమార్, అరుణ ఉన్నారు.



వ్యవసాయ ట్యాంకును పరిశీలిస్తున్న ఏపీవో

'నిర్మాణాలకు స్థలం కేటాయించండి'



తహసీల్దార్‌తో సమావేశమైన ఎంపీడీవో

గూడూరు: మండలంలోని ఆర్.కానాపురం, పెంచికలపాడు, మల్లాపురం, గుడిపాడు గ్రామాలకు సంబంధించి చెత్తతో సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను కేటాయించాలని ఎంపీడీవో షేక్ అమానుల్లా, ఈవోఆర్డీ నాగేశ్వర రెడ్డి, ఈసీ మధుసూదన్‌రావు, తహసీల్దార్ శివశంకర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ స్థలం ఉంటే పరిశీలిస్తామని హామీనిచ్చారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం



మద్యం బాటిళ్లు చూపుతున్న ఎస్ఐ

ఓర్వకల్లు: మండలంలోని పూడిచర్ల గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి మంగళవారం గార్గేయపురం నుంచి పూడిచర్లకు 26 మద్యం బాటిళ్లు తీసుకెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో బెల్టుషాపులో అమ్మేందుకు వీటిని తీసుకెళ్తున్నాడని గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పొదుపు ఉద్యమం అభినందనీయం'

ఓర్వకల్లు: పొదుపు ఉద్యమ స్ఫూర్తి అభినందనీయమని త్రిపుర రాష్ట్ర బ్యాంకర్ల బృందం ప్రశంసించింది. మంగళవారం ఓర్వకల్లులోని మండల సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించారు. వారికి మండల సమాఖ్య గౌరవ సలహాదారులు విజయభారతి, పొదుపు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బృందంతో విజయభారతి మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన పొదుపు ఉద్యమం అంచలంచెలుగా ఎదిగి 1050 సంఘాలతో 10 వేల మంది సభ్యులతో మండల ఐక్యసంఘం రూ. 65 కోట్ల టర్నోవర్‌తో నడుపుతోందన్నారు. పొదుపు మహిళలు బ్యాంకుల్లో రుణాలు పొంది వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ రుణాల్ని తిరిగి సక్రమంగా చెల్లిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. బృందం సభ్యులు మాట్లాడుతూ బ్యాంకుల్లో లావాదేవీలు, చెల్లింపు విధానాలు సక్రమంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన

కోడుమూరు(రూరల్): మండలంలోని పులకుర్తిలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదిగలంతా ఐక్యమత్యంతో ఉండాలని, ఏబీసీడీ వర్గీకరణ సాధనకై పోరాటం సాగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, తగిన సమయంలో గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకులు ఏబీసీడీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శుభాకర్, సురేష్, హనుమన్న, మారెప్ప, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

'రక్షాబంధన్ ప్రత్యేక పండుగ'

ఓర్వకల్లు: పవిత్ర భారతదేశంలో జరుపుకునే పండుగలన్నింటిలో ఒక ప్రత్యేకమైన సందేశాన్నిచ్చే పర్వదినం ఈ రక్షాబంధన్ పండుగ ఆధ్యాత్మిక రహస్యమని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బీకే అపర్ణ అన్నారు. ఓర్వకల్లులో మంగళవారం మండల కార్యాలయాల్లో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని ఈ సందర్భంగా ఎంపీడీవో మాధవీలత, తహసీల్దార్ శ్రీనాథ్, ఎస్ఐ చంద్రబాబునాయుడు, ఆయా కార్యాలయాల అధికారులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాధాకృష్ణ, బీకే వెంకటేష్, ఈవోఆర్డీ తిమ్మక్క, సూపరింటెండెంట్ సరస్వతమ్మ, టైపిస్ట్ మల్లేశ్వరి, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు రజాక్, రమణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో మాధవీలతకు రక్షాబంధన్ కడుతున్న బీకే అపర్ణ

హనుమాపురంలో నాటు సారా స్వాధీనం

పెద్దకడుబూరు : మండలంలోని హనుమాపురానికి చెందిన బోయ మారెమ్మ నుంచి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నామని ఎస్‌ఐ శివాంజిల్ మంగళవారం విలేఖరులకు తెలిపారు. బోయ మారెమ్మ సారా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకొని సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారాను, ఆమెను ఎక్సైజ్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని కంబళదిన్నె, మేకడోణ, హానుమాపురం గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న ఈరన్న, నాగప్ప, నాగేంద్ర, వడ్ల ఖాజ, హారిజన ఆంజనయ్య, రంగన్న, మునెమ్మ అనే వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహాశీల్దార్ నాగరాజు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

మూలరాములకు బంగారు దీపాలు

మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో నిత్యం పూజలు అందుకుంటున్న మూలరాములకు పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులకు వచ్చిన కానుకలు ద్వారా రూ. కోటి రూపాయలతో రెండు దీపాలను తయారు చేయించారు.అదేవిధంగా మలేషియాకు చెందిన ఆనంద్, గణేష్ అనే భక్తులు 16 కేజిల రూ. 6.50 లక్షలు విలువ చేసే రజత కవచాలను అందజేశారు.


పుస్తకావిష్కరణలో




వెండి కవచాలు అందజేస్తూ..



కన్నడిగుల పాదయాత్ర

మంత్రాలయం రూరల్ : మంత్రాలయం రాఘవేంద్రస్వామి 346వ ఆరాధనోత్సవాల్లో భాగంగా కర్ణాటకలోని సిరుగుప్పకు చెందిన 250మంది కన్నడిగులు మంత్రాలయంకు మంగళవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఆదివారం రోజు ఉదయం బయల్దేరి మంగళవారం మంత్రాలయంకు చేరుకున్నట్లు తెలిపారు. రాఘవేంద్రస్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర ఇప్పటీ 32సంవత్సరాలుగా నడుచుకుంటూ వస్తున్నట్లు తెలిపారు. ఇలా నడి చుకుంటూ ఆరాధనోత్సవాలకు రావడం అనవాయితీ.

టీకాలను తప్పక వేయించండి

కోసిగి రూరల్ : తట్టు, రూబెల్లా వ్యాధులకు సంబంధించిన ఎంఆర్ టీకాలను తప్పక వేయించుకోవాలని కోసిగి వైద్యులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొలమానుపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు టీకాలను వేశారు. తొమ్మిది నెలల నుండి 15సంవత్సరాల లోపు పిల్లలు వేసుకొని వ్యాధుల బారిన పడకుండా, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. పురాతనమైన పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధించాలని టర్న్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాజుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం నరసన్న పాల్గొన్నారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

మంత్రాలయం రూరల్ : మండలంలోని వగరూరు, చిలకలడోణ గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చుకోవాలని ఎంపీడీవో మధుసుధన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైన తెలిపిన రెండు గ్రామాలు ఓడీఎఫ్ గ్రామాల కింద మంజూరైయ్యాయని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. నిర్మాణం పూర్తైన వాటికి జీయోట్యాగింగ్ చేశారు. మరుగు దొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ మల్లికార్జున, కార్యదర్శులు నౌసన్న, తబిత, సర్పంచ్ ఏసన్న, అనుమంతు, రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉరుకుంద ఈరన్న సన్నిధిలో ఎంపీ టీజీ


మాట్లాడుతున్న ఎంపీ టీజీ వెంకటేష్

కౌతాళం : శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ఉరుకుంద ఈరన్న (నరసింహ) స్వామిని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం టీజీ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాలువ, పూలమాలలతో సత్కరించి స్వామి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్షకుడు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకుడు ఈరప్ప స్వామి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి బదిలీ నిలిపివేయాలి

పాఠశాల ఎదుట విద్యార్థులు, గ్రామస్థుల ధర్నా

కోసిగి రూరల్ : మండల పరిధిలోని వందగళ్లు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ధనురాజ్ బదిలీని నిలిపివేయాలని గ్రామస్థులు, విద్యార్థులు మంగళవారం పాఠశాల ఆవరణంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు గత నాలుగు సంవత్సరాల నుంచి వందగళ్లలో విధులు నిర్వహిస్తున్నాడని, గతంలో 350మంది విద్యార్థులు ఉండేవారని, ఆయన విధుల్లోకి చేరిన తరువాత 500లకు పైగా విద్యార్థుల హాజరు శాతం ఉందన్నారు. పాఠశాలలో మౌళిక వసతులు, ఉన్నత పాఠశాల అప్‌గ్రేడ్ వంటివి కృషి చేశారన్నారు. బదిలీ విషయమై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అయితే జిల్లా విద్యాధికారితో మాట్లాడామన్నారు. అయితే ప్రస్తుతం బదిలీల్లో పెద్దకడుబూరు మండలం కంబళదిన్నె గ్రామానికి బదిలీ చేశారని, వెంటనే జిల్లా అధికారులు బదిలీ నిలిపివేసి


పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్థులు

తటస్థంగానే ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈరమ్మ, ఎంపీటీసీ లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

కౌతాళం : మండలంలోని అయా గ్రామాల్లో మంగళవారం గ్రామస్థులు వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్ర మైన కౌతాళంలోని ఉప్పరవీదిలో వెలసిన మారెమ్మ అవ్వకు 101బిందెలతో జలాభిషేకం చేసి వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నదిచాగి, అగసలదిన్నె, మరళి గ్రామాల్లో సప్తభజనల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహాకులు పాల్గొన్నారు.

'పిల్లలను బడిలో చేర్పించాలి'

కోసిగి : పిల్లలను బడిలో చేర్పించాలని సర్వశిక్ష అభియాన్ జిల్లా ప్రణాళిక అధికారి మారుతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంఈవో భవనంలో సీఆర్‌పీ, ఐఆర్‌పీ ఉపాధ్యాయులకు ఎంఈవో ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే విద్యలో వెనుకబడిన ఈ మండలం, ప్రతి ఉపాధ్యాయుడు సీఆర్‌పీ, ఐఆర్‌పీలు గ్రామాల్లో ప్రతి ఇళ్లు తిరిగి పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలన్నారు. రెండు నెలల్లోగా బడిబయట ఉండే పిల్లల జాబితాను తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంకు పంపాలని సూచించారు. చిత్తశుద్ధితో పనిచేస్తే సంపూర్ణ అక్షరాశ్యత మండలంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు, ఐఆర్‌పీలు పాల్గొన్నారు.

సర్వేను వేగవంతం చేయండి: ఎంఈవో

మంత్రాలయం : బడి బయట ఉన్న విద్యార్థుల పూర్తి వివరాలను త్వరితగతంగా సర్వే నిర్వహించాలని ఎంఈవో ఈరన్న కోరారు. మంగళవారం స్థానిక ఆర్‌సీఎం పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్‌ఎస్‌ఏ కో- ఆర్డినేటర్ మారుతి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. మంత్రాలయం మండలంలో ఇప్పటి వరకు 16శాతం మాత్రమే సర్వే చేయడం జరిగిందని, పూర్తి స్థాయిలో సర్వే చేసి నివేదిక అందజేయాలన్నారు. ఈనెల 10వ తేదిలోగా పూర్తి స్థాయిలో నివేదిక అందజేయకపోతే చర్యలు తప్పవన్నారు.

కోసిగిలో చౌడేశ్వరి దేవి ఉత్సవాలు

కోసిగి : మండల కేంద్రమైన కోసిగిలోని 3 వార్డులో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం నుంచి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఉదయం పంచమృతాభిషేకం, తుంగభద్ర నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో ప్రత్యేక పూజలు చేశారు. పద్మసాలె కుల బాంధవులు ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చన, బిల్వార్చన, నైవేద్యంలతో మొక్కుబడులు తీర్చుకున్నారు. నేడు చౌడేశ్వరి దేవి జ్యోతిల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు ఓం ప్రకాష్, పుల్లయ్య, రామస్వామి పేర్కొన్నారు.

ఉరుకుంద ఈరన్న హుండీ లెక్కింపు

కౌతాళం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుందలో వెలసిన శ్రీ ఈరన్న (నరసింహ) స్వామి ఆలయ హుండి లెక్కింపు కార్యక్రమం మంగళవారం బందోబస్తు మధ్య స్థానిక కాలక్షేప మండపంలో లెక్కించారు. ఈ లెక్కింపులో భక్తులు స్వామికి నగదు రూపంలో రూ. 27,33,034లు, బంగారం 7.3గ్రా, వెండి 9.3కిలోలను కానుకలుగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప, ఆలయ ఈవో మల్లికార్జున ప్రసాద్, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగనాథం, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, పాలక మండలి సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల సేవలో.. ఏపీజీబీ

మంత్రాలయం : రాఘవేంద్రస్వామి 346వ ఉత్సవాల్లో భాగంగా వస్తున్న భక్తుల సౌకర్యార్థమై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వినూత్నంగా సేవలందించేందుకు ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా మఠం వద్ద నగదు కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మఠం మేనేజరు శ్రీనివారావు కౌంటర్‌ను ప్రారంభించారు. ఆ శాఖ మేనేజరు రఘురామ్‌శర్మ మాట్లాడుతూ భక్తులు ఏ బ్యాంకులోనైనా నగదు ఉండి ఏటీఎం లేకున్నా కూడా కేవలం ఆధార్ నంబర్‌తో నగదు ఇచ్చేందుకు ఏపీజీబీ ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి భక్తుడికి రూ. 5వేల వరకు నగదును అందజేయనున్నామన్నారు. ఈ కౌంటర్‌ను ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ ప్రహ్లాద ఆచార్, వ్యాసరాజాచార్ పాల్గొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసు

మంత్రాలయం రూరల్ : నలుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు మాధవరం ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగే ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై మాధవరం భీమిరెడ్డి, నాగరాజు, కౌలుట్లయ్య, నరసింహులులపై కేసు నమోదు చేసి తహశీల్దార్ ముందు హాజరు పరిచారు.

మెస్ చార్జీలు పెంచాలి: సీపీఐ

నందికొట్కూరు రూరల్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని సీపీఐ తాలూకా కార్యదర్శి వి.రఘురామమూర్తి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో 8వేల మంది కార్మికులు మధ్యాహ్న భోజన పథకం కింద పని చేస్తున్నారని, ఈ పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో మాతృభాషలో విద్యాబోధన కొనసాగించాలని కోరారు. గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

'స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా నిర్వహిస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న అబుబక్కర్

నందికొట్కూరు టౌన్: స్వాతంత్ర్య సంబరాలను ఘనంగా నిర్వహిస్తామని ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబుబక్కర్ అన్నారు. మంగళవారం ముబారక్ షాదీఖానాలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. 11వ తేదీ సాయంత్రం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సంబరాలు, సమరయోధుల త్యాగాలు అనే అంశంపై జైకిసాన్ పార్కులో సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ రేంజ్ ఐజీ అహ్మద్ ఇక్బాల్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహిమాన్, తాలూకా అధ్యక్షుడు సలాంఖాన్, సొది చాంద్‌బాషా, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

వర్షంకోసం పూజలు


చెరువులో గంగమ్మకు పూజలు చేస్తున్న గంగపుత్రులు

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో మంగళవారం గంగపుత్రులు వర్షం కోసం గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఉదయం గ్రామంలో నాభిశిల, ఆలయాల్లోని దేవతా మూర్తులు, గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు గంగపుత్రులు, గ్రామస్థులు ఊరేగింపుగా వెళ్లారు. చెరువులో మట్టితో గంగమ్మ ప్రతిమను చేసి పూజలు నిర్వహించారు. వర్షం కురిసి పంటలు పండాలని గంగమ్మను వేడుకున్నారు. అనంతరం చెరువు వద్ద సహపంక్తి భోజనాలు చేశారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు


రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడలను నిర్మించలేదు. దీంతో పిల్లలకు అందే ఎత్తులో ఉండడంతో చిన్నారులు, మూగజీవాలు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారులు తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ గోడలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

'నేడు కంటి వైద్య శిబిరం'

నందికొట్కూరు రూరల్: పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రోశిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కర్నూలులోని సుశీల నేత్రాలయ కంటి డాక్టర్లు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.

సబ్సిడీ కోళ్లు అందేనా..?

లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా మంజూరు కాలేదు - ఆరు నెలలుగా ఎదురుచూపు

జూపాడుబంగ్లా: గ్రామాల్లో పొదుపు మహిళలకు మరింత ఆదాయం చేకూర్చేందుకు ప్రభుత్వం పెరటికోళ్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. నాటుకోళ్ల మాదిరిగానే ఉండే గిరిరాజా, వనరాజ, రెయిన్‌బో రకాల కోడిపిల్లలను అందిస్తోంది. గ్రామాల్లో పెరటికోళ్ల పెంపకంపై ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీపోను పొదుపు మహిళలతో వెలుగు అధికారులు రూ.810 బ్యాంకుల్లో డీడీలు తీయించారు. డీడీలతో పాటు దరఖాస్తులను పశుసంవర్ధకశాఖ అధికారులు అందజేశారు. పశుసంవర్ధకశాఖ ద్వారా లబ్ధిదారులకు కోళ్లు మంజూరు కావాల్సి ఉంది. ఆరు నెలలు గడుస్తున్నా మంజూరు కాలేదు. దీంతో లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. జూపాడుబంగ్లా మండలంలో 56మంది లబ్ధిదారులు రాయితీ కోళ్ల కోసం దరఖాస్తు చేసుకొని డబ్బులు చెల్లించారు. ఒక్కో లబ్ధిదారునికి 28రోజుల వయసున్న 48 కోడిపిల్లను అందజేస్తారు. కోడి పిల్లలు పెంచేందుకు జాలి, నీళ్లు, దానపెట్టేందుకు అవసరమైన సామగ్రిని పశుసంవర్ధకశాఖ అందజేయాల్సి ఉంది. ప్రభుత్వం కోళ్లు మంజూరు చేసి ఉంటే ఈపాటికి పెరిగి గుడ్లు ఇచ్చేవని, కోళ్ల వల్ల ఆదాయం వచ్చేదని మహిళలు పేర్కొంటున్నారు.


గ్రామాల్లో పెంచుతున్న నాటు కోళ్లు


కోళ్ల పెంపకం కోసం కార్యాలయానికి చేరిన నైట్ సెల్టర్స్

నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు కోళ్లు అందించడం లేదు. ఎప్పుడు పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్లు అందిస్తారా అని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కోళ్ల పెంపకం కోసం నైట్ సెల్టర్స్ (జాలి, నీళ్ళ, దానపెట్టె గిన్నెలు) పశుసంవర్ధకశాఖ ఆస్పత్రికి చేరాయి. కోళ్లు మాత్రం రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోళ్లు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

సెప్టెంబర్‌లో కోళ్లు పంపిణీ చేస్తాం



రాయితీ కోళ్లను లబ్ధిదారులకు సెప్టెంబర్‌లో పంపిణీ చేస్తాం. జిల్లాలో కొన్నిచోట్ల కోళ్లను పంపిణీ చేశారు. మిగతా చోట్ల పంపిణీ చేయాల్సి ఉన్నా నంద్యాల ఉప ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ జరగలేదు. కోళ్లపెంపకం కోసం నైట్ సెల్టర్స్ వచ్చాయి. వచ్చే నెలలో కోళ్లు మంజూరైన వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం.

- వెంకటరమణయ్య, పశుసంవర్ధకశాఖ ఏడీఏ

అంగన్‌వాడీ కేంద్రం మంజూరయ్యేనా..?

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని తర్తూరు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం శిథిలమై వృథాగా మారింది. ఇక్కడ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. రెండేళ్లకు పైగా అంగన్‌వాడీ భవనం శిథిలమైనా కొత్త భవనాన్ని మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోంది. అద్దె భవనంలో చిన్నారులకు సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, ఐసీడీఎస్ అధికారులు స్పందించి కొత్త అంగన్‌వాడీ భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


తర్తూరులో శిథిలమైన అంగన్‌వాడీ భవనం

'బీరవోలులో పారిశుధ్య పనులు చేపట్టండి'

పగిడ్యాల: పగిడ్యాల మజరా గ్రామమైన బీరవోలులో పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువల్లో చెత్తచెదారం తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతూ రోగాల బారిన పడాల్సి వస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు, సర్పంచ్ మజరా గ్రామాల్లో సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాక గ్రామంలో వీధిలైట్లు వెలగకపోవడంతోపాటు సీసీ రహదారుల వెంట డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకుని మజరా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

స్వల్పంగా తగ్గిన కూరగాయల ధరలు


నందికొట్కూరు మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

నందికొట్కూరు టౌన్: నిన్న మొన్నటి దాకా పెరిగిన కూరగాయల ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా రైతులు పండించిన పచ్చిమిర్చి, టామోటా, బీరకాయ, చిక్కుడుకాయ, చౌళకాయ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ దిగుబడులు పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు, నందికొట్కూరు మండలాల నుంచి రైతులు పండించిన కూరగాయలు నందికొట్కూరు మార్కెట్‌కు వస్తుండడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. పచ్చిమిర్చి గత వారం కేజీ రూ.80 నుంచి రూ.60లకు తగ్గింది. బెండకాయలు కేజీ రూ.40, చిక్కుడు కాయలు, చౌళకాయలు రూ.40, ఆలుగడ్డ రూ.20 ఇలా ఏ కూరగాయలు కొనుగోలు చేసినా రూ.40లకు మించి లేదని ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే ఉల్లి గత వారంలో కేజీ రూ.10 పలికింది. ఈ వారం ఒకసారిగా ధర పెరిగింది. రూ. 50 నుంచి రూ.60 విక్రయిస్తున్నారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురండి: ఎంపీడీవో

గడివేముల: వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించుకునేందుకు ప్రజలలో చైతన్యం తీసుకు రావాలని ఎంపీడీవో శ్రీనివాసులు తమ సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యాక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. ఇందుకు పంచాయతీకి ఒక కార్యదర్శిని నియ మించి ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తామన్నారు. పంచాయతీల్లో చెత్త, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవోఆర్డీ జాస్లీన్, ఏపీఎం అంబమ్మ, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు


ప్రజలకు అంబలిని పోస్తున్న దృశ్యం

గడివేముల: మండల కేంద్రంలోని సుంకులా పరమేశ్వరి ఆలయంలో గడివేముల ప్రజలు వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తెలన్నీ వెళ్లిపోతున్నా వర్షం కురవడం లేదని వాపోయారు. తమపై దయచూపి వర్షాలు కురిపించాలని అమ్మవారిని వేడు కున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు అంబలిని పోశారు. ఈ కార్యక్రమంలో దేశం నరేంద్రరెడ్డి, దుబ్బ శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి మద్దతుగా హిజ్రాల ప్రచారం


దీబగుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న హిజ్రాలు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేయాలని మంగళవారం దీబగుంట్లలో హిజ్రాలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిజ్రాల గౌరవాధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు హిజ్రాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అహర్నిశలు కష్టపడు తున్న సీఎంకు అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే టీడీపీకి మద్దుతు తెలిపామన్నారు.

'కార్మికుల సమస్యలపై ఉద్యమం'


మాట్లాడుతున్న ప్రసాద్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల అనంతరం విజయపాల డెయిరీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విజయ పాలడెయిరీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సీనియార్టీని బట్టి రెగ్యులర్‌గా గుర్తించాలని గత నెలలోనే డెయిరీ ఎండీకి సమ్మె నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. ఉప ఎన్నికల అనంతరం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చౌడప్ప, నాగేశ్వరరావు, హుసేన్‌బాషా, పీవీ సుబ్బారెడ్డి, బాలసుబ్బయ్య, రవికుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

ఆశతో ముందుకు సాగుతున్న రైతులు



బండిఆత్మకూరు వద్ద వరినాట్లు వేస్తున్న కూలీలు, ట్రాక్టర్‌తో బురద సేద్యం

బండిఆత్మకూరు: కుందూనది, బోరు బావుల కింద వరి నాట్లు రైతులు ముమ్మరంగా వేస్తున్నారు. అడపా దడపా కురుస్తున్న వర్షాలకు కుందూనదికి గ్రామాల నుంచి పొలాల నుంచి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. అలాగే బోరు బావుల్లో నీరున్న ప్రాంతాలో వరినాట్లు సాగుతున్నాయి. కుందూనది కింద భోజనం, సంత జూటూరు, బండిఆత్మకూరు, కాకనూరు గ్రామాల్లో బోరు బావుల కింద వెంగళరెడ్డిపేట, బి.కోడూరు. కడమల కాల్వ, ఈర్నపాడు, సోమయాజులపల్లె గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరినాట్లు వేశారు. 40 రోజుల కిందట వరినార్లు పోసి పెంచారు. నారు నాటు దశ దాటిపోనుండటంతో రైతన్నలు వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటి వరకు వెలుగోడు రిజర్వాయర్‌కు చుక్క నీరు చేరలేదు. అలాగే చెరువులు నిండలేదు. కేసీ కెనాల్ కింద నీరు వచ్చే అవకాశాలు సైతం ఇప్పటి వరకు కనిపించడం లేదు. అయినా వ్యవసాయంలో చేసిన అప్పులు తీర్చుకుందామన్న గంపెడాశతో కుందూ, బోరు బావుల కింద అందుతున్న కొద్దిపాటి నీటిని పారిస్తూ వరినాట్లు వేస్తున్నారు. ఆశల వ్యవసాయం సాగుతుందో, ఆగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు.

నీరు వస్తుందన్న ఆశతోనే.. బిజ్జం చెన్నారెడ్డి, రైతు



బోరు బావుల కింద ముందుగా నాట్లు వేస్తున్నాం. తెలుగుగంగ, కేసీ కెనాల్‌లకు నీరు వస్తుందన్న ఆశ తోనే సాగు చేస్తున్నాం. పెంచిన వరి నారుమళ్లు అదును దాటిపోనుండటంతో పంటపై గంపెడాశతో సాగు చేశాం.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని 25వ వార్డుకు చెందిన వంద మంది వైసీపీ కార్యకర్తలు మంగళవారం టీడీపీలో చేరారు. 24వ వార్డు కౌన్సిలర్ దిలీప్‌కుమార్, 25వ వార్డు ఇన్‌చార్జి దస్తగిరి ఆధ్వర్యంలో నంది గ్రూపు సంస్థల ఎండీ, టీడీపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేస్తామని చెప్పారు.


శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న కార్యకర్తలు

కేశవరెడ్డి బాధితులకు న్యాయం చేయాలి

ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేసిన బాధితుల సంఘం, సీపీఎం



కేశవరెడ్డి బాధితుల నిరసనలో మాట్లాడుతున్న సీపీఎం ప్రభాకర్‌రెడ్డి

నంద్యాల టౌన్: కేశవరెడ్డి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుల సంక్షేమ సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో బాధితులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి కేశవరెడ్డి స్కూళ్లలో కట్టిన డిపాజిట్లు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేశవరెడ్డి బాధితులు ఎన్నో రకాలుగా ఆందోళనలు, ర్యాలీలు, పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 వేలమంది విద్యార్థుల తల్లిదండ్రులు కేశవరెడ్డి స్కూల్‌లో డిపాజిట్ చేశారన్నారు. దాదాపు రూ.286 కోట్లు మోసం చేశారన్నారు. కేశవరెడ్డి బాధితులతో పాటు సీపీఎం నాయకులు తోట మద్దులు, గౌస్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో ఎమ్మెల్యే పూజలు


స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే త్రిమూర్తులు

పాణ్యం: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆయన ఘన స్వాగతం పలికారు. స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు శాల్వతో సత్కారం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నారాయణశర్మ, సురేష్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు: ఎస్‌ఐ


ఎస్‌ఐ విష్ణునారాయణ

బండిఆత్మకూరు: నంద్యాలలో ఉప ఎన్నికల దృష్ట్యా కోడ్ ఉల్లంఘనకు ఎవరైనా పాల్పడితే కేసులు తప్పవని ఎస్‌ఐ ఎం విష్ణునారాయణ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో అనవసర రాజకీయ చర్చలు లేవనెత్తి గొడవలకు దిగితే కఠినంగా శిక్షిస్తామన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు సంబంధించి ఎవరైనా మద్యం, డబ్బు, మారణా యుధాలు కలిగి ఉన్నట్లయితే దాడులు చేసి కేసులు పెడ తామన్నారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన సమా చారం ఉంటే వెంటనే ప్రజలు పోలీసుల దృష్టికి తేవాలని ఎస్‌ఐ కోరారు.

'ఎన్నికల నియమావళిని పాటించండి'


మాట్లాడుతున్న ఇమామ్ షూ జ్యోతి చౌదరి

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల ఉప ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ సూచించిన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల పరిశీలకుడు ఇమామ్ షూ జ్యోతి చౌదరి సూచించారు. మంగళవారం మండ లంలోని అయ్యలూరులో ఉన్న ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నంద్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఎన్నికల నియ మావళిపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణ కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఇమామ్ షూ జ్యోతి చౌదరి మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించ కూడ దన్నారు. మండల కేంద్రంలో కానీ, గ్రామాల్లో కానీ శాంతిభద్రతల సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడద న్నారు. ఎన్నికల నియమావళిని బట్టి నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐలు రమేష్‌బాబు, తిమ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: ఎస్ఐ

తుగ్గలి: మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తుగ్గలి ఎస్ఐ కేశవ్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత నెలలో ఎద్దులదొడ్డిలో ఘర్షణ జరగడంతో ఆ గ్రామంలో ఇప్పటికి బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో మరే ఏ గ్రామంలోనైనా అల్లర్లకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

మారెమ్మవ్వకు బోనాల సమర్పణ


మారెమ్మవ్వకు బోనాలను తీసుకెళ్తున్న పల్లెదొడ్డి గ్రామస్థులు

దేవనకొండ: మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో వెలసిన మారెమ్మవ్వకు పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసం మూడో మంగళవారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళవారం పల్లెదొడ్డి గ్రామానికి చెంది న మహిళలు అమ్మవారికి నైవేద్యాన్ని చేసుకుని నెత్తిపైన బోనాలను పెట్టుకుని మారెమ్మవ్వకు సమర్పించేందుకు ఊరేగింపుగా వెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పిల్లాపాపలు, పశుసంపద సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారికి చల్లదనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

దేవనకొండ: విద్యారంగ సమస్యల పరిష్కారానికి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 14ను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, సుధాకర్, వీరాంజనేయులు, సురేంద్ర పాల్గొన్నారు.

గులాబీరంగు పురుగు నివారణకు
జాగ్రత్తలు తీసుకోండి: ఏవో

దేవనకొండ: పత్తి పంటకు ఆశించే గులాబీరంగు పురుగు నివారణకు జాగ్రత్త వహించాలని వ్యవసాయాధికారి అల్తాఫ్ ఆలీఖాన్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాధారం కింద 15 రెవెన్యూ గ్రామాల్లో వేరుశనగ 20,342 ఎకరాలు, పత్తి 28,639, కంది 2588, ఆముదం 2213, సజ్జ 1028, కొర్ర 200 ఎకరాలలో సాగు చేశారని, పంటలను వేసి నెలరోజులు తర్వాత వర్షం వచ్చిందని, పంటలకు అనువుగా వర్షం రాకపోవడంతో వేసిన పంటలు గిడసబారాయని, పత్తి నాలుగు అంగుళాలు పెరిగిందని, అప్పుడే పువ్వు రావడంతో ఈ పరిస్థితుల్లో పంట దిగుబడి ఆశాజనకంగా ఉండవన్నారు. అయినా పత్తిపై గులాబీరంగు పురుగు ఆశించిందని, దానిని నివారించేందుకు ప్రొఫెన్‌పాస్ అనే నూనె మందు 2మిల్లీలీటర్ల నీటికి, 5మి.లీ వేపనూనె లీటరు నీటి చొప్పున పిచికారి చేయాలని, లేదా ఎకరాకు 20 చొప్పున డెల్టాట్రాప్స్ అమర్చి కాని ఎకరానికి 4 చొప్పున లింగాకర్షణ ఉంచి దానిని నివారించవచ్చునని తెలిపారు.

చిన్నపాటి వర్షానికే చిత్తడవుతున్న రోడ్లు


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

మద్దికెర: మద్దికెరలోని రామ్‌నగర్ కాలనీలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. రోగాలు ప్రబలుతాయి రోడ్లపైన కనీసం మట్టి అయిన వేయాల ని కోరినా పంచాయితీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. సకాలంలో ఇంటి పన్నులు కడుతున్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై దోమలు వాలకుండా ఎర్రమట్టి చల్లాలని కోరుతున్నారు.

జొన్నగిరిలో వజ్రం లభ్యం ?

తుగ్గలి: జొన్నగిరిలో ఓ వ్యవసాయ కూలీ పనులు చేస్తుండగా వజ్రం దొరకడంతో స్థానిక వజ్రాల వ్యాపారికి మంగళవారం అమ్మినట్లు సమాచారం. ఆ వజ్రాన్ని దాదాపు రూ.6లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఏదిఏమైనా వ్యవసాయ కూలీకి అంత విలువైన వజ్రం దొరకడం చర్చనీయాంశమైంది.

'మిగులు భూములు పంపిణీ చేయాలి'

మద్దికెర: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో భూస్వాముల అధీనంలో ఉన్న మిగులు భూములను వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భీమలింగప్ప, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప కోరారు. మంగళవారం తహసీల్దార్ నరసింహులుతో మాట్లాడుతూ మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో 180 ఎకరాల మిగులు భూములు ఉన్నాయని, కొంత మంది భూస్వాములు కోర్టులో స్టే తీసుకురావడం వల్ల పంపిణీకి నోచుకోవడం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూముల కోసం పేదలు ఎదురు చూస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు పట్టడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజు, సీపీఐ నాయకులు కోదండరాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'భూ సమస్యలు పరిష్కారం'

మద్దికెర: మండలంలోని హంప, బురుజుల గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించినట్లు సీనియర్ అసిస్టెంట్ రామచంద్రరావు, ఆర్ఐ రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించామన్నారు. రైతులు 1బీ, అడంగల్‌లో ఏవైన తప్పొప్పులు ఉంటే ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని తెలిపారు. చుక్కల భూముల వివరాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు రుణాలు పొందేందుకు సకాలంలో ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం


కాలిబూడిదైన సామగ్రి, దుస్తులు

పత్తికొండటౌన్: పట్టణంలోని కర్నూలు రోడ్డులోని రాజీవ్‌కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం నాగమ్మకు చెందిన గుడిసెకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో ఇంట్లో ఉన్న దాన్యం, దుస్తులు, సామగ్రి, రూ. 5వేలు నగదు కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపలే గుడిసె మొత్తం కాలిపోయింది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులై రోడ్డున పడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ఈ-పోస్ ద్వారా ఎరువుల విక్రయాలు: ఏవో


ఈ-పోస్ మిషన్లను డీలర్లకు అందజేస్తున్న ఏవో

పత్తికొండటౌన్: ఈ-పోస్ ద్వారానే రైతులకు సబ్సిడీ ఎరువుల విక్రయాలు జరపాలని వ్యవసాయ శాఖ ఏవో రాజాకిశోర్ ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎరువుల విక్రయాలు జరిపే లైసెన్సు డీలర్లకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ఈ-పోస్ మిషన్, సిమ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు అన్ని ప్రాంతాల్లో రైతులకు సంబంధించిన భూముల్లో నిర్వహించి భూ స్వభావాలను ఆన్‌లైన్ నమోదు చేశామన్నారు. ఎరువు కొనుగోలు చేసేందుకు వచ్చిన తన ఆధార్‌కార్డును అందిస్తే దుకాణదారులు ఈ-పోస్ ద్వారా రైతు భూమి వివరాలను ఆయనకు అవసరమైన ఎరువు వివరాలను తెలుసుకుని వాటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎరువుల దుకాణ డీలర్లు గాందీరెడ్డి, ఓబులేసుచౌదరి, సుబ్బయ్య, రాంప్రసాద్, ఇల్లూరు నాగరాజు, సత్యనారాయణ, నెట్టికంఠయ్య పాల్గొన్నారు.

మహాసభకు తరలిన వాల్మీకి నాయకులు


విజయవాడకు బయలుదేరుతున్న వాల్మీకి సంఘం నాయకులు

పత్తికొండ: వాల్మీకి హక్కుల సాధనకు రేనాటి శ్రీనివాసులు, సీతారాములు చేపట్టిన పాదయాత్ర విజయవాడలో ముగుస్తున్న సందర్భంగా బహిరంగ సభకు వాల్మీకి సంఘం నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీ వాల్మీకి బోయ సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నాయకులు కడవల సుధాకర్, లక్ష్మణరావు మాట్లాడుతూ వాల్మీకులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పత్తికొండ నుంచి అధిక సంఖ్యలో వాల్మీకులు మహాసభకు తరలివెళ్లినట్లు వారు తెలిపారు.

'చదువుతోపాటు చిత్రలేఖనంలో రాణించాలి'


విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

మద్దికెర: విద్యార్థులు చదువుతోపాటు చిత్రలేఖనంలోనూ రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు సాహిదాబేగం, ప్రముఖ కవి పుల్లా రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని పెరవలి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థినులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సోదరీ ప్రేమ ఎంతో గొప్పది'

మద్దికెర: తల్లి ప్రేమ తరువాత సోదరి ప్రేమ ఎంతో గొప్పదని చాటేది రాఖీ పండుగ. మంగళవారం మద్దికెర గ్రామంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రాఖీ పండుగను జరుపుకున్నారు.


తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: ఎస్ఐ

తుగ్గలి: మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తుగ్గలి ఎస్ఐ కేశవ్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత నెలలో ఎద్దులదొడ్డిలో ఘర్షణ జరగడంతో ఆ గ్రామంలో ఇప్పటికి బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో మరీ ఏ గ్రామంలోనైనా అల్లర్లకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

మారెమ్మవ్వకు బోనాల సమర్పణ



మారెమ్మవ్వకు బోనాలను తీసుకెళ్తున్న పల్లెదొడ్డి గ్రామస్థులు

దేవనకొండ: మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో వెలసిన మారెమ్మవ్వకు పల్లెదొడ్డి, గద్దెరాళ్ల గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణమాసం మూడో మంగళవారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా మంగళవారం పల్లెదొడ్డి గ్రామానికి చెంది న మహిళలు అమ్మవారికి నైవేద్యాన్ని చేసుకుని నెత్తిపైన బోనాలను పెట్టుకుని మానుమ్మవ్వకు సమర్పించేందుకు ఊరేగింపుగా వెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పిల్లాపాపలు, పశుసంపద సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారికి చల్లదనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

దేవనకొండ: విద్యారంగ సమస్యల పరిష్కారానికి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 14ను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, సుధాకర్, వీరాంజనేయులు, సురేంద్ర పాల్గొన్నారు.

గులాబీరంగు పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోండి: ఏవో

దేవనకొండ: పత్తి పంటకు ఆశించే గులాబీరంగు పురుగు నివారణకు జాగ్రత్త వహించాలని వ్యవసాయాధికారి అల్తాఫ్ ఆలీఖాన్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాధారం కింద 15 రెవెన్యూ గ్రామాల్లో వేరుశనగ 20,342 ఎకరాలు, పత్తి 28,639, కంది 2588, ఆముదం 2213, సజ్జ 1028, కొర్ర 200 ఎకరాలలో సాగు చేశారని, పంటలను వేసి నెలరోజులు తర్వాత వర్షం వచ్చిందని, పంటలకు అనువుగా వర్షం రాకపోవడంతో వేసిన పంటలు గిడసబారాయని, పత్తి నాలుగు అంగుళాలు పెరిగిందని, అప్పుడే పువ్వు రావడంతో ఈ పరిస్థితుల్లో పంట దిగుబడి ఆశాజనకంగా ఉండవన్నారు. అయినా పత్తిపై గులాబీరంగు పురుగు ఆశించిందని, దానిని నివారించేందుకు ప్రోఫెన్‌పాస్ ఆనే నూనె మందు 2మిల్లీలీటర్ల నీటికి, 5మి.లీ వేపనూనె లీటరు నీటి చొప్పున పిచికారి చే యాలని, లేదా ఎకరాకు 20 చొప్పున డెల్టాట్రాప్స్ అమర్చి కాని ఎకరానికి 4 చొప్పున లింగాకర్షణ ఉంచి దానిని నివారించవచ్చునని తెలిపారు.

చిన్నపాటి వర్షానికే చిత్తడవుతున్న రోడ్లు



రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

మద్దికెర: మద్దికెరలోని రామ్‌నగర్ కాలనీలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. రోగాలు ప్రబలుతాయి రోడ్లపైన కనీసం మట్టి అయిన వేయాల ని కోరినా పంచాయితీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. సకాలంలో ఇంటి పన్నులు కడుతున్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై దోమలు వాలకుండా ఎర్రమట్టి చల్లాలని కోరుతున్నారు.

జొన్నగిరిలో వజ్రం లభ్యం ?

తుగ్గలి: జొన్నగిరిలో ఓ వ్యవసాయ కూలీ పనులు చేస్తుండగా వజ్రం దొరకడంతో స్థానిక వజ్రాల వ్యాపారికి మంగళవారం అమ్మినట్లు సమాచారం. ఆ వజ్రాన్ని దాదాపు రూ.6లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఏదీఏమైనా వ్యవసాయ కూలీకి అంత విలువైన వజ్రం దొరకడం చర్చనీయాంశమైంది.

‘మిగులు భూములు పంపిణీ చేయాలి’

మద్దికెర: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో భూస్వాముల అధీనంలో ఉన్న మిగులు భూములను వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భీమలింగప్ప, సీపీఐ మండల కార్యదర్శి హనుమప్ప కోరారు. మంగళవారం తహసీల్దార్ నరసింహులుతో మాట్లాడుతూ మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో 180 ఎకరాలు మిగులు భూములు ఉన్నాయని, కొంత మంది భూస్వాములు కోర్టులో స్టే తీసుకురావడం వల్ల పంపిణీకి నోచుకోవడం లేదన్నా రు. ఎన్నో ఏళ్లుగా ఆ భూముల కోసం పేదలు ఎదురు చూస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు పట్టడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నాగరాజు, సీపీఐ నాయకులు కోదండరాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘భూ సమస్యలు పరిష్కారం’

మద్దికెర: మండలంలోని హంప, బురుజుల గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించినట్లు సీనియర్ అసిస్టెంట్ రామచంద్రరావు, ఆర్ఐ రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఇంటికి - మీ భూమి ద్వారా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించామన్నారు. రైతులు 1బీ, అండగల్‌లో ఏవైన తప్పొప్పులు ఉంటే ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని తెలిపారు. చుక్కల భూముల వివరాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు రుణాలు పొందేందుకు సకాలంలో ధ్రువీకరణ పత్రాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం



కాలిబూడిదైన సామగ్రి, దుస్తులు

పత్తికొండటౌన్: పట్టణంలోని కర్నూలు రోడ్డులోని రాజీవ్‌కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం నాగమ్మకు చెందిన గుడిసెకు ప్రమాదవశాత్తు నిప్పు అట్టుకోవడంతో ఇంట్లో ఉన్న దాన్యం, దుస్తులు, సామగ్రి, రూ. 5వేలు నగదు కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపలే గుడిసె మొత్తం కాలిపోయింది. దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులై రోడ్డున పడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ఈ-పోస్ ద్వారా ఎరువుల విక్రయాలు: ఏవో



ఈ-పోస్ మిషన్లను డీలర్లకు అందజేస్తున్న ఏవో

పత్తికొండటౌన్: ఈ-పోస్ ద్వారానే రైతులకు సబ్సిడీ ఎరువుల విక్రయాలు జరపాలని వ్యవసాయ శాఖ ఏవో రాజాకిశోర్ ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖా కార్యాలయంలో ఎరువుల విక్రయాలు జరిపే లైసెన్సు డీలర్లకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ఈ-పోస్ మిషన్, సిమ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు అన్ని ప్రాంతాల్లో రైతులకు సంబంధించిన భూముల్లో నిర్వహించి భూ స్వభావాలను ఆన్‌లైన్ నమోదు చేశామన్నారు. ఎరువు కొనుగోలు చేసేందుకు వచ్చిన తన ఆధార్‌కార్డును అందిస్తే దుకాణదారులు ఈ-పోస్ ద్వారా రైతు భూమి వివరాలను ఆయనకు అవసరమైన ఎరువు వివరాలను తెలుసుకుని వాటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎరువుల దుకాణ డీలర్లు గాంధీరెడ్డి, ఓబులేసుచౌదరి, సుబ్బయ్య, రాంప్రసాద్, ఇల్లూరు నాగరాజు, సత్యనారాయణ, నెట్టికంఠయ్య పాల్గొన్నారు.

మహాసభకు తరలిన వాల్మీకి నాయకులు



విజయవాడకు బయలుదేరుతున్న వాల్మీకి సంఘం నాయకులు

పత్తికొండ: వాల్మీకి హక్కుల సాధనకు రేనాటి శ్రీనివాసులు, సీతారాములు చేపట్టిన పాదయత్ర విజయవాడలో ముగుస్తున్న సందర్భంగా బహిరంగ సభకు వాల్మీకి సంఘం నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీ వాల్మీకి బోయ సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నాయకులు కడవల సుధాకర్, లక్ష్మణరావు మాట్లాడుతూ వాల్మీకులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పత్తికొండ నుంచి అధిక సంఖ్యలో వాల్మీకులు మహాసభకు తరలివెళ్లినట్లు వారు తెలిపారు.

‘చదువుతోపాటు చిత్రలేఖనంలో రాణించాలి’



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

మద్దికెర: విద్యార్థులు చదువుతోపాటు చిత్రలేఖనంలోనూ రాణించాలని ప్రధానోపాధ్యాయురాలు సాహిదాబేగం, ప్రముఖ కవి పుల్లా రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని పెరవలి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థినులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘సోదరీ ప్రేమ ఎంతో గొప్పది’

మద్దికెర: తల్లి ప్రేమ తరువాత సోదరీ ప్రేమ ఎంతో గొప్పదని చాటేది రాఖీ పండుగ. మంగళవారం మద్దికెర గ్రామంలో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రాఖీ పండుగను జరుపుకున్నారు.



తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు

రేపు తాగునీరు సరఫరా బంద్

ఎమ్మిగనూరు టౌన్ : పట్టణంలోని టీబీపీ కాలనీ, న్యూ ఇందిరా నగర్ కాలనీ, వెంకటాపురం కాలనీ, మిలిటరీ కాలనీలకు గురువారం నీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమీసనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పైపులైన్ పనుల జరుగుతుండటంతో బుధవారం మాత్రమే నీటి సరఫరా జరుగుతుందని, గురువారం ఒక్క రోజు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అయా కాలనీల ప్రజలు సహాకరించాలని కోరారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ఎమ్మిగనూరు టౌన్ : ప్రభుత్వం వెంటనే డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎన్‌ఎస్‌యూఐ తాలుక అధ్యక్షులు వీరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ విధానం వల్ల గ్రామాల్లో డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో బీజెపీ, టీడీపీ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉసేని, మనోజ్ నాయుడు, మురళీ, అజయ్, చంద్రశేఖర్, భాస్కర్, ఈరన్న, గిడ్డయ్య పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

పెద్దకడుబూరు : పాఠశాలలో 5,8వ తరగతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానంను రద్దు చేయాలని యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యద ర్శులు రాజు, కౌలన్నలు డిమాండ్ చేశారు. మంగళవా రం పెద్దకడుబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2010లో అమలైన విద్యాహక్కు చట్టం సెక్షన్ 16కింద 8వ తరగతి వరకు విద్యార్థులను ఫెయిల్ చేయరాదనే నిబంధన ఉంద న్నారు. డిటెన్షన్ విధానం వల్ల ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్స్ పెరిగి విద్యార్థులు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశోక్, పరమేష్, మల్లికార్జున, విక్టోరియమ్మ, శీను, రామన్న, నాగరాజులు పాల్గొన్నారు.

బీజెపీ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎమ్మిగనూరు టౌన్ : బీజెపీ పట్టణ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజెపీ సీనీయర్ నాయకులు దేవేంద్రగౌడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మురహారరెడ్డిల ఆధ్వర్యంలో కమిటీనీ ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఆర్. లలిత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామాంజినేయులు, నాగరాజు, గట్టు బాషా, రవి, ప్రభాకర్ చౌదరి, ప్రధాన కార్యదర్శులుగా యుజీ ప్రకాష్, రవి కిరణ్, ట్రెజరరీగా భీమయ్యశెట్టి, కార్యవర్గ సభ్యులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజెపీ బలోపేతానికి కృషి చేస్తామని, బీజెపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు

ఎమ్మిగనూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రిలో ఫ్యాన్లు పని చేయకపోవడంతో ఇంటి నుంచే ఫ్యాన్లు తీసుకోచ్చుకుంటున్నారు. ఆసుపత్రిలో చేరితే ఉన్న రోగం నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి అయితే చాలు దోమలు బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

లక్ష్మీపేటలో పారిశుధ్య పనులు

గోనెగండ్ల : మండల కేంద్రంలోని లక్ష్మీపేట కాలనీలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టి దోమలు, ఈగలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రిక యందు లక్ష్మీపేటలో విష జ్వరాలు అనే కథనాన్ని ప్రచురించింది. ఇందుకు స్పందించిన పంచాయతీ సిబ్బంది కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది ఆ కాలనీలో తిరిగి రోగులను పరిక్షించి మందులను అందజేశారు. గ్రామంలో ఏవైనా పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి వస్తే మా దృష్టికి తీసుకరావాలని ఇన్‌చార్జీ ఈవో సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

గోనెగండ్ల : ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకు నేందుకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ సోసైటీ కో ఆర్డినేటర్ పీవీ ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల 31వ తేది వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మీ సేవా, ఏపీ అన్‌లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు: ఎంఈవో

గోనెగండ్ల : మధ్యాహ్న భోజన పథకంలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఎంఈవో హెచ్చరించారు. మండలంలోని అల్వాల గ్రామ ఎంపీయుపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో అవినీతీ చోటు చేసుకుంటుందన్న స్థానికుల సమాచారం మేరకు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ వివరాలు ఇలా.. మండలంలోని అల్వాల గ్రామ ఎంపీయుపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన


స్వాధీనం చేసుకున్న బియ్యం

పతకం అమలలో అవినీతి చోటుచేసుకుంటుంది. కొన్ని రోజులుగా అవినీతి చోటుచేసుకుంటుండంతో గ్రామస్థులు కాపు కాసి బట్ట బయలు చేశారు. గ్రామంలోని ఎంపీయుపీ పాఠశాలలో 120మంది విద్యార్థులు ఉన్నారు. అందుకు వారికి మధ్యాహ్న భోజనానికిగాను స్థానిక ఇన్‌ఛార్జీ హెచ్‌ఎం మన్సూర్ హుసేన్ 12కేజీల బియ్యాన్ని ఇచ్చాడు. వంట నిర్వాహకులు 8కేజీల బియ్యాన్ని దాచిపెట్టి కేవలం 4కేజీలే వంట చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు డ్రైవర్ నూర, ఓబులేష్, రాముడు, అనుమంతు, హుసేన్, లక్ష్మన్న, బడేసాబ్ ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో వినోద్‌కుమార్ పాఠశాలకు చేరుకుని మధ్యాహ్న భోజన పథకాన్ని


అల్వాల భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

పరిశీలించారు.అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రస్తుతం వంట నిర్వాహకులను తొలగించి మరొకరికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇకపై ఎవరైనా భోజన పథకంలో అవినీతికి పాల్పడి తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గోనెగండ్లలోని కురువ వీధి పాఠశాలలో ఆయన భోజన పథకాన్ని పరిశీలించారు.

కరువు మండలంగా ప్రకటించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

గోనెగండ్ల : గోనెగండ్ల మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ రైతులు, కౌలు రైతులు సీపీఐ ఆద్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరగంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ 2015-16 సంవత్సరాల్లో గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని, ఈ ఏడాది సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా ఎండిపోయాయన్నారు. కావున గోనెగండ్ల కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభు త్వం 60 సంవత్సరాలు పైబడిన రైతులందరికీ పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిప త్రాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మద్దిలేటినాయుడు, పార్టీ నాయకులు జంగం శంకరయ్య, పెద్దబాషు, రాజశేఖర్ ఆచారి, నాయకులు పాల్గొన్నారు.


తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వరుణదేవుడా.. కరుణించు..


నందవరం బంగారమ్మ గుడి దగ్గర పూజలు చేస్తున్న భక్తులు

నందవరం : మండల కేంద్రమైన నందవరంలో మాతా బంగార మ్మ ఆలయంలో అమ్మవారికి వరుణ దేవుడి కోసం భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 300ల మంది గ్రామంలో అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించి తుంగభద్ర నది తీరాన గంగవరం దగ్గర నది నీటిని తీసుకోచ్చి గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వర్షం కోసం దాదాపు ఎంతమంది భక్తులు గ్రామం నుంచి వెళ్లడంతో గ్రామమంతా పండుగ వాతవరణం నెలకొనింది. అన్ని ఆలయాల్లో గంగనదితో ప్రత్యేక పూజలు చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్- జరిమానా

పెద్దకడుబూరు : మండల పరిధిలోని రంగాపురం, కపటి, చిన్నకడుబూరు గ్రామాలకు చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు , ఎస్‌ఐ శివాంజిల్ తెలిపారు. మంగళవారం పెద్దకడుబూరులో వాహానాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహానాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మూడు వాహానాలను సీజ్ చేశామన్నారు. వీరి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

కోసిగి రూరల్ : గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని గ్రామ తెలుగు యువత నాయకులు రామయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టండి అనే కథనాన్ని ఆంధ్రజ్యోతి ప్రచురించింది. ఇందుకు స్పందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మునెయ్య పాల్గొన్నారు.

654 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

నందవరం : మండల పరిధిలోని నాగలదిన్నె, జోహారాపురం, టి. సోమలగూ డూరు, సంజీవపురం గ్రామాల్లో మంగళవారం డాక్టర్ నిర్మల , ఎంఈవో సుదర్శన్‌రెడ్డి ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేశారు. నాగలదిన్నె జెడ్పీ హైస్కూల్‌లో 654మందికి, సోమలగూడూరు గ్రామంలో జాగృతి యూత్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో, గంగవరంలో అంగన్‌వాడీ టీచర్లు గాయత్రి ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజరు శ్రీనివాసులు, హెల్త్ అసి స్టెంట్ దీప, సునీత, దేవమణి, లక్ష్మన్న, జయరాముడు, నరసన్న పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో..

ఎమ్మిగనూరు : తట్టు, రూబెల్లా రెండు వ్యాధులకు కలిపి ఒకే టీకా వేస్తున్నట్లు డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్‌చార్జీ హెచ్‌ఎం కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో 1800ల మంది విద్యార్థినీలకు టీకాలు వేశారు. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ టీకాను తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయించుకుంటే వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తాగునీరు సరఫరా బంద్

ఎమ్మిగనూరు టౌన్ : పట్టణంలోని టీబీపీ కాలనీ, న్యూ ఇందిరా నగర్ కాలనీ, వెంకటాపురం కాలనీ, మిలిటరీ కాలనీలకు గురువారం నీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పైపులైన్ పనుల జరుగుతుండటంతో బుధవారం మాత్రమే నీటి సరఫరా జరుగుతుందని, గురువారం ఒక్క రోజు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అయా కాలనీల ప్రజలు సహకరించాలని కోరారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ఎమ్మిగనూరు టౌన్ : ప్రభుత్వం వెంటనే డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎస్‌యూఐ తాలూక అధ్యక్షులు వీరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ విధానం వల్ల గ్రామాల్లో డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉసేని, మనోజ్ నాయుడు, మురళీ, అజయ్, చంద్రశేఖర్, భాస్కర్, ఈరన్న, గిడ్డయ్య పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

పెద్దకడుబూరు : పాఠశాలలో 5,8వ తరగతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యద ర్శులు రాజు, కౌలన్న డిమాండ్ చేశారు. మంగళవా రం పెద్దకడుబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2010లో అమలైన విద్యాహక్కు చ ట్టం సెక్షన్ 16కింద 8వ తరగతి వరకు విద్యార్థులను ఫెయిల్ చేయరాదనే నిబంధన ఉంద న్నారు. డిటెన్షన్ విధానం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ పెరిగి విద్యార్థులు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, పరమేష్, మల్లికార్జున, విక్టోరియమ్మ, శీను, రామన్న, నాగరాజులు పాల్గొన్నారు.

బీజేపీ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎమ్మిగనూరు టౌన్ : బీజేపీ పట్టణ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దేవేంద్రగౌడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మురహరరెడ్డిల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఆర్. లలిత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామాంజినేయులు, నాగరాజు, గట్టు బాషా, రవి, ప్రభాకర్ చౌదరి, ప్రధాన కార్యదర్శులుగా యుజీ ప్రకాష్, రవి కిరణ్, ట్రెజరర్‌గా భీమయ్యశెట్టి, కార్యవర్గ సభ్యులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని, బీజేపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవస్థలు

ఎమ్మిగనూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రిలో ఫ్యాన్లు పని చేయకపోవడంతో ఇంటి నుంచే ఫ్యాన్లు తీసుకొచ్చుకుంటున్నారు. ఆసుపత్రిలో చేరితే ఉన్న రోగం నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి అయితే చాలు దోమలు బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

లక్ష్మీపేటలో పారిశుధ్య పనులు

గోనెగండ్ల : మండల కేంద్రంలోని లక్ష్మీపేట కాలనీలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టి దోమలు, ఈగలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రిక యందు లక్ష్మీపేటలో విష జ్వరాలు అనే కథనాన్ని ప్రచురించింది. ఇందుకు స్పందించిన పంచాయతీ సిబ్బంది కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది ఆ కాలనీలో తిరిగి రోగులను పరీక్షించి మందులను అందజేశారు. గ్రామంలో ఏవైనా పారిశుధ్య పనులు చేపట్టాల్సి వస్తే మా దృష్టికి తీసుకరావాలని ఇన్‌చార్జీ ఈవో సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

గోనెగండ్ల : ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ సొసైటీ కో ఆర్డినేటర్ పీవీ ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల 31వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మీ సేవా, ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

భక్తుల సేవలో.. ఏపీజీబీ

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి 346వ ఉత్సవాల్లో భాగంగా వస్తున్న భక్తుల సౌకర్యార్థమై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వినూ త్నంగా సేవలందించేందుకు ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా మఠం వద్ద నగదు కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మఠం మేనేజరు శ్రీనివాసరావు కౌంటర్‌ను ప్రారంభించారు. ఆ శాఖ మేనేజరు రఘురామ్‌శర్మ మాట్లాడుతూ భక్తులు ఏ బ్యాంకులోనైనా నగదు ఉండి ఏటీఎం లేకున్నా కూడా కేవలం ఆధార్ నంబర్‌తో నగదు ఇచ్చేందుకు ఏపీజీబీ ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి భక్తుడికి రూ. 5వేల వరకు నగదును అందజేయనున్నామన్నారు. ఈ కౌంటర్‌ను ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ ప్రహ్లద ఆచార్, వ్యాసరాజాచార్ పాల్గొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసు

మంత్రాలయం రూరల్ : నలుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసిన ట్లు మాధవరం ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగే ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై మాధవరం భీమిరెడ్డి, నాగరాజు, కౌలుట్లయ్య, నరసింహులులపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచారు.

అవినీతికి పాల్పడితే చర్యలు: ఎంఈవో

గోనెగండ్ల : మధ్యాహ్న భోజన పథకంలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఎంఈవో హెచ్చరించారు. మండలంలోని అల్వాల గ్రామ ఎంపీయుపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో అవినీతి చోటు చేసుకుంటుందన్న స్థానికుల సమాచారం మేరకు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ వివరాలు ఇలా.. మండలంలోని అల్వాల గ్రామ ఎంపీయుపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో అవినీతి చోటుచేసుకుంటుంది. కొన్ని రోజులుగా అవినీతి చోటుచేసుకుంటుండంతో గ్రామస్థులు కాపు కాసి బట్ట బయలు చేశారు. గ్రామంలోని ఎంపీయుపీ పాఠశాలలో 120మంది విద్యార్థులు ఉన్నారు. అందుకు వారికి మధ్యాహ్న భోజనానికి గాను స్థానిక ఇన్‌చార్జీ హెచ్ఎం మన్సూర్ హుసేన్ 12కేజీల బియ్యాన్ని ఇచ్చాడు. వంట నిర్వాహకులు 8కేజీల బియ్యాన్ని దాచిపెట్టి కేవలం 4కేజీలే వంట చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు డ్రైవర్ నూర, ఓబులేష్, రాముడు, అనుమంతు, హుసేన్, లక్ష్మన్న, బడేసాబ్ ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో వినోద్‌కుమార్ పాఠశాలకు చేరుకుని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రస్తుతం వంట నిర్వాహకులను తొలగించి మరొకరికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఇకపై ఎవరైనా భోజన పథకంలో అవినీతికి పాల్పడి తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గోనెగండ్లలోని కురువ వీధి పాఠశాలలో ఆయన భోజన పథకాన్ని పరిశీలించారు.



స్వాధీనం చేసుకున్న బియ్యం



అల్వాల భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

కరువు మండలంగా ప్రకటించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

గోనెగండ్ల : గోనెగండ్ల మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ రైతులు, కౌలు రైతులు సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరగంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ 2015-16 సంవత్సరాల్లో గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని, ఈ ఏడాది సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా ఎండిపోయాయన్నారు. కావున గోనెగండ్ల కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభు త్వం 60 సంవత్సరాలు పైబడిన రైతులందరికీ పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిప త్రాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మద్దిలేటినాయుడు, పార్టీ నాయకులు జంగం శంకరయ్య, పెద్దబాషు, రాజశేఖర్ ఆచారి, నాయకులు పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇసుక ట్రాక్టర్ సీజ్- జరిమానా

పెద్దకడుబూరు : మండల పరిధిలోని రంగాపురం, కపటి, చిన్నకడుబూరు గ్రామాలకు చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు , ఎస్ఐ శివాంజిల్ తెలిపారు. మంగళవారం పెద్దకడుబూరులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మూడు వాహనాలను సీజ్ చేశామన్నారు. వీరి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

కోసిగి రూరల్ : గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని గ్రామ తెలుగు యువత నాయకులు రామయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టండి అనే కథనాన్ని ఆంధ్రజ్యోతి ప్రచురించింది. ఇందుకు స్పందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మునెయ్య పాల్గొన్నారు.

654 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

నందవరం : మండల పరిధిలోని నాగలదిన్నె, జోహరాపురం, టి. సోమలగూ దూరు, సంజీవపురం గ్రామాల్లో మంగళవారం డాక్టర్ నిర్మల , ఎంఈవో సుదర్శన్‌రెడ్డి ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేశారు. నాగలదిన్నె జెడ్పీ హైస్కూల్‌లో 654మందికి, సోమలగూడూరు గ్రామంలో జాగృతి యూత్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో, గంగవరంలో అంగన్‌వాడీ టీచర్లు గాయత్రి ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరు శ్రీనివాసులు, హెల్త్ అసి స్టెంట్ దీప, సునీత, దేవమణి, లక్ష్మన్న, జయరాముడు, నరసన్న పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో..

ఎమ్మిగనూరు : తట్టు, రూబెల్లా రెండు వ్యాధులకు కలిపి ఒకే టీకా వేస్తున్నట్లు డాక్టర్ అఖిలేష్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్‌చార్జీ హెచ్ఎం కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో 1800ల మంది విద్యార్థినీలకు టీకాలు వేశారు. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ టీకాను తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయించుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వరుణదేవుడా.. కరుణించు..



నందవరం బంగారమ్మ గుడి దగ్గర పూజలు చేస్తున్న భక్తులు

నందవరం : మండల కేంద్రమైన నందవరంలో మాతా బంగార మ్మ ఆలయంలో అమ్మవారికి వరుణ దేవుడి కోసం భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 300ల మంది గ్రామంలో అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించి తుంగభద్ర నది తీరాన గంగవరం దగ్గర నది నీటిని తీసుకొచ్చి గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వర్షం కోసం దాదాపు ఎంతమంది భక్తులు గ్రామం నుంచి వెళ్లడంతో గ్రామమంతా పండుగ వాతవరణం నెలకొనింది. అన్ని ఆలయాల్లో గంగనదితో ప్రత్యేక పూజలు చేశారు.